బీమా సొమ్ములు వచ్చేశాయోచ్!



ఈ నెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ

మాచవరం, న్యూస్‌టుడే: పంట బీమా సొమ్ము సాధనలో రైతుల కృషి ఎట్టకేలకు ఫలించింది. ఇందు కోసం ఇన్నాళ్లూ కాలికి బలపం కట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరిగిన వారికి ధీమా వచ్చింది. అందుకు కారణం శుక్రవారం స్థానిక ఇండియన్ బ్యాంకుకు 2016-17 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా సొమ్ము రాగా శనివారం నుంచి నాలుగు రోజుల్లో జమ చేస్తామని సిబ్బంది తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే... మాచవరం ఇండియన్ బ్యాంకులో గతేడాది మాచవరం, కొత్తపాలెంతోపాటు మిగిలిన గ్రామాల రైతులు రుణాలు తీసుకోగా సిబ్బంది పంటల బీమా చేయించింది. అయితే రుణాలు తీసుకోని మరికొందరు విడిగా పంటలకు **మిగతా 15లో**

ఈనాడు గుంటూరు

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు

కొంత మోదం కొంత ఖేదం

అవలోకనం 2017

- ఖరీఫ్‌ను వెంటాడిన వర్షాభావం
- ధర పతనంతో మిర్చి రైతు కుదేలు
- గులాబీ రంగు పురుగుతో తగ్గిన పత్తి దిగుబడులు



గులాబీ రంగు పురుగు సోకగా పత్తి పంటను దున్నేస్తున్న రైతు



గిట్టుబాటు ధర లేక మిరప చేను దున్నివేత

ఈనాడు, గుంటూరు

జిల్లాలో ఈ ఏడాది కృష్ణా పశ్చిమ డెల్టాలో వ్యవసాయం కొంత మెరుగ్గానే ఉన్నా పల్నాడు రైతాంగం అష్టకష్టాలు ఎదుర్కొంది. పట్టిసీమ నీటి ద్వారా డెల్టా రైతుల ఇంట పురులు ధాన్యపు సిరులతో నిండాయి. మిరపకు గిట్టుబాటు ధర లేకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గింది. గతేడాది మిర్చి దిగుబడులు ఈ సంవత్సరం జనవరిలో మార్కెట్లోకి రాగానే క్రమంగా ధరలు పతనమయ్యాయి. ఇక పల్నాడులో పత్తి పంటకు గులాబీ రంగు పురుగు ఆశించడంతో దిగుబడులు భారీగా తగ్గాయి. పత్తి విత్తన సమయంలో సకాలంలో వర్షాలు పడినా అనంతరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కురిసిన భారీ వర్షాలకు పంట కోతకు గురికాగా సాగర్ కుడి కాలువ కింద ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోవడంతో మాగాణి భూములు బీడుగానే ఉన్నాయి. రబీలో ఇస్తున్న నీటితో ఆరుతడి పంటలు సాగు చేశారు. డెల్టాలో సాగు పరిస్థితి మెరుగ్గా ఉన్నా పల్నాడులో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. అరకొర వర్షాలు ఆసరాగా అన్నదాతలు పండించిన పంట ఉత్పత్తులు మార్కెట్లోకి రాగానే ధరలు పతనమవుతున్నాయి. రైతు గడప దాటిన వెంటనే ధరలు క్రమంగా పెరగడం వారి కంట కన్నీరు తెప్పిస్తోంది. ధాన్యం **మిగతా 15లో**

నీటి పొదుపు... సాగులో మలుపు

సత్ఫలితాలిచ్చిన జలసంరక్షణ చర్యలు

వర్షాభావంలోనూ ఆగని సేద్యం

ఈనాడు, గుంటూరు

జలం ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం నీరు-ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి నీటి వనరుల పరిరక్షణ, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టింది. ఉపాధి హామీ పథకం, జలవనరుల శాఖ ఆధ్వర్యాన చెరువులు, కుంటలు పూడికతీత, గొలుసుకట్టు చెరువులకు సప్లయి ఛానళ్ల పునరుద్ధరణ, సేద్యపు కుంటల తవ్వకం పనులు చేయించింది. కొత్తగా వందల చెక్‌డ్యామ్‌ల నిర్మింపజేయడంతో వర్షపునీరు నిలిచి భూగర్భ జలాలు పెరిగాయి. వర్షాభావ పరిస్థితులు కొనసాగినా చెక్‌డ్యామ్‌ల్లో నిలిచిన వర్షపునీటితో భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గింది. కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రవాహం లేకపోవడంతో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు తీసుకువచ్చి డెల్టాకు నీరు అందించింది. రైతులు పొదుపుగా వాడుకోవడం, అవసరాలకు అనుగుణంగా జలవనరుల శాఖ విడుదల చేయడంతో తక్కువ నీటితోనే 5 లక్షల ఎకరాల్లో వరి పంట పండించారు. సాగర్ కుడి కాలువకు నీటి విడుదల లేకపోవడంతో **మిగతా 15లో**



పశ్చిమ కృష్ణా డెల్టాకు పట్టిసీమ నీటిని మంత్రి ఉమ విడుదల చేస్తున్నప్పటి చిత్రం

ఆర్థికవేత్తల నోట.. బాబు మాట

- దూరదృష్టి ఉన్న సీఎంగా కితాబు
- గ్రామీణాభివృద్ధికి ఎన్నో ఆలోచనలు

ఈనాడు, గుంటూరు

నాలుగు రోజుల నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కేంద్రంగా జరుగుతున్న జాతీయ ఆర్థిక సంఘం (ఐఈఏ) సమావేశాలు శనివారం ముగిశాయి. సమావేశాలకు దేశ, విదేశాల నుంచి ఎంతోమంది ఆర్థికవేత్తలు, ఈ రంగం ప్రముఖులు తరలివచ్చారు. సాక్షాత్తు బంగ్లాదేశ్‌కు చెందిన నోబెల్‌బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ప్రపంచ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కౌశిక్‌బసు, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా, ఆర్బీఐ మాజీ గవర్నర్ డాక్టర్ సి.రంగరాజన్ తదితర ముఖ్యులతో పాటు అనేక మంది ప్రముఖులు తమ ప్రసంగాల్లో ఏపీ అభివృద్ధిని ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ కలిగిన నాయకుడిగా కొనియాడటం కనిపించింది. శనివారం ముగింపు సమావేశాల్లో కీలకోపన్యాసం చేసిన ప్రముఖ ఆర్థికవేత్త మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా అయితే నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏడేళ్ల పాటు హైదరాబాద్‌లోనే చదివాను. హైదరాబాద్ అభివృద్ధి, ఏపీ విజనరీ సీఎం చంద్రబాబు గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. తొలిరోజు సమావేశంలో ప్రపంచ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు కౌశిక్ బసు సైతం తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, దేశ, రాష్ట్ర ఆర్థిక విధానాలపై తరచుగా నాతో చర్చిస్తూ ఉండేవారని అనుభవాలను వివరించారు. నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ సైతం **మిగతా 15లో**



చిన్నారితో ముచ్చటిస్తున్న అహ్లూవాలియా, పక్కన రంగరాజన్

తండ్రికి తగ్గ తనయుడు

ఐఈఏ అధ్యక్షునిగా మహేంద్రదేవ్

జిల్లావాసికి అరుదైన గౌరవం

న్యూస్‌టుడే, దుగ్గిరాల



ఆహారం మీద ఖర్చును మాత్రమే తీసుకుని పేదరికాన్ని అంచనా వేయడం సరైంది కాదని.. దేశంలో పేదరికాన్ని అంచనా వేస్తున్న రంగరాజన్ కమిటీ సభ్యునిగా ఉన్నప్పుడే స్పష్టంగా చెప్పిన వ్యక్తి ఆయన. సాధారణంగా జీవనశైలిలో వేగంగా వస్తున్న మార్పుల కారణంగా తిండితో పాటు ఇతర ఖర్చులు బాగా పెరిగినందున చరవాణి, విద్య, వైద్య ఖర్చులు కూడా అంచనా వేయాలని **మిగతా 15లో**

నిర్లక్ష్యం.. బలిగొంది ప్రాణం

మిత్రుని పెళ్లికి వెళ్తూ... పరలోకానికి

పిడుగురాళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: ఇద్దరు మిత్రులు తమ తోటి మిత్రుని పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు వస్తూ, రహదారి పక్కన ఆగి ఉన్న టిప్పరును తమ ద్విచక్రవాహనంతో ఢీకొట్టంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయాలపాలైన సంఘటన పిడుగురాళ్ల పట్టణ శివారున సూర్యాసెమ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దాచేపల్లి నుంచి వస్తున్న ఓ టిప్పరు పిడుగురాళ్ల సూర్యాసెమ్ వద్ద ఆగి ఉంది. హైదరాబాదు నుంచి కొర్రపాటి అనిల్‌బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో పల్లపాడు వెళ్తున్నారు. పిడుగురాళ్ల సూర్యాసెమ్ వద్ద ఆగి ఉన్న టిప్పరును అనిల్‌బాబు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కారుముందు భాగం దెబ్బతింది. కారులో ప్రయాణించే వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనపై టిప్పరు చోదకుడు, కారు నడుపుతున్న అనిల్ ఇద్దరూ రోడ్డు పక్కన వాదులాటకు దిగారు. టిప్పర్ అకస్మాత్తుగా బ్రేకు వేయడంతో కారు ఢీ కొందని అనిల్, కాదు ఆగి ఉన్న టిప్పరును కారు ఢీకొట్టిందని టిప్పరు డ్రైవరు వాదిస్తున్నారు. ఇదే సమయంలో మిత్రుని పెళ్లి వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాదు నుంచి నందిపాటి అంజిరెడ్డి (25), నరెడ్ల వెంకటరామిరెడ్డిలు తమ ద్విచక్రవాహనంపై గుంటూరు వస్తున్నారు. కారు, టిప్పరు ఢీకొన్న సంఘటనను చూస్తూ.. వారి వాదులాటను వీక్షిస్తూ.. వీరిద్దరూ రహదారి చెంతన నిలిపిన అదే టిప్పరును ఢీ కొట్టారు. ఈ సంఘటనలో బండి నడుపుతున్న అంజిరెడ్డి తలకు తీవ్రగాయమై రక్తస్రావం కాగా, వెనుక కూర్చున్న వెంకట రామిరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించడంతో క్షతగాత్రులిద్దర్నీ పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. అయితే అంజిరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ అంజిరెడ్డి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అంజిరెడ్డి స్వగ్రామం క్రోసూరు మండలం దొడ్లేరు కాగా, వెంకట రామిరెడ్డి సత్తెనపల్లికి చెందినవారు. వీరిద్దరూ చిన్నప్పటి నుంచి మంచి మిత్రులు. వీరు హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారని స్థానికులు తెలిపారు.



నుజ్జునుజ్జయిన కారు



మృతిచెందిన అంజిరెడ్డి

అత్యుత్తమ ప్రతిభకు పోటీలే వేదిక

ఈనాడు-ఈతరం, ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ ఆధ్వర్యంలో స్మార్ట్ పరీక్ష

నవభారత్‌నగర్ (గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవడం ద్వారా అత్యుత్తమ ప్రతిభ బయటపడుతుందని, అందుకు పోటీ పరీక్ష చక్కటి వేదికగా నిలుస్తుందని కేఎల్‌పీ పాఠశాల ప్రిన్సిపల్ వై.రథినీ చౌదరి అన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ సీనియర్ సెకండరీ పాఠశాలలో 'ఈనాడు-ఈతరం, ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శనివారం స్మార్ట్ పరీక్ష జరిగింది. గణితం, భౌతిక, రసాయన, ఆంగ్లం పాఠ్యాంశాల నుంచి ఒక్కొక్క దానికి 25 మార్కులు చొప్పున పరీక్ష సాగింది. ఈ సందర్భంగా విజేతలను ప్రకటించిన సభలో రథినీచౌదరి మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో రాణించడానికి ఇలాంటివి చక్కగా ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం విజేతలకు ఆమె బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, మీరావలి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే: కాళహస్తి వెంకట ధనుష్, అత్తోట యామిని, సజ్జా దేవ దీక్షిత్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరికి పతకాలతో పాటు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేశారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు



ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్న ధనుష్, యామని, దీక్షిత్‌లతో ప్రిన్సిపల్ రథినీచౌదరి

మద్యం మత్తులో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

కమ్మవారిపాలెం(నగరం): చెయ్యెత్తిన చోట బస్సు ఆపలేదని ఆర్టీసీ డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన శనివారం నగరం మండలం కమ్మవారిపాలెం గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బాపట్ల డిపో అద్దె బస్సు చీరాల నుంచి కమ్మవారిపాలెం మీదుగా రేపల్లె వెళ్తోంది. గ్రామానికి చెందిన లచ్చి విక్రమ్ అనే వ్యక్తి బస్సు ఆపమని చెయ్యెత్తగా ఆ స్థలంలో రోడ్డుపై వాహనాలు నిలిపి ఉన్నాయని డ్రైవర్ ఉప్పాల రామకృష్ణ కొంచెం ముందుకు తీసుకెళ్లి ఆపాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న విక్రమ్ తాను ఆపమన్న చోట బస్సు ఆపలేదని డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగాడు. డ్రైవర్ పరిస్థితి వివరిస్తున్నా వినకుండా రామకృష్ణను దుర్భాషలాడి దాడికి దిగాడు. దీంతో ప్రయాణికులు నగరం పోలీసులకు సమాచారం అందించగా బస్సుతో సహా ఇద్దర్నీ స్టేషన్‌కు తరలించారు. తనను తిట్టి, దాడి చేశాడని రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగిన తీరుపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు యువకుల అరెస్టు

అమరావతి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన మైనర్ బాలిక అత్యాచార ఘటనలో నిందితులు ఇద్దరిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకొని మీడియా ముందు హాజరుపర్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అక్టోబర్ 20న మాతంగి అజయ్‌బాబు, కాటూరి కుటుంబరావు అలియాస్ శంకర్ అనే యువకులు బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం ఉదయం వైకుంఠపురం వడ్డమాను అడ్డరోడ్డు వద్ద ఉన్న మాతంగి అజయ్‌బాబు, కాటూరి కుటుంబరావులను తుళ్లూరు డీఎస్పీ పి.శ్రీనివాస్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. నిందితులను సత్తెనపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు అమరావతి ఎస్సై బి.నరసింహారావు తెలిపారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న తుళ్లూరు డీఎస్పీ



నిందితుల వివరాలు తెలుపుతున్న సీసీఎస్ డీఎస్పీ కృష్ణకిషోర్‌రెడ్డి

ఆలయాల్లో చోరీలు చేసే వ్యక్తుల అరెస్టు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : దేవాలయాల్లో చోరీలు చేసే ఇద్దరు వ్యక్తులను గుంటూరు రూరల్ నేరవిభాగ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని సీసీఎస్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కృష్ణకిషోర్‌రెడ్డి నిందితుల వివరాలను తెలిపారు. గత నెల 21వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో దొంగలుపడి హుండీలను పగలకొట్టి దోచుకెళ్లిన ఘటనపై ఆలయ పాలకమండలి అధ్యక్షుడు రెడ్డి బంగారయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే తరహాలో జిల్లాలో అనేక ఆలయాల్లో చోరీలు జరగడంపై రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు కేసు దర్యాప్తును సీసీఎస్‌కు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో సీసీఎస్ డీఎస్పీ కృష్ణకిషోర్‌రెడ్డి, సీఐలు విజయకృష్ణ, శ్రీనివాసరావు, ఎస్సై సుబ్బారావు, ఏఎస్సై సాయికుమార్, హెచ్‌సీ గురవయ్య, శ్యామ్, వీరాంజనేయులు, సుబ్బారెడ్డి, పీటర్‌రాజు, భాషా, గోపీకృష్ణలు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపులు చేపట్టారు. ఘటనా స్థలంలో లభించిన వేలిముద్రల ఆధారంగా చేబ్రోలు, యడ్లపాటి నగర్‌కు చెందిన పాత నేరస్థుడు మానికల ఆంజనేయులు పనిగా గుర్తించి, అతనిపై నిఘా పెట్టారు. ఈక్రమంలో వినుకొండ రైల్వేస్టేషన్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆంజనేయులు, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం, కొప్పరపాలెంకు చెందిన రాచూరి వెంకయ్యలను వలపన్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. విచారణలో వీరిద్దరు వినుకొండలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంతోపాటు మరో ఐదుచోట్ల ఆలయాల్లో చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ తెలిపారు. వారి నుంచి రూ. 1.57 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి దుర్మరణం

రేపల్లె, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన రేపల్లె మండలం అర్వపల్లి గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మైనేనివారిపాలేనికి చెందిన జొన్నా రామస్వామి (50) శనివారం ఎరువుల బస్తాను మోటారు వాహనం మీద తీసుకెళ్తుండగా వెనక నుంచి వచ్చిన మట్టి ట్రాక్టరు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవరు పరారీలో ఉన్నాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నాడు. సంఘటనపై పట్టణ సీఐ పెంచలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సంఘటన స్థలంలో విచారిస్తున్న సీఐ పెంచలరెడ్డి

రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ...

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: రైలుకింద పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. ఈ సంఘటన శనివారం వేకువన పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ నవరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మహిళ(45)ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందిందన్నారు. మృతురాలు పసుపు రంగు చీర, నలుపు రంగు జాకెట్టు ధరించి ఉందని, మృతురాలి వద్ద ఉన్న చేతి సంచిపై పద్మావతి శిల్క్స్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా అని రాసి ఉంది. సంచిలో ఒక రగ్గు ఉన్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించారు. వివరాలకు 9848169652 నంబరులో సంప్రదించాలన్నారు.

బాపట్లలో హోంగార్డు ..

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల పట్టణ శివారున ఆంధ్రకేసరి నగర్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి 216 జాతీయ రహదారి డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో హోంగార్డు దిడ్ల సాంబశివారెడ్డి(42) శనివారం రాత్రి దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. కర్లపాలెం మండలం దుండివారిపాలేనికి చెందిన సాంబశివారెడ్డి 15 ఏళ్లుగా హోంగార్డుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం చందోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జీపు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. శనివారం సెలవు కావటంతో బాపట్ల వచ్చి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకొంది. ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. డీఎస్పీ గంగాధరం, సీఐ వినయ్‌కుమార్, ఎస్సైలు చెన్నకేశవులు, రవికృష్ణ, శ్రీనివాసరెడ్డి, పోలీసు, హోంగార్డు సిబ్బంది సందర్శించి నివాళి అర్పించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వినయ్‌కుమార్ తెలిపారు. సాంబశివారెడ్డి అవివాహితుడు. తండ్రి వెంకటేశ్వరరెడ్డి, అన్న బాబురెడ్డి చనిపోగా తల్లి నాగేంద్రమ్మ, సోదరి పాపమ్మ అతనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అతని మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



సాంబశివారెడ్డి మృతదేహం

కాలమానిని ఆవిష్కరణ

జిల్లాపరిషత్తు (గుంటూరు): రాష్ట్ర బీసీ న్యాయవాదుల సంఘం మంచి కార్యక్రమాలు చేసి, న్యాయవాదుల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామమూర్తి అన్నారు. శనివారం నగరంలోని ఇన్‌స్పెక్షన్ బంగ్లాలో ఏపీ బీసీ న్యాయవాదుల సంఘానికి చెందిన నూతన ఏడాది-2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమోహన్, బ్రహ్మారెడ్డి, మాధవీలత, న్యాయవాది ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులు వ్యవసాయాన్ని చేపట్టడం అవసరం

గ్రామీణ సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వేగవంతంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యావంతులు వ్యవసాయాన్ని చేపట్టడం అవసరమని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రూ.60 లక్షలతో నిర్మించిన గోదాము, రూ.6 లక్షలతో రూపుదిద్దుకున్న రైతుబజారు, 11 అదనపు స్టాళ్లను శాసనసభాపతి కోడెల శివప్రసాదరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో రైతురథం పథకం కింద రూ.3.96 కోట్ల విలువైన 66 ట్రాక్టర్లను రూ.99 లక్షల రాయితీతో రైతులకు పంపిణీ చేశారు. రూ.2.27 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు, పనిముట్లను రూ.1.01 కోట్ల రాయితీపై 939 మంది రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం రాకమునుపు పదేళ్లలో 24,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే గత మూడేళ్లలో చాలామటుకు తగ్గిపోయాయన్నారు. అప్పులు తీర్చలేమనే బెంగతో బలవన్మరణం పొందడం సరికాదని రైతులకు సూచించారు. ధైర్యంగా ఉండి భార్యాబిడ్డల సంరక్షణ చూసుకోవాలని అన్నారు. అప్పులు తీర్చే విషయంలో చట్టాలు ఉన్నాయని, ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. సభాపతిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా రైతులకు పంటలపై సూచనలు ఇస్తున్న కార్యక్రమం సభాపతి చేపట్టడం అభినందనీయమన్నారు. శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులను రైతులు నమ్ముతున్నారని, వారిచ్చే సలహాలు, సూచనలు పాటిస్తున్నారని, ఈ పరిణామం శుభసూచకమని అన్నారు.


సత్తెనపల్లిలో స్ప్రేయర్ల పంపిణీలో మంత్రి సోమిరెడ్డి, సభాపతి కోడెల

రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా జగన్ తీరు..

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక పాత్రను పోషించాల్సిన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి తీరు పిల్ల వ్యవహారంలా ఉందని వ్యవసాయశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక సభాపతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా పాదయాత్రలో ఆయన మాట్లాడుతున్నారన్నారు. సీఎం కుర్చీపై ఆశతో ప్రతి అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోణంలో చూస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ.25 వేల కోట్లతో రైతు రుణమాఫీని చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిందన్నారు. లాభసాటి వ్యవసాయం కోసం ఐఏఓ, మిలిందా గేట్స్ సంస్థలతోనూ ఒప్పందాలు చేసుకున్నామన్నారు. మూడోవిడత రుణమాఫీ నిధులు రూ.3,600 కోట్లలో రూ.2,100 కోట్లు రైతుల ఖాతాల్లో చేరాయన్నారు. విజయా బ్యాంకు నుంచి రూ.వెయ్యి కోట్ల నిధుల్ని సర్దుబాటుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయంలో జాతీయ స్థాయిలో జీబీఏ రెండు శాతం వృద్ధి ఉంటే మన రాష్ట్రంలో 25.6 శాతం ఉందన్నారు. సభాపతి కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ 2017 సంవత్సరం ఆనందదాయకంగా.. ఆశాజనకంగా ముగిసిందన్నారు. పెట్టుబడులు, నిర్మాణాలు, సంక్షేమం, అభివృద్ధి, పంట దిగుబడులు ఈ ఏడాది ఆశాజనంగా ఉన్నాయన్నారు. నూతన సంవత్సరంలో నిర్మాణాత్మక అభివృద్ధి జరిగి సమాజంలో ప్రతిఒక్కరూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ట్రాక్టర్లతో సభాపతి కార్యాలయం నుంచి మార్కెట్ యార్డు వరకు ప్రదర్శనగా వెళ్లారు.

వేడుకలకు అనుమతి తప్పనిసరి

చినకాకాని (గ్రామీణమంగళగిరి): నూతన సంవత్సర వేడుకలకు తప్పనిసరిగా అగ్నిమాపకశాఖ అనుమతులు తీసుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళగిరి మండలం, చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో నిర్వహిస్తున్న నూతన సంవత్సర వేడుకల సభా ప్రాంగణాన్ని మంగళగిరి అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ప్రమాదాలు ఏవీ తెలిసి రావని, ఒక వేళ జరిగినా వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలకు సభావేదికకు దూరం ఎక్కువగా ఉండేలా చూడాలని తెలిపారు. విద్యుత్తు లైన్లు, జాయింట్లు ఇన్సులేషన సక్రమంగా చేయించాలన్నారు. ప్రాంగణంలోకి వచ్చేందుకు రెండు మార్గాలు ఉన్నాయని, అత్యవసర మార్గం మూడోది ఏర్పాటు చేయాలని, ప్రతి చోటా రహదారులు తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.

నూతన ఏడాదిలో ప్రజలు మెచ్చేలా పోలీసింగ్

10,942 కేసుల్లో రూ.3.03 కోట్లు సొత్తు స్వాధీనం ★ గ్రామీణ ఎస్పీ వెంకట అప్పలనాయుడు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రస్తుత సంవత్సరం 2017లో పోలీసుశాఖ పరంగా గ్రామీణ గుంటూరు జిల్లా పరిధిలో అనేక కేసులను చాకచక్యంగా ఛేదించడంతోపాటు భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకోగలిగామని నూతన సంవత్సరం 2018లో ప్రజలు మెచ్చేలా పోలీసింగ్ నిర్వహణకు కృషి చేస్తామని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాలులో 2017 సంవత్సరంలో నేరాల సమగ్ర సమాచారాన్ని ఆయన తెలియజేశారు. రూరల్ పరిధిలో 2016లో మొత్తం 6,487 కేసులు నమోదు కాగా 2017లో 10,942 కేసులు నమోదయ్యాయన్నారు. 2016లో రూ. 3.81 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకోగా 2017లో రూ.3.03 కోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రికవరీలు మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 2016లో 40 కిడ్నాప్ కేసులు నమోదు కాగా 2017లో 81 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రాజధాని ప్రాంతం కావడం భూమి విలువలు పెరగడంతో ఈ యేడాది ఛీటింగ్ కేసులు అధికమయ్యాయన్నారు. 2016లో 312 కేసులు నమోదు కాగా 2017లో 345 నమోదయ్యాయన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 2016లో 209 కేసుల్లో శిక్షపడగా.., 2017లో 4,534 మందికి శిక్షలు పడేలా చేశామన్నారు. సైబర్ నేరాలు 2016లో 22 కేసులు, 2017లో 31 కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉందన్నారు. క్రికెట్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపామని 13 కేసుల్లో 50 మందిని అరెస్టు చేసి రూ. 12.72 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. శాఖాపరంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఎస్సైలు, ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్లను సస్పెండ్ చేశామని తెలిపారు. తాగి వాహనాలు నడిపే వారిపై 2016లో 898 కేసులు పెట్టి రూ. 8.29 లక్షలు వసూలు చేయగా, 2017లో 3,993 కేసులు నమోదు చేసి రూ. 59.27 లక్షలు అపరాధ రుసుం నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసుల పనితీరును గుర్తించి వారిలో ప్రోత్సాహం నింపేందుకు "శోధన, స్పందన, శోభిత అవార్డులు" అందజేస్తున్నామన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి హింస తగ్గించగలిగామని, ప్రజలు నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేసేలా 'మీతో మీ ఎస్పీ' కార్యక్రమం ఎంతగానో సంతృప్తినిచ్చిందని చెప్పారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన 'సబల' కార్యక్రమం మంచి ఫలితాలు ఇవ్వడంతో దానిని మరింత ముందుకు తీసుకువెళ్లనున్నామన్నారు. సంవత్సరాలుగా సిబ్బంది విభజన నిలిచిపోయిందని నూతన సంవత్సరంలో దానిని పూర్తిచేసితీరతామన్నారు. 2017లో పోలీసుశాఖ పరంగా జరిగిన లోపాలను సరిదిద్దుకొని మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందజేసేలా చూస్తామన్నారు. అందులో భాగంగా పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా ఒక మనిషి ముగ్గురుతో సమానంగా పనిచేసేలా వారిలో నైపుణ్యం పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన సంవత్సరంలో పట్టణాలతోపాటు తుళ్లూరులో కంట్రోల్‌రూమ్, సీసీ టీవీలు, బ్లూకోట్స్, రక్షక్ వాహనాలు, యల్‌హెచ్‌ఎయంఎస్‌లు ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఉండేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, రోడ్డుప్రమాదాల నివారణకు 'చేతన' కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 2018లో నేరాల నియంత్రణతోపాటు సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఏఎస్పీ వరదరాజు, డీఎస్పీలు కృష్ణకిషోర్‌రెడ్డి, స్నేహిత, గంగాధర్, కాలేషావలి, లక్ష్మయ్య, శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


ఫైరింగ్‌లో మెలకువలు నేర్పుతున్న రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు

గురి లక్ష్యంపైనే ఉండాలి: ఎస్పీ

గుంటూరు నేరవార్తలు : పోలీసులకు వృత్తి నైపుణ్యంలో భాగమైన తుపాకీ కాల్చే సమయంలో గురి లక్ష్యంపైనే ఉండాలని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు అన్నారు. శనివారం గ్రామీణ పోలీసులకు శాఖాపరమైన పునరుశ్చరణ శిక్షణలో భాగంగా తుపాకులు కాల్చడంపై కైలాసగిరి కొండల్లోని ఫైరింగ్ రేంజ్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ తమ తోటి సహచర పోలీసులతో కలిసి నేలపై పడుకొని, నిల్చొని ఒక చేతితో, రెండు చేతులు పట్టుకొని ఆయా ఆయుధాలతో లక్ష్య ఛేదనపై గురిపెట్టి కాల్చడం సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో పోలీసు సిబ్బందికి తుపాకుల వినియోగం, గమ్యస్థానం బుల్లెట్లు దిగేలా కాల్చడంపై శిక్షణ ఇచ్చారు. ఆర్ఐలు హృదయరాజు, థామస్‌రెడ్డి, కృష్ణ, సుంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'పెద్దనోట్లు రద్దు చేసినా అవినీతి తగ్గలేదు'

బాపట్ల, న్యూస్‌టుడే : పాలనా వ్యవస్థ, ప్రజల్లో మార్పురానిదే అవినీతి నిర్మూలన సాధ్యపడదని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్, 14వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు వైవీరెడ్డి అన్నారు. శనివారం బాపట్లలోని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో 'నల్లధనం నిర్మూలన- నోట్ల రద్దు ఫలితాలు' అంశంపై నిర్వహించిన ముఖాముఖిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోట్లను ఎప్పుడైనా రద్దు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందన్నారు. నల్లధనం చెలామణిలో అందరి పాత్ర ఉందని పేర్కొన్నారు. అవినీతికి ప్రతి ఒక్కరూ బాధ్యులేనని చెప్పారు. పెద్ద నోట్ల రద్దు కారణంగా 80 శాతం నగదు మూడు నెలల్లో బ్యాంకుల్లో చేరిందన్నారు. అంతే వేగంగా నగదు ముద్రణ చేయలేకపోవటం వల్ల సామాన్యులు ఇబ్బందిపడ్డారన్నారు. నోట్ల రద్దు వల్ల ఒనగూరిన ప్రయోజనాలను ప్రభుత్వం పూర్తిగా వివరించలేకపోయిందన్నారు. బ్యాంకుల విలీనం, ప్రైవేటీకరణ సమర్థనీయం కాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధికారులు, ఉద్యోగులు క్రమశిక్షణ, నీతి, నిజాయతీతో కష్టపడి పని చేస్తేనే అన్ని వ్యవస్థల్లో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీ హెచ్‌ఆర్డీఐ డీజీ చక్రపాణి, అధికారులు, గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.


హాజరైన అధికారులు, ప్రిన్సిపల్స్


మాట్లాడుతున్న వైవీరెడ్డి, డీజీ చక్రపాణి

మాచర్ల

దుర్గి గ్రూపు దేవాలయాల ఈవోగా నరసింహారావు

దుర్గి, న్యూస్‌టుడే : దుర్గి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారిగా ఎస్‌వీఎల్ నరసింహారావు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏడేళ్లుగా ఇక్కడ పనిచేస్తున్న ఎమ్. పూర్ణ చంద్రరావు బదిలీపై వెళ్లారు. ఈఓ పోస్టు ఖాళీకావడంతో క్రోసూరులో దేవాదాయశాఖలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న ఎస్‌వీఎల్ నరసింహారావుకు పదోన్నతి ఇచ్చి దుర్గి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణ అధికారిగా నియమించారు.

ఎత్తిపోతల పథకంతో బిందుసేద్యం

★ ధర్మవరం ఎత్తిపోతల పథకంలో నీటి పొదుపునకు శ్రీకారం

★ రూ.22 కోట్లతో త్వరలో శ్రీకారం

మాచర్ల, న్యూస్‌టుడే

తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్నది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం. అడుగంటుతున్న భూగర్భజలాలు, మొహం చాటేస్తున్న వర్షాల నేపథ్యంలో పంటలకు నీటి కొరత తీవ్రమైంది. ఈ నేపథ్యంలో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకొని, సాగునీటి అవసరాలను తీర్చుకోవాలన్నది లక్ష్యంగా కనిపిస్తుంది. నీటిపొదుపు పట్ల అన్నదాతలకు అవగాహన కల్పించి, ప్రభుత్వం కొత్తగా చేపట్టబోయే పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. దేశంలో నీటికొరత ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే అమలవుతున్న పథకాలను మన రాష్ట్రంలోనూ శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తాజాగా దుర్గి మండలం ధర్మవరం ఎత్తిపోతల పథకంలో ఈ విధంగానే సూక్ష్మ, బిందు సేద్యంకు ప్రాధాన్యం ఇచ్చింది. రూ. 22 కోట్లతో చేపట్టనున్న ధర్మవరం ఎత్తిపోతల పథకం ద్వారా 3700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించబోతున్నారు. దీనిలో 600 ఎకరాలకు బిందు సేద్యం ద్వారా సాగునీటిని అందించబోతున్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన నేపథ్యంలో, త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టబోతున్నారు.

ఏడాది పొడువునా సాగునీరు

నాగార్జునసాగర్ కుడికాలువకు 17మైళ్ల దూరంలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద ధర్మవరం ఎత్తిపోతల పథకం నిర్మించబోతున్నారు. ఈ రిజర్వాయర్‌లో ఏడాది పొడువునా 3 టీఎంసీలకు పైగా నీటినిల్వలు ఉంటున్నాయి. పైగా వర్షాలకు ఎగువప్రాంతాల నుంచి నీరు వచ్చి చేరుతుంది. ఇలా నీటి వనరులు అందుబాటులో ఉండే నేపథ్యంలో ఆయకట్టు కింద



పథకం రూపకల్పన చేసే బుగ్గవాగు రిజర్వాయర్

తీసుకువస్తున్న 3,700 ఎకరాలకు సాగునీటి లభ్యత ఉండబోతుంది. బుగ్గవాగు రిజర్వాయర్ పక్కనే ఉన్నా ధర్మవరం గ్రామానికి సాగునీటి వసతిలేదు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం వస్తే ఈ గ్రామ స్వరూపం మారిపోనుంది. నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు ఆదర్శ గ్రామం ధర్మవరం. ఆయన ప్రత్యేకంగా ఈ పథకం సాధించడంలో సఫలమయ్యారు. పథకం అందుబాటులోకి వస్తే ఏటా రెండుపంటలు పండించుకోవచ్చు. పథకం పూర్తయిన తరువాత సిబ్బంది అక్కడే ఉండి విధులు నిర్వహించేలా వసతి గృహాలు నిర్మించబోతున్నారు.

అన్నదాతల్లో చైతన్యం

ఎత్తిపోతల పథకాల పరిధిలో మొదటిసారిగా ఇక్కడ బిందుసేద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. బిందుసేద్యంతో పాటు, తుంపర్ల సేద్యానికి స్థానిక పరిస్థితులను బట్టి అవకాశం కల్పిస్తున్నారు. ఇందుకోసం 600 ఎకరాల పరిధిలో రైతులను ఎంపిక చేయనున్నారు. ముందుగా ఇందుకోసం రైతులకు అవగాహన కల్పిస్తారు. తక్కువ నీటి వినియోగంతో అందే ప్రయోజనాలను రైతులకు నిపుణుల చేత చెప్పిస్తారు. అదనంగా ముందుకు వచ్చే రైతులకు అవకాశం కల్పించేందుకు పరిశీలిస్తారు. సరఫరా చేసే నీటికి తగిన విధంగా పంటలకు నీటిని వినియోగించుకోవాలి. నీటి వృథా లేకుండా చూడటమే ఇక్కడ లక్ష్యం. ఎత్తిపోతల పథకం ద్వారా వినియోగిస్తున్న నీరు, పండిస్తున్న పంటలపై గణాంకాలను మొదట్లో పరిశీలిస్తారు. తరువాత అవసరమైన మార్పులు చేస్తారు. ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాలన్నదే లక్ష్యంగా పథకంలో మార్పులు చేశారు.

త్వరలోనే ప్రారంభం

ధర్మవరం సాగునీటి పథకానికి బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద ఎంపీ రాయపాటి సాంబశివరావు శ్రీకారం చుట్టబోతున్నారు. జనవరి నెలలో భూమిపూజ కార్యక్రమాలు చేసి పనులు ప్రారంభించాలని చూస్తున్నారు. ఇప్పటికే మాచర్ల ఏపీ ఐడీసీ అధికారులకు సమాచారం అందింది. పథకంలో చిన్నచిన్న మార్పులు చేస్తున్నారు.

నీటి పొదుపునకు ప్రాధాన్యం

పథకంలో నీటిపొదుపునకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్నదే ఈ పథకం లక్ష్యం. దీనికి అనుగుణంగా పథకం రూపకల్పన చేశాం. 600 ఎకరాల్లో బిందు సేద్యం ద్వారా నీటి పొదుపు ఎక్కువగా ఉంటుంది. ఎంపీ రాయపాటి కూడా మాకు ఈ ఆదేశాలు ఇచ్చారు.

-పాల్, డీఈ, ఏపీ ఐడీసీ, మాచర్ల.



13న దుర్గిలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

దుర్గి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన దుర్గిలోని స్థానిక జడ్పీపాఠశాలలో జనవరి 13న ఉదయం 9గంటలకు జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. సంక్రాంతి పర్వదినం, స్వామి వివేకానంద జయంతి వేడుకలు పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న క్విజ్ పోటీల్లో ప్రధానంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే బృందాల విద్యార్థులు (బృందంలో ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు) 13వ తేదీ ఉదయం 9గంటలోపు తమ పేర్లను రూ. 50లు అడ్మిషన్ ఫీజు చెల్లించి నమోదుచేసుకు కోవాలన్నారు. 1. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం గురించి కనీస జ్ఞానంపై, 2. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై, 3. సాధారణ గణితం, క్రీడలు, బొమ్మల గుర్తింపు, సైన్సు అండ్ టెక్నాలజీలపై ప్రశ్నలు ఉంటాయన్నారు. గెలుపొందిన బృందాలకు ప్రథమ బహుమతిగా రూ 7,116లు, రెండో బహుమతిగా రూ. 5,116లు, మూడో బహుమతిగా రూ. 3,116లు అందజేస్తారన్నారు. వివరాలకు 88855 57978, 88862 48717, 08454847222 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

రెంటచింతల, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి-మాఊరు గ్రామ సభలను విజయవంతం చేయాలని తహశీల్దార్ జి. లెవీ కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జన్మభూమి సభలకు అన్ని శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి. గత జన్మభూమి వినతులపై చేసిన పరిష్కారాలను గ్రామసభలో వెల్లడించాలి. ప్రజల నుంచి వచ్చిన వినతులను అన్ని శాఖల అధికారులు స్వీకరించాలి. గ్రామసభ జరిగే గ్రామాల్లో పశు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ లెవీ ప్రకటించారు. ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ జనవరి-2న పాలువాయిగేటు, గోలి, 3న పాలువాయి-పశర్లపాడు, 4న మంచికల్లు, 5న రెంటాల, 6న జెట్టిపాలెం, 8న తుమ్మకోట, 9న మల్లవరం-మిట్టగుడిపాడు, 11న రెంటచింతల గ్రామసభలు జరుగుతాయని వెల్లడించారు. సమావేశంలో ఏవో పోట్ల నరసింహారావు,ఏఈలు వెంకటేష్, శ్రీనివాస్‌నాయక్, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జాన్‌పీరా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కారంపూడి, న్యూస్‌టుడే : మండలంలో జనవరి 2 నుంచి 11 వరకు ఐదో విడత జన్మభూమి గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హీరాలాల్‌నాయక్ పేర్కొన్నారు. గ్రామ సభలను ఎంపీడీవో, తహశీల్దార్ రెండు బృందాలుగా విడివిడిగా నిర్వహించనున్నట్లు వివరించారు. 2న కాచవరం, ఇనపరాజుపల్లె, 3న భట్టువారిపల్లె, గాదెవారిపల్లె, 4న చినగార్లపాడు, చినకొదమగుండ్ల, 5న వేపకంపల్లె, పెదకొదమగుండ్ల, 6న మిరియాల, లక్ష్మీపురం, 7న ఒప్పిచర్ల, 8న నరమాలపాడు, 9న చింతపల్లి, 10న పేటసన్నెగండ్ల, 11న కారంపూడిల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ గ్రామ సభలకు మండల, ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.

సాధికార మిత్రలకు ముగిసిన శిక్షణ

జిల్లాలో 45,444 మంది ఎంపిక

దుర్గి, న్యూస్‌టుడే : మూడు రోజులుగా సాధికార మిత్రలకు జరుగుతున్న శిక్షణ శనివారం ముగిసింది. తెదేపా ప్రభుత్వం అందించే పథకాలు అమలు తీరు క్షేత్రస్థాయిలో ఎలా ఉందో, పథకాలు ఎవరికి అందుతున్నాయో, ఎవరికిలేదో వంటి వివరాలను సేకరించేందుకుగాను ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరంతా స్వయం సహాయక సంఘాల సభ్యులే. వీరికి ప్రతి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో డిసెంబరు 28 నుంచి 30 వరకు శిక్షణ ఇచ్చారు. గుంటూరు జిల్లాలో 45,444మందికి శిక్షణ పూర్తయ్యింది. దుర్గి మండలానికి 152మందిని ఎంపిక చేశారు. ప్రభుత్వ పథకాలు, వాటికి ఎవరు అర్హులు, ఏ పథకం ఏ శాఖకు సంబంధించింది వంటి అంశాలపై వీరికి శిక్షణ ఇచ్చి ఓ పుస్తకాన్ని అందచేశారు. వీరు ఒక్కొక్కరూ తన పరిధిలోని 35 కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబంలో ప్రభుత్వ పథకాలకు అర్హులుంటే ఆ పథకాలు నూరుశాతం అందేలా కృషిచేయడం ఈ సాధికార మిత్రల పని. శనివారం దుర్గి మండల వెలుగు కార్యాలయంలో శిక్షణ ముగింపులో ఎంపీడీవో అజ్మీరాదేవి పాల్గొని సాధికారమిత్రలకు పలు సూచనలు చేశారు.



శిక్షణ ఇస్తున్న ఎంపీడీవో అజ్మీరాదేవిక



శిక్షణలో పాల్గొన్న సాధికార మిత్రలు

తెదేపా కాలమానిల ఆవిష్కరణ



కాలమానిలను ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు

మాచర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెదేపా ఆధ్వర్యంలో 2018 కొత్త సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరించారు. శుక్రవారం రాత్రి పార్టీ నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి క్యాలెండర్లను పార్టీ నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించే 'జన్మభూమి'లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వివరించాలని కోరారు.

మాచర్ల, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీవోల కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను నీటిపారుదల శాఖ మాచర్ల ఈఈ వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. శనివారం పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలోని ఈఈ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. నీటిపారుదల శాఖ డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎన్‌జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఖాశీం, మాచర్ల తాలూకా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూరి, శ్రీధర్, కోశాధికారి జప్రుల్లా, మహిళా సంఘం ప్రతినిధులు లక్ష్మీపార్వతి, ధనలక్ష్మి, సుశీల,. హేమలత తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న తెదేపా నేతలు

రెంటచింతల, న్యూస్‌టుడే: స్థానిక ఆంజనేయ స్వామి కాలనీకి చెందిన ఎం. శివనాగయ్య శుక్రవారం మృతిచెందారు. భార్య ధనలక్ష్మికి మట్టి ఖర్చుల కింద శనివారం రూ. 5వేలు చంద్రన్న భీమా సాయాన్ని తెదేపా నేతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి, ఆరోగ్యకేంద్రం అధ్యక్షులు రామకృష్ణ, శౌరెడ్డి, జోజిరెడ్డి, మారాసు శ్రీను, బుజ్జి పాల్గొన్నారు.

మాచర్ల

సాగర్ నీటిమట్టం 543.80 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 543.80 అడుగులకు చేరింది. ఇది 196.33 టీఎంసీలకు సమానం. సాగర్ కుడి కాలువకు 9748, ఎడమ కాలువకు 6470, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2045 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 2711 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం నీటిమట్టం 870.00 అడుగుల వద్ద కొనసాగుతుంది. ఇది 141.66 టీఎంసీలకు సమానంగా ఉంది. జూరాల, రోజాల నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది.

బాలికలు అన్ని రంగాల్లో ముందంజ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో చదివే బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.వి. సత్యవతి చెప్పారు. శనివారం పిడుగురాళ్లలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో చదివే బాలికలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ బాలికల్లో అక్షరాస్యతా శాతం పెంచడానికి, డ్రాప్ అవుట్లను తగ్గించటానికి కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాలయాల్లో చదివే బాలికలు ఒలింపియాడ్ పోటీల్లో కూడా బహుమతులు సాధించారని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఆర్డీవో ఇ.మురళీ మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో సత్తాచాటాలని కోరారు. ఎస్.హెచ్.ఒ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి గతంలో ఒక్కశాతం రిజర్వేషన్ ఉండేదని, దానిని ఇప్పుడు మూడు శాతానికి పెంచారని చెప్పారు. ముందుగా సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి ప్రాజెక్టు ఆఫీసర్ కె.వి.సత్యవతి పూల మాల వేసి నివాళులర్పించారు. తరువాత జ్యోతి వెలిగించి మార్చ్‌ఫాస్టును నిర్వహించారు. అనంతరం బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.. క్రీడా జ్యోతిని ఎస్. హెచ్.ఒ హనుమంతరావు వెలిగించగా, క్రీడాకారిణులు దానిని పట్టుకొని ఆవరణ చుట్టూ పరుగులు తీశారు. ఈ పోటీలకు 24 కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలు నుంచి 700మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.రవిబాబు, పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ వల్లెపు ఎల్లారావు, అంబటి హనుమంతురావు, జి.సి.డి.ఒ రోజ్ ల్యాండ్, ఎ.ఎం.ఒ మోజేస్, అసిస్టెంట్ జీసీడీవోలు ప్రభాకర్, శ్రీలక్ష్మి, ఎంఈవో బి.మల్లికార్జునశర్మ, క్రీడా కన్వీనరు సిహెచ్.నాగరాజు, కౌన్సిలర్లు వేముల సాంబయ్య, పణితి రవి, గొంట్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు కె. రామతులశమ్మ, పలుకూరి సౌభాగ్యరాజు, ఇమ్మానియేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.వి.సత్యవతి



క్రీడాజ్యోతితో ఎస్.హెచ్.ఒ, బాలికలు



రంగుల చీరలతో బాలికల విన్యాసం



కబడ్డీ ఆడుతూ బాలికలు

మురుగు అరికట్టరా..?

గుండ్లపాడు (వెల్దుర్తి), న్యూస్‌టుడే : మండలంలోని గుండ్లపాడు బీసీ వీధిలోని రహదారి అధ్వానంగా తయారవడంతో, ఈ మార్గం గుండా ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గానికి మురుగు నీటి పారుదల వ్యవస్థలు రెండు వైపులా లేకపోవడంతో, చిన్నపాటి వర్షం పడ్డా వీధి బురదగా తయారవుతుందన్నారు. గృహ అవసరాలకు వినియోగించిన నీరు రహదారి గుండా ప్రవహిస్తుండటంతో, ఈ మార్గంలో నడిచేందుకు తావులేకుండా పోయిందని, చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. ఏళ్ల తరబడి ఈ బురదలోనే రాకపోకలు సాగిస్తున్న మా పరిస్థితిని పట్టించుకున్న వారే కరవయ్యారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, వీధికి మురుగు కాలువల నిర్మాణంతో పాటు, సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బురదమయంగా వీధి

జంక్షన్‌లో మంచినీటి కొరత

పాలువాయి (రెంటచింతల), న్యూస్‌టుడే: మండలంలోని పాలువాయిజంక్షన్ కూడలిలో ఐదు నెలలుగా మంచినీటి కొరత ఏర్పడింది. గత పుష్కరాల సమయంలో సత్రశాల పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ విద్యుత్తు బోరుకు సుమారు రూ.1.2లక్షలు ఖర్చుపెట్టింది. పరాశక్తి యాజమాన్యం భక్తుల కోసం రెండు తొట్లు నిర్మించారు. జంక్షన్ కూడలిలో పరాశక్తి రవాణా కార్యాలయాలు, రెండు పెట్రోలు బంకులు, ఐదు దేవాలయాలు, పలు హోటళ్లు, రెండు రెస్టారెంట్లు ఉన్నాయి. పశర్లపాడు, జెట్టిపాలెం, మల్లవరం, పాలువాయి, తుమృకోట గ్రామాలకు పాలువాయి జంక్షన్ నుంచే వెళ్ళాలి. అన్ని గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల ఆటోలు జంక్షన్ నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. వీళ్లందరికీ మంచినీటి కోసం ఆ బోరే ఆధారం. గత ఐదు నెలలుగా బోరు చెడిపోవటంతో జంక్షన్ వాసులు ఇక్కట్లు పడుతున్నారు. రెంటచింతల గ్రామీణ మంచి నీటి సరఫరాశాఖ ఏఈ వెంకటేష్‌కు సమస్యను వివరించగా, విద్యుత్తు బోరు వేసిన గుత్తేదారుకు నేటివరకు నిధులు మంజూరుకాలేదని, అందువల్ల ఏ నిధుల నుంచి మరమ్మతులు చేయించాలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారిస్తానన్నారు.



వృథాగా పాలువాయి జంక్షన్ మంచినీటి తొట్టెలు

నిఘా నేత్రం పరిధిలోకి మండల కేంద్రం

దుర్గి, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన దుర్గి 2018 జనవరి 1 నుంచి పోలీసుల నిఘా నేత్రంలోకి రానుంది. నేరాలు జరిగిన కొన్నిగంటల్లోనే నిందితులను తెలుసుకునేందుకు, చోరీలు, ఇతర అసాంఘిక చర్యలు జరిగినపుడు ప్రధాన కారకులను గుర్తించేందుకు వీలుగా సీసీ కెమెరాల ఏర్పాటుపై దుర్గిలో ఎస్సై సుబ్బానాయుడు దృష్టి సారించారు. ప్రధానంగా దుర్గిలో ఎస్‌బీఐ, ముటుకూరు, అడిగొప్పల గ్రామీణ బ్యాంకులు, బంగారం, దుస్తుల దుకాణాలు ఉండటంతో రెండు నెలల క్రితం దుర్గిలో పలు వ్యాపార సంస్థల యజమానులతో సమావేశం నిర్వహించి వారు తమ దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా సింసిద్ధులను చేశారు. ఇప్పటికే కొందరు ఏర్పాటు చేసారు. బస్టాండు కూడలిలో నాలుగు దిక్కులా నాలుగు, ముటుకూరు వెళ్లే కూడలిలో నాలుగు, బ్యాంకుల కూడలి అయిన చెక్ పోస్టు వద్ద రెండు, జడ్పీ పాఠశాల వద్ద రెండు మొత్తం 12 అమర్చుతున్నారు. బస్టాండు కూడలిలో ఏర్పాటు చేశారు. దీంతో దుర్గిలో మొత్తం 42 ఏర్పాటు చేసి, 1 నుంచి అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఎస్సై తెలిపారు. వీటిని స్థానిక పోలీసు స్టేషన్‌కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.



ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కెమెరా

ప్రధానోపాధ్యాయునికి సన్మానం



సన్మానం అందుకున్న పందిరి దంపతులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: స్థానిక విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న పందిరి వెంకటేశ్వర్లు దంపతులను పూర్వవిద్యార్థులు, బంధువులు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి డిప్యూటీ డీఈవో రామకృష్ణారావు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేశారన్నారు. మాచర్ల ఎంఈవో వేముల నాగయ్య, ఫిరంగిపురం ఎంఈఓ కమలాకర్, మాచర్ల జడ్పీటీసీ చేరెడ్డి గోపిరెడ్డి తదితరులు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ మారెళ్ల అంజిరెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బసవ లింగేశ్వరరావు మాట్లాడుతూ వెంకటేశ్వర్లును చూసి ఉపాధ్యాయులంతా ఎంతో నేర్చుకోవాలన్నారు. వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లు వెంకటరెడ్డి, విశ్రాంత ఎంఈవో హరినాథబాబా, మాచర్ల బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, మండాది హెచ్ఎం ఈశ్వరయ్య, ఎస్టీయూ జిల్లా నాయకులు గంగాధరరావు, పూర్వవిద్యార్థులు తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. పూర్వవిద్యార్థులు సైదా, యూసఫ్, సుబ్బారావు ఆధ్వర్యంలో రూ.20 వేలు నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు.

ప్రారంభం కాని పథకాలు..

తప్పని విద్యుత్తు బకాయిలు


మాచర్ల, న్యూస్‌టుడే

మూడు నెలలకు రూ.61 లక్షల బిల్లు

పదేళ్లుగా సాగుతున్న అనుపు-కొప్పునూరు సాగునీటి ఎత్తిపోతల పథకం పనులు చివరిదశలో ఉన్నాయి. అధికారికంగా పథకం కూడా ప్రారంభించలేదు. అయితే 3నెలలుగా పథకం ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. ఒక నెలరోజుల నుంచి మాత్రం ఎత్తిపోతల పథకం పగటిపూట నీటిని పొలాలకు తరలిస్తుంది. ఇలా మూడు నెలల నుంచి పనిచేస్తున్న అనుపు-కొప్పునూరు పథకాలకు వచ్చిన విద్యుత్తు బిల్లులు చూస్తే మాత్రం ఉలిక్కిపడాల్సిందే. రెండు పథకాల కింద రూ. 61.70 లక్షల బిల్లుల మోత మోగింది. అనుపుకు రూ.28.75 లక్షలు, కొప్పునూరు పథకానికి రూ.32.95 లక్షల విద్యుత్తు బిల్లులు వచ్చాయి. నీటిని తరలించేందుకు కృష్ణానది వద్ద జాక్‌వెల్‌లో ఒక్కో పథకానికి 2200 హెచ్‌పి (హార్సుపవర్) మోటార్లు రెండు ఏర్పాటుచేశారు. ఇలా నాలుగు మోటార్లు పనిచేయడంతో గంటకు రూ.5వేల వరకు విద్యుత్తు బిల్లులు రానున్నాయి. ప్రతిరోజూ పథకం ప్రారంభం అయితే 16 గంటల పాటు మోటార్లు పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రతిరోజు 10 నుంచి 12 గంటల వరకు మోటార్లు పనిచేస్తున్నాయి. జనవరి తరువాత పథకం తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. ప్రస్తుతం వచ్చిన బిల్లులు తాము చెల్లిస్తామని మాచర్ల ఏపీ ఐడీసీ డీఈ పాల్ తెలిపారు. ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు ఉచితవిద్యుత్తు అమలు నేపథ్యంలో చెల్లించిన బకాయిలు, తిరిగి తమకు వస్తాయన్నారు.



నీటిని తరలించే అనుపు-కొప్పునూరు పథకాలు



(నిన్నటివి) : కిలో.రూ.: టామోటా 10, బంగాళాదుంప 15, వంకాయ 20, క్యాబేజీ 30, బెండకాయ 20, దొండకాయ 20, కాకర 30, దోసకాయ 20, పచ్చిమిర్చి 30, గోరుచిక్కుడు 20, బీరకాయ 20, క్యారెట్ 50, బీట్‌రూట్ 60, ఉల్లిగడ్డలు 50, అల్లం(కేజీ)35, వెల్లుల్లి 50, సొరకాయ(ఒక్కటి)20, మునగకాయ(ఒక్కటి)10,

ఆకుకూరలు (కట్ట-రూ.) పాలకూర 5, పెరుగుతోట కూర 5, కొయ్యతోట కూర 5, గోంగూర 5, కొత్తిమీర 15, పొదిన 10, చుక్కకూర 5

మాంసం ధరలు(కేజీ-రూ.) చికెన్ 140, చికెన్ స్కిన్‌లెస్ 180, పొట్టేలు మాంసం 460, మేకపోతు 450, చేప 160, కోడిగుడ్డు సుమారు రూ.5.

- న్యూస్‌టుడే, మాచర్లగ్రామీణ.

THE EENADU WAY CLASSIFIEDS

EENADU CLASSIFIEDS

గుంటూరు
ఆదివారం 31 డిసెంబరు 2017

INDEX

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

101% వాటర్‌ప్రూఫింగ్ సివిల్ ఇంజనీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్‌లు, బాత్‌రూమ్‌లు (పగల కొట్టకుండా) 20 సంII అనుభవం. ✆ 99124 71999, www.water-proofing.in

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్ ఇవ్వబడును. కోర్సు అనంతరం జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ ఫ్రీ. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HEALTH CARE

DENTAL

గుంటూరులో ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన డెంటల్ అసిస్టెంట్ కావలెను. Cont: 99166 63228.

REAL ESTATE

AP రాజధాని "అమరావతి"లో CRDAవారు రైతులకు డ్రా ద్వారా ఇచ్చిన రెసిడెన్షియల్, కమర్షియల్ విల్లాస్ ప్లాట్లు అ/కొ శ్రీఅమరావతి రియాల్టీ, తుళ్ళూరు. ✆ 95736 65666

రాజధాని ప్రాంతంలో CRDA వారు రైతులకు డ్రా ద్వారా ఇచ్చిన రెసిడెన్షియల్, కమర్షియల్, విల్లాస్ ప్లాట్స్ అ/కొ డైరెక్ట్ పార్టీతో స్పాట్ సెటిల్‌మెంట్ చేయబడును. నాగార్జున రియల్‌ఎస్టేట్, తుళ్ళూరు. ✆ 80083 36995.

గుంటూరు లోకల్ అమరావతి రోడ్, నగరాలు, గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ లాం పంచాయితీ పరిధిలోని ప్లాట్లు, పొలములు, అIIకొII బాలాజీ రియల్ ఎస్టేట్, కొరిటిపాడు. ✆ 98492 69367.

ప్రకటన చిన్నదైనా
స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్

FLAT FOR SALE

Ready To Occupy 2-BHK Flats For Sale, CRDA Approved, 100% Vaastu, Y Junction, NRI Hospital, Mangalagiri. Cont: 092848 06829

Vja - Tadepalli (close to Varadhi) near CSR Function Hall , New Super Deluxe 2 BHK (1230 SFT) Flats, All Aminiles, Ready to Occupy. ✆ 96187 86626.

మంగళగిరి LB నగర్ ఇప్పటం రోడ్‌లో 2BHK డీలక్స్ ఫ్లాట్స్ 1120, 1078 SFT గల ఫ్లాట్స్ అన్ని వసతులతో సిద్ధంగా వున్నవి. సంప్ర: 94404 34922, 94400 88741.

తెనాలి గుంటూరు రోడ్‌లో JMJ కాలేజి ఎదురుగా లక్ష్మీవిలాస్ బ్యాంక్ ప్రక్కన మహదేవగ్రాండ్‌లో 2BHK లగ్జరీ ఫ్లాట్లు (Ready to Occupy) అమ్మకం. ✆ 85559 16710.

శ్రీలక్ష్మి గాయత్రి కన్‌స్ట్రక్షన్స్ హిందు ఫార్మసి కాలేజి ఎదురు గాయత్రి నివాస్ నందు మరియు వికాస్ నగర్ 1వ లైన్ పెనుమత్స హైట్స్ నందు 3BHK ఫ్లాట్స్ Ready to occupy. ✆ 94408 63588.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

AM గ్రాండ్, Jkc నగర్ 2వ లైను, Gnt సౌత్ ఫేసింగ్ - 1230 sft 2BHK ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98852 33244.

HOUSE FOR SALE

Independent House for Sale at Guntur Jute Mill Area East Facing, Plot Area. 354. Sq.Yds, Builtup Area. 1060 Sq.Ft, Located at. 3-3-19, Jute Mill Area, Guntur-6, for More Details Contact: 9440052462

PLOT FOR SALE

గుంటూరు RTC బస్టాండు ఉత్తరం వైపు పాత రైల్వే క్యాబిన్ దక్షిణాన 948 చIIగ కొబ్బరి చెట్లున్న స్థలం అమ్మబడును. ✆ 89785 11498.

LEASE / RENT

ఏటుకూరు బైపాస్, Nh-5 గుంటూరు సమీపంలో సాయి శ్రీనివాస ట్రేడర్స్ ప్రక్కన 16000 sft కమర్షియల్ ఖాళీ స్థలము అద్దెకు/లీజుకు ఇవ్వబడును. ✆ 99590 85005.

TOLET

TOLET
గుంటూరు సిటీ నవభారత్‌నగర్ 4/2లోని మోనార్క్ అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ 3500 sft 5 B/R గల ఫ్లాట్ అన్ని వసతులతోపాటు 2 కార్లకు పార్కింగ్ సౌకర్యాలతో అద్దెకు కలదు : అద్దె 40 వేలు
70956 82299

SECONDS SALE

ACలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్, ఎయిర్ కూలర్, ఎలక్ట్రికల్, మోటార్స్, గ్రీజర్, ఐరన్ ఎలక్ట్రికల్ ఐటమ్స్, ఏ కండిషన్‌లో ఉన్న కొనబడును. ✆ 97040 78063, 90633 13224.

JOBS

Wanted Data Analysts, IT Trainees for SOFTINARE co. Qlf: Degree with Computers. Training will be given. Ph: 77994 20765, Not a Consultancy.

సువర్ణకుటీర్ డవలపర్స్ ప్రైII లి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ. జీతం: 7,000-22,000 (9/3 అరండల్‌పేట) 87123 77377, 83330 00222.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

గుంటూరు ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన రిసెప్షనిస్ట్, టెలీకాలర్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 94907 89174, 93980 65629.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ నందు 10 సంII అనుభవం కలిగినవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 81849 59999.

PIONEER Auto World GNT (P) Ltd మహేంద్ర కార్ షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సీనియర్ టెక్నీషియన్లు, టెక్నీషియన్లు, ఫ్లోర్ కంట్రోలర్ కావలెను. ఆసక్తి గల వారు నేరుగా H.R మేనేజర్ "లేదా" ఈమెయిల్‌కి Resume పంపగలరు. సంప్ర: NH-5, గుంటూరు రోడ్, త్రోవగుంట, ఒంగోలు. Cell: 9100025053. Email: onghr@pioneermahindra.net

గుంటూరులో కేర్‌టేకర్‌గా పనిచేయుటకు లేడీ కావలెను. వసతి కల్పించబడును. నర్సింగ్‌వారికి ప్రాధాన్యత. సంప్ర. ✆ 98851 98739.

శ్రీ మణికంఠ ఇండస్ట్రీస్‌లో కొరల్ డ్రా, DTP వర్క్‌లో అనుభవం గలవారు కావలెను. Sal: 10,000/- 86086 21520.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.



AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్ జామ లభించును. మా ప్రత్యేకత 2 సంII సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

Hyundai I10, 1.2 Magna (2009) For Sale, 47000km, Single User. Only Direct Purchaser Contact: 9440087461.

చంటి కార్స్ మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ★ మా వద్ద అన్ని రకముల కార్లు అమ్మబడును & కొనబడును. ★ బ్యాంక్/ ప్రైవేట్ ఫైనాన్స్ సౌకర్యం. మెట్రో దగ్గర మొఘల్‌రాజ్‌పురం, విజయవాడ ✆ 98664 47090, 98665 57090.

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

BUSINESS SERVICES

పాత భవనములు కూల్చబడును. బేల్‌దార్ పని, ప్లంబింగ్‌పని, టైల్స్‌పని కార్పెంటర్ వర్క్స్, పెయింటింగ్ పని ఇంటికి సంబంధించిన ఏ పనైననూ కాంట్రాక్టు తీసుకొని చేయించబడును. ✆ 94907 84089.

WANTED DEALERS / AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

ఖర్చు నుంచి అద్భుత ఆదాయం. FMCG బ్రాండెడ్ ప్రొడక్ట్స్ నిత్యవసర పశుపక్ష్యాదులకు ఎరువులు, దుస్తులు మరియు ఫుడ్ సప్లిమెంట్స్, అన్ని ఒకేచోట తగ్గింపు ధరలకు లభించును. ఏదికొన్నా ఆదాయం లభించును. వి. G.Y.రాజు. సంప్ర. ✆ 88867 45875.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

FOR SALE

Sale Offer 5 Systems DC Processor, 80GB Hard Disk, 2GB RAM, 7LCD Monitors, Big Computer Tables, Chairs, Printers, Lan Wire Etc Bulk Sale. ✆ 94409 86803.

గుంటూరులో ప్రముఖ Weight loss Centre అమ్మకంనకు కలదు. prime Locality మెయిన్‌రోడ్ 2000 sft ఫుల్లీఫర్నిష్డ్ విత్ మిషనరీ. ✆ 97035 77899.

గుంటూరు బ్రాడీపేట 4/12లో రన్నింగ్‌లో ఉన్న హోటల్ (క్యాంటిన్) అమ్మకానికి కలదు. ✆ 93466 99799.

గుంటూరు అమరావతిరోడ్ అన్నదాన సత్రం దగ్గర రన్నింగ్‌లో ఉన్న సెల్‌ఫోన్ షాపు అమ్మకానికి కలదు. ✆ 98857 23355, 70131 17676.

PACKERS & MOVERS

Chowdary Packers & Movers Local & Non Local, All over India. Cont: 24 hrs, 5/2 Chandramoulinagar, GNT, Ongole. ✆ 98858 68402, 90307 70999.

BUILDING & CONSTRUCTION

పాత బిల్డింగ్ పగలకొట్టబడును & పాత కలప దర్వాజాలు, కిటికీలు, రేకుల షెడ్‌లు, పాత ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 89771 11212, 89771 21212.

పాత బిల్డింగ్‌లు పగులకొట్టి కల్ప కొనబడును. ఫర్నీచర్, రేకులు దర్వాజాలు, కిటికీలు, పాత ఇనుము కొనబడును. Cont: 98495 03901, 99492 61705.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. ✆ 96424 58892.

త్రిపుర Leak-Lock వర్క్స్ L&T టెక్నీషియన్‌చే ఏపాక్సి మెటీరియల్స్ కెమికల్స్‌తో బాత్‌రూమ్ టైల్స్, గ్రానైట్స్ పగులగొట్టకుండా సెల్లార్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్‌క్రాక్స్, ఫ్లోరింగ్స్, వాటర్ లీకేజీలు చమ్మలు రాకుండా సివిల్ వర్క్స్ అన్నీ చేయబడును. ✆ 92933 33999.

గృహములోని బాత్‌రూమ్స్ పగల గొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

COMPUTER EDUCATION

కంప్యూటర్‌పై "speed"గా టైప్ చేయుట (డేటాఎంట్రీ) (ఇంగ్లీషు/తెలుగు) 15 రోజులలో నేర్పబడును. CHSL, CGL పరీక్షలకు Type Testలో ప్రత్యేక శిక్షణ. సంII జయలక్ష్మి టైప్ & కంప్యూటర్ ఇనిస్టిట్యూట్, మూడువంతెనల దగ్గర, డొంకరోడ్డు, మెయిన్‌రోడ్, గుంటూరు. సెల్‌నెం. ✆ 93941 11606.

EDUCATION

TUITIONS

ట్యూషన్స్ చెప్పబడును 6th నుంచి 10th వరకు మరియు ఇంటర్మీడియట్ మ్యాథ్స్ మాత్రమే. సీనియర్ Maths Lecturer శ్రీ చైతన్య కాలేజి, గుంటూరు. ✆ 82477 55940.

COACHING CENTRES

ఆర్మీ, AOC, Ammunition డిపోలో సివిల్ జాబ్స్, ఎయిర్ ఫోర్స్ నేవీ, ఆర్మీ, కోస్ట్ గార్డు, RPF సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు కోచింగ్ ఇవ్వబడును. హాస్టల్ వసతి కలదు. సర్దార్‌పటేల్ డిఫెన్స్ అకాడమి గిద్దలూరు, కర్నూలు, హైదరాబాద్. 9849763968, 9374029739.

HOME TUITIONS

For 1-10 (STATE/ CBSE/ ICSE), Inter, NEET, IIT-JEE, B.tech, Maths, Phy, Chem, Home tution Ph: 8801677508. welcome Tutor.

ఇంటికి వచ్చి ట్యూషన్ చెప్పబడును. 1st to 10th , ICSE, CBSE, State సిలబస్ నందు ఇంటర్, ఎంసెట్, IIT, CA, CPTలకు అన్ని సబ్జెక్టులకు చెప్పబడును. ✆ 99891 41565.

ప్రతిభ హోం ట్యూషన్స్ LKG to X (CBSE/ICSE/State), IIT Foundation, OLYMPIAD, NTSE. సంప్రII 98667 67809, 94901 70298.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FINANCIAL SERVICES

SHARES

Lowest Brokerage: 6000 per year Brokerage Plan in NSE/MCX. 10 days Trading class. Fortune Ramu. 720 720 4400.

HEALTH CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు:- గుంటూరు: TVL తెనాలి వెంకటేశ్వర్లు లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో.

ACUPUNCTURE

థైరాయిడ్, PCOD, కీళ్ళు, భుజం, నడుం నొప్పులకు ఆక్యుపంక్చర్ చికిత్స ట్రైనింగ్ ఇవ్వబడును. అమృత ఆక్యుపంక్చర్ 5/3 చంద్రమౌళినగర్, గుంటూరు 99128 92096.

HOMEOPATHY

అలర్జీ, ఆస్తమ, గ్యాస్, నడుమునొప్పి, కిడ్నీ స్టోన్స్, సెక్స్ అన్ని రకాల వ్యాధులకు చికిత్స డాII కొర్నెపాటి హరిబాబు, BR హోమియో హాస్పిటల్, నెహ్రూనగర్ 1వ లైను, గుంటూరు-1. 94412 70270.

మోకాళ్ళ నొప్పులు/సయాటికా నరం నొప్పి, మెడనరాల నొప్పులు, ఫిస్టులా, మొలలు, సోరియాసిస్ మొII అనువంశిక హోమియో వైద్యం. ✆ 94905 73613.

YOGA & MEDITATION

Himalaya Power Yoga VJA, HYD. Now in Guntur. Yoga is not a work out its work in cure Thyroid, Sugar, Obesity, Stress. Only for Ladies Mor 10-12 at your Resi. Appts., Colonies, Clubs. Cont: 94411 19909, 94402 76648.

HOME NEEDS

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

చెదపురుగు నివారణ 20 సంIIలు గ్యారంటీ సంప్రII యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్, ఇండియన్ టుబాకో అసోసియేషన్ ప్రక్కన G.T రోడ్, GNT. ✆ 90305 09880, 97059 81969, 77021 27789.

చెదపురుగులు, బొద్దింకలు నివారణ 20 సంIIలు గ్యారంటీ ప్రభుత్వ గుర్తింపు గల లాన్సర్ పెస్ట్ కంట్రోల్ సంప్ర. పట్నంబజారు, గుంటూరు. ✆ 98481 31213.

PAYING GUEST ACCOMODATION

బాయ్ స్టూడెంట్స్, ఉద్యోగులకు గుంటూరు లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో పేయింగ్ గెస్ట్‌గా ఉండే అవకాశం. ఫుడ్ & అకామిడేషన్. రూ. 3500/- సంప్ర. ✆ 86390 68053.

PEOPLE CARE

OLD AGE HOME

అనురాగ్ ఓల్డేజి హోమ్ & కేర్ సెంటర్ పట్టాభిపురం, గుంటూరు వృద్ధులను, మంచంపై ఉన్న వృద్ధులను చేర్చుకోబడును. వివరాలకు ✆ 90590 36856

ప్రశాంతమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో కూడిన రుచి, సుచి కలిగిన భోజనంతో పాటు, వైద్య సౌకర్యాలు గుంటూరులో అందుబాటులో గల ఓల్డేజ్ హోమ్ పరిమిత సభ్యులకే. ✆ 72878 34788.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవచేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా /అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

మంగళగిరి, హ్యాపీక్లబ్ వెనుక శాంతి హౌసింగ్ అమరావతి టౌన్‌షిప్ కాజ, చినకాకాని, మంగళగిరి చుట్టు ప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 70130 99693.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, కాకాని, కొత్త బైపాస్, కొప్పురావూరు, JKC రోడ్‌లో ప్లాట్లు అ/కొ సంII (జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత). Ph: 94927 70739.

రాజధాని పరిధిలో ప్లాట్లు కొనాలన్నా లేదా అమ్మాలన్నా వెంటనే సంప్రదించండి. స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర: 79891 65329, 99635 10534.

హైదరాబాద్ పటాన్ చెరువు ఇంద్రేశం, ఇస్నాపూర్, శంకరపల్లి ప్రాంతములో ప్లాట్స్ కొనబడును. ✆ 98856 88996, 99485 15397.

రాజధాని అమరావతి రాయపూడి, వెలగపూడి అతి దగ్గరలో గII7700/- ఇళ్ళు కట్టుకుంటే 23వేలు రెంటు వచ్చును. అపార్ట్‌మెంట్ 18లక్షలు. 70%లోన్ కలదు. ✆ 92464 70909.

EENADU THE WAY CLASSIFIEDS

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములనకు రైతులనుంచి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.చౌదరి. ✆ 84640 37777.

హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

FLAT FOR SALE

Guntur, Ala Hospital line, Sharadha Colony, 1670sft, Ground floor, Fully dunuped. Immediately Sale. Cont: 9494409777.

3BHK 1830 SFT 7 Yrs Old 2 Floor Full Cup Boards, Patur Road, near NH-5, Tadepally. Ph: 9848994447.

Premium 2, 3 BHK & Duplex Flats for Sale in Luxury Community Beside Happy Resorts. Opp: DGP Office, Mangalagiri. ✆ 97048 16666.

G.S.T Exempted Occupency Letter Ready to Occupy 2BHK Luxury Flats for Sale only Vegitarians Ram's Annam Raju Soliteire 6/15 Brodipet Guntur. ✆ 92472 94888 web:Ram'sGroup.in

2 BHK Flats 1145 Sq.ft Full Furniture Ready for Occupation at Inner Ring Road Guntur, Municipal Administrative Office back side by TNR Constructions. ✆ 98481 34857, 99661 24453.

Guntur Vaishnavi Orchids JKC College Road, Vijayapuri 1st lane 2B/R and 3B/R Deluxe Flats Ready for Occupency for Sale. ✆ 96189 54269

2 BHK (1225 SFT) S/F 3BHK (1600 SFT) N/F Luxury Flats for Sale only. 2 Flats Available Ready to Occupy Sarada's Stan Vishnunagar , 2nd lane, Saibaba Road. ✆ 90525 34444, 97044 44469.

నందివెలుగు రోడ్, గాంధీనగర్, సప్తగిరి హైట్స్ లగ్జరీ ఫ్లాట్స్ 2BHKD (1130 sft) కేవలం sft.2790/- మాత్రమే. రెడీ టూ ఆక్యుపై 90594 66285, 94406 81457.

JKC కాలేజి నుండి RTO ఆఫీసు రోడ్డు నందు 3BHK 100% వాస్తు ఫుల్ ఫిన్సిడ్ 4 Flats తూర్పు ఫేసింగ్ 1615 Sft Cont: 78426 06669, 87900 09509.

S.Ft. రూ. 2500/- మాత్రమే. శరవేగంగా నిర్మాణం జరుగుతున్న మంగళగిరి, NRI దగ్గర ఆశ్రిత ప్యారడైజ్ నందు 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 98480 82879.

రాజధానిలో చిన్నకాకాని హాయ్‌లాండ్ రోడ్ 4వే నందు అత్యంత అధునాతనముగా నిర్మించబడిన 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 98483 53146, 89197 92578.

గుంటూరు విద్యానగర్ 1st లైను 8వ అడ్డరోడ్ తులసి రెసిడెన్సీ నందు 1600 అడుగులు గల 3 బెడ్‌రూమ్స్ ఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. కార్ పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్ 24 గం॥ వాటర్ ఫుల్ ఫినిష్డ్ సంప్ర॥ 99519 09966, 90103 90303.

2 B/R ఫుల్ ఫర్నిష్డ్ విత్ కార్ పార్కింగ్ అన్ని వసతులతో కూడిన ఫ్లాట్ అమ్మబడును. SVNకాలనీ వెంకటేశ్వరస్వామిగుడి దగ్గర గుంటూరు. ✆ 99898 54646

గుంటూరు ముత్యాలరెడ్డినగర్ 8వ లైను A.R ప్లాజా ఫ్లాట్ నెం. 502, 5th floor, 1150 sq.ft, 2 బెడ్‌రూమ్ తూర్పు ఫేస్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి - 94408 39689.

గుంటూరు రాజేంద్రనగర్ 2వ లైను ప్రజ్ఞారాయల్ ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHKD లగ్జరియస్, పవర్ ఫుల్ వాస్తు 1650 sft 2 కార్ పార్కింగ్ సోలార్, 1.5 డైకిన్ A/cలు 4, కర్టైన్ రాడ్స్, గ్లాస్ ఫిట్టింగ్స్ in బాత్‌రూమ్స్ & కిచెన్. ✆ 73827 14181.

అమరావతి రోడ్ సినీస్క్వేర్ థియేటర్ వెనుక శ్రీరామ్ నగర్ 1st లైన్ వరలక్ష్మి రెసిడెన్సీ 2BHK Sft 1100 ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 94919 42233.

భవ్యమేనర్ అపార్ట్‌మెంట్ 6/15 బ్రాడీపేట నందు 2BHK ఫ్లాట్స్ (1100 Sft) 3 BHK ఫ్లాట్స్ (1500 Sft) 100% వాస్తు Ready to occupy. 92487 13999.

AT అగ్రహారం 14వ లైను ఎదురు శాంతి నగర్ 3వ లైనులో "సాయిస్నేహ రెసిడెన్సి"లో ఫ్లాట్ నెం: 503(1150 sft) 2BHK అన్ని వసతులతో అమ్మకమునకు కలదు 25L. ✆ 94940 20044.

అమరావతి రోడ్, అన్నపూర్ణనగర్ 5వ లైను రెండవ అడ్డరోడ్ లక్ష్మీ ఎవెన్యూ అపార్ట్‌మెంట్ 5వ ఫ్లోర్ ఫుల్ ఫర్నిష్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న పడమర ఫేసింగ్ 2BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. ✆ 88014 20099.

తెనాలి చెంచుపేట మార్కెట్ యార్డు ఎదురు రిలయన్స్ పెట్రోల్ బంక్ ప్రక్క వీధిలో సింధుప్రియ అపార్ట్‌మెంట్స్‌లో 1400 sft 2B/R ఫ్లాట్ అమ్మకం. ✆ 94402 63589.

శ్యామలానగర్ 3వ లైను శ్రీరామ్ రెసిడెన్సీ(op) బాలకుటీర్ plot నెం 207(N.E) corner plot అమ్మబడును. కార్ పార్కింగ్ సౌకర్యం. Ph: 94411 15506.

మంగళగిరి(మం), పెదవడ్లపూడి సాయిబాబా గుడి దగ్గర హరిప్రియ రెసిడెన్సీలో 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 94908 97755 & 94407 72776.

సాగర్ రెసిడెన్సీ నందు 2 B/R ఫ్లాట్స్ 1230 S.Ft, 3 B/R ఫ్లాట్స్ 1530 S.Ft కప్‌బోర్డ్స్, లైటింగ్స్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. ఉండవల్లి సెంటర్, మంగళగిరి రోడ్ ✆ 79959 44918.

గుంటూరు 7/3 చంద్రమౌళినగర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రక్కన స్వాతి అవెన్యూ 2వ ఫ్లోర్(201)లోని 3BHK (1875 చ॥గ) ఫుల్లీ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. Ph: 98491 78420.

వెంగళాయపాలెం కనకమహాలక్ష్మి టవర్స్ నియర్ విక్టోరియా కాలేజి 2BHK, sft 1079, ఫుల్ ఫినిషింగ్‌తో ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 93932 53919, 94407 51992.

గుంటూరు శ్రీనగర్ 5/1లో ఫ్లాట్స్ 2BHK Sft 930, 1000, ఫుల్ ఫినిషింగ్‌తో అమ్మకమునకు కలవు. 88865 50494, 89777 55796.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు అన్నపూర్ణనగర్ ప్రక్కన సాయినాథ్‌కాలనీ 1వలైనులో 100% వాస్తుతో, అన్ని టేకుడోర్లతో ఫుల్లీ ఫర్నిష్డ్ గల 1240 sft 2BHK తూర్పు ఫ్లాటు కలదు. సంప్ర. ✆ 90305 67835.

సాయివిల్లా అపార్ట్‌మెంట్ సాయిబాబా రోడ్, గుంటూరు వినూత్న కార్ మోటర్స్ ప్రక్క రోడ్‌లో F:102, తూర్పు ఫేస్ 1st ఫ్లోర్ 1100 sft అమ్మకం కలదు. ✆ 94406 38749, 79015 41588.

15 లక్షలకే 1 లేక 2 BHK ఫ్లాట్ విక్టోరియా ఫార్మసీ కాలేజి రోడ్‌లో వెంగళాయపాలెం సంప్ర॥ 70759 50718

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

GNT కలెక్టర్ ఆఫీస్‌రోడ్‌కి 3వ బిట్, మూడు బొమ్మల సెంటర్ వద్ద, 5 అ॥ రోడ్‌కి వెస్ట్‌ఫేస్‌తో 65 గ॥ స్థలంలోని రేకుల షెడ్ 26 ల॥కే. ✆ 96760 16839, 77028 19737.

మంగళగిరి మండలం నవులూరు గ్రామం విజయనగర్ కాలనీ R.So: 798-1 తూర్పు ఫేసింగ్ 253 చ॥గ॥ అమ్మకమునకు కలదు Ph: ✆ 86392 06402

Fully Furnished Duplex Luxury Flat at Amaravathi Main Road, Guntur 3300 Sft North/East Facing 4 Bed Room, Home Theater, Servent Quarter 2 Car Parking 99496 19190 93993 09489

SAI HOMES 3/2, Vidyanagar, Opp.Park 5 LUXURY FLATS SALE OPP.BIG BAZAAR LANE AVAILABLE ONLY IN GROUND FLOOR One Flat for Each Floor 2817 Sft 3 BHK Flat ✆ 91773 93969 VIJAYA SAI CONSTRUCTIONS

LUXURY FLAT FOR SALE

నెలకు ₹.18,000/- అద్దె వచ్చే ఫ్లాట్

మొత్తం 10 ఫ్లాట్స్‌లో కేవలం 4 మాత్రమే కలవు

✆ 81474 99638

HOUSE FOR SALE

275 Sq.y 6251 Sft 3 Storied Building E/F, 100% Vasthu in 3rd Lane Rajendra Nagar Guntur-6 (2 Car Parking) Contact: 8142806353

గుంటూరు నగరంలో సంగడిగుంట మెయిన్‌రోడ్డు కమర్షియల్ ఏరియాలో 40 గజముల నెలకు 9,000 అద్దె వచ్చు దక్షిణంఫేస్ 2 అంతస్థుల బిల్డింగ్ అమ్మబడును. 86860 81759.

గుంటూరు రాయపూడి మెయిన్‌రోడ్‌కి అతి దగ్గరలో 240 గజాల స్థలంలో ఉన్న 2 బెడ్‌రూమ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 90101 16933.

తెనాలి మండలం సంగంజాగర్లమూడిలో 110 చ॥గ॥లోని G+1 బిల్డింగ్ ఉత్తర ఫేస్‌ది అమ్మకానికి కలదు. ✆ 98661 15966, 93984 08459.

గుంటూరు సిటీలో Chakri అపార్ట్‌మెంట్, చంద్రమౌళినగర్ 6/2 3rd ఫ్లోర్, 3BHK ఫుల్ ఫినిష్డ్‌తో అమ్మకానికి కలదు. Cont: 96188 88686.

గుంటూరు ఓల్డ్ బ్యాంకు రోడ్డులో Prime ఏరియాలో ఉన్న 70 గజాల ఈస్ట్ ఫేస్ మొదటి అంతస్తు కలిగిన పాత బిల్డింగ్ అమ్మబడును. ✆ 98481 85545.

ఆర్–అగ్రహారం ఐరన్ పోల్స్ బిల్డింగ్ దగ్గర డోర్ నెం: 24-8-48 129 గజాల (మేడ) ఉత్తరం ఫేసింగ్ గలది అమ్మబడును. ✆ 98497 89006, 98661 10006.

గుంటూరు బ్రాడీపేట 2/9 నందు డోర్‌నెం. 5-10-12 ఇంటిలో సగభాగము అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి. ✆ 94901 87878

విజయవాడ అమరావతి దగ్గరలో 25 లక్షలకే 133 చ॥గ॥లలో 2 B/R ఇండివిడ్యువల్ హౌసెస్ & ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు. చ॥గ॥ 8,500/- లేఅవుట్‌తో. ✆ 98480 73387.

LAND FOR SALE

అద్దంకి నుండి 20 Km దర్శి రోడ్డులో 10 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Contact Cell: 91777 54148.

గుంటూరు కూరగాయల మార్కెట్ నుండి 7 KM పొత్తూరు NH5 ఈనాడు ఎదురుగా 7.5 సెంట్లు (360 చ.గ.) నాయుడు పేటలో 3.5 సెంట్లు (169 చ.గ.) భూమి అమ్మకం. ✆ 95504 98827.

గుంటూరు లాల్‌పురం రోడ్ హైవేకి ఆనుకొని 150 చ॥గ॥ గజం 10,500/- తూర్పు ఫేసింగ్‌గల ఖాళీ స్థలం అమ్మకం కలదు. నో బ్రోకర్స్. ✆ 94900 94171, 86601 50802.

నూతనరాజధాని 29 గ్రామాలలో పూలింగ్ Lands/ Plots కొనబడును. అమ్మబడును. విజయవాడ/ గుంటూరు/ మంగళగిరిలో Dev. Sites & Dev Lands Avl & Required. ✆ 9849001795

గుంటూరు సిటీ గోరంట్ల తూర్పు బజారులోని శివాలయం ప్రక్కన 192 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ గల ఖాళీ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 98663 34809, 91773 77803.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

అన్నిరకాల ల్యాండ్స్ & ప్రోపర్టీస్ అవసరాలకు ఒకే కన్సల్టెన్సీ వేదిక. (Lands upto 100's in Acres, Properties upto 100's in Crores) A.P. & Hyd. @ 9063399660/1.

కమర్షియల్ చెన్నై - కలకత్తా పోర్ట్స్ కనెక్టింగ్ భారతమాల NH-216 MTM-CPL రోడ్ లంకపల్లి N/E ఫేసింగ్ 3 ఎ. 24 సెంట్లు అమ్మకం. ✆ 93462 27949.

PLOT FOR SALE

230 Sq.Yards N/F Plot 37x56 Rs.26000/- ID Hospital Back Side Amaravathi Road Guntur 9160088814.

బుద్ధుడి విగ్రహం వెనుక (పటమట) గాంధీబొమ్మ రోడ్డు ధరణికోట - అమరావతి గుంటూరు జిల్లా తూర్పు, ఉత్తరం సిమెంటు రోడ్డు 6 సెంట్లు స్థలం అమ్మకం. ✆ 94405 77020.

గుంటూరు కార్పోరేషన్ పరిధిలోని గోరంట్ల నందు అమరావతి రోడ్డు దగ్గరగా అపార్ట్‌మెంట్స్‌కు ఆనుకొని ఉత్తరం ఫేసింగ్ గల 206 చ॥గ॥ ప్లాట్లు 900 చ॥గ॥ మొత్తంగా గాని/ విడివిడిగా గాని/అమ్మకం-డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. Cont: 81423 55107.

తెనాలిలోని పినపాడు బ్రాహ్మణ బజారులో గల 109 గజముల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 85009 52342, 73372 27795.

నరసరావుపేట, చిన్నతురకపాలెం గ్రా॥ వెంచర్ చుట్టూ ప్రహరీగోడ, తారురోడ్లు, కరెంటు, ఇల్లు నిర్మాణం జరుగుతున్న వెంచర్‌లో 150 గజాల స్థలాలు అమ్మకమునకు కలవు. 98856 88996.

గుంటూరు–తెనాలి విజ్ఞాన్ లారా ప్రక్కన E/W రోడ్ 100X82, బిల్డింగ్ మధ్య ల్యాండ్ కన్వర్షన్, కరెంట్ సౌకర్యాలతో 1000 గ॥ స్థలం ఏకంగా / విడిగా అమ్మకానికి కలదు. 99662 13466.

AP రాజధాని బౌద్ధ గురువు దలైలామా పర్యాటక కేంద్రం ప్రక్కన CRDA అప్రూవ్డ్ ప్లాట్లు ఇళ్ళ మధ్యలో కేవలం గ॥ 9000/- స్పా॥రి. 96521 94014, 98481 31428.

Gnt-Vja రోడ్ మంగళగిరిలో సెక్రటరేట్‌కు 8 K.M వచ్చు 10 సం॥ల వాయిదాలలో (బ్యాంక్) 3-4 సెంట్లు CRDA ఫ్లాట్స్ & విల్లాస్ కలవు. 96521 94014, 98481 31428.

500 గ॥ ప్లాటు అమ్మబడును. AP రాజధాని దగ్గర గుంటూరు - అమరావతి హైవే ప్రక్కన వంద అడుగుల రోడ్డు ఫేసింగ్. ✆ 94915 86009.

విజయవాడ నిడమానూరు భారతీ ఎయిర్‌టెల్‌కు దగ్గరలో 158 చ॥గ॥లు ప॥ఫే ఆకర్షణీయమైన రేటుతో నిర్మాణమునకు సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93966 35688.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

గుంటూరు పొన్నూరురోడ్డు ఆంధ్రముస్లీం కాలేజి ప్రక్కన 253 చ॥గ॥ ఖాళీస్థలం ఉత్తరం పడమర ఫేసింగ్ గల ప్లాట్ అమ్మకం కలదు. ✆ 80088 52089, 94942 81268.

గుంటూరు కాకాని, నంబూరు, కొప్పు రావూరు, గోరంట్ల, నల్లపాడు, వెంగళాయ పాలెం, తెనాలి, hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కొనబడును. A1 రియల్ ఎస్టేట్, Regd 188/05. ✆ 88858 85544

గుంటూరు విజయవాడ హైవేకి దగ్గరలో సాఫ్ట్‌వేర్ జోన్‌కి ఆనుకొని CRDA అప్రూవల్‌తో SRM, VIT 220 అ॥ల రోడ్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ 70% బ్యాంక్‌లోన్‌తో స్పా.రి॥ 96422 90414.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లో, బ్రాడీపేట 14వ అడ్డరోడ్డులో, పలకలూరు రోడ్డులో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్రదించగలరు. 96032 70738.

పలకలూరు రోడ్‌లో ఉత్తరం మెయిన్‌రోడ్డు ఫేసింగ్ నందు 500 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. చ॥గ॥ 50,000/- లు JLE సినిమా హాలుకు వెళ్ళుటకు దారి, విజ్ఞాన్ కాలేజికి దగ్గర. (నో బ్రోకర్స్). గుంటూరు. 91829 51400.

SY-2500/- 18వాయిదాలలో కోటప్పకొండకి చేరువలో అమరావతి-అనంతపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేకి 3 కి॥మీ దగ్గరలో DTCP క్లియర్ టైటిల్ 99660 72005, 76800 82604.

గుంటూరు సిటీ నందు పొన్నూరురోడ్ శ్రీచైతన్య ఠాగూర్ జూనియర్ కాలేజ్ ఎదురు మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 1016 చదరపు గజముల కమర్షియల్ స్థలము షాపింగ్ కాంప్లెక్స్‌లకు, మోటర్ షోరూమ్‌లకు, ఇతర కమర్షియల్‌కు అనువైన స్థలము చుట్టూ 8 అడుగులు కాంపౌండ్‌వాల్, డస్ట్‌పుల్లింగ్ చేసిన 2 కల్వర్ట్స్, 2 పెద్ద గేట్లతో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలము అమ్మకమునకు కలదు. ✆ 93941 02664, 95732 68961.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. రవి 9347454990/ 9849454990

గుంటూరు అమరావతి రోడ్ ID హాస్పటల్ వెనుక 2వ లైను 251 గ॥ 40X57 కొలతలు ఇళ్ళ మధ్యలో గల స్థలం తూర్పు ఫేస్ అమ్మకం కలదు. గ॥ 36,000/- నో బ్రోకర్స్. ✆ 92900 00303.

ఎలక్ట్రానిక్ సిటీని క్యాపిటల్ 250 అ॥ల ఇన్నర్ రింగ్ రోడ్‌ని ఆనుకొని LP No: 36/2017 గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్. బ్యాంక్ లోన్ స్పా॥రి. ✆ 94914 75797.

తెనాలి చెంచుపేట కవిరాజనగర్‌లో 170 చ॥గ॥ ఉత్తరం, పడమర కార్నర్ బిట్ స్థలం అమ్మబడును. ✆ 98491 82327.

సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అభివృద్ధి చెందుతున్న మంగళగిరి దగ్గర CRDA LPNO: 3/2017 తో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లలో ప్లాట్స్ & విల్లాస్ 60% లోన్‌తో స్పా.రి కలవు. ✆ 99082 27609.

చిలకలూరిపేట హైవే రోడ్ ఈనాడు ఆఫీస్ ప్రక్కన 600 గ॥ నార్త్-వెస్ట్ కార్నర్, 200 గ॥ ఈస్ట్‌ఫేస్ లింగాయపాలెం గ్రా॥ దగ్గర, 364 గ॥ ఈస్ట్ ఫేస్ చిన్న కొండ్రుపాడు గ్రా॥ దగ్గర నో బ్రోకర్స్. ✆ 94411 80614, 98669 92315.

ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్డు గెస్ట్‌హౌస్‌కు అతిసమీపంలో మెయిన్ రోడ్డుకి 7వ ప్లాటు ఖాళీ స్థలం 130 చ॥గ అమ్మబడును. గజము కేవలం రూ 12000/- మాత్రమే నో బ్రోకర్స్. సంప్ర: 9866769901

తాడికొండ అడ్డరోడ్ నుండి రావెల వెళ్ళు 100 అ॥ తారురోడ్‌ను ఆనుకొని CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ రూ. 6500/- మాత్రమే. ఈ రోజు ప్లాట్ బుక్‌చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. (ఈ ఆఫర్ ఒక్కరోజు మాత్రమే). ✆ 91103 41418.


SHOP FOR SALE

గుంటూరు, లాలాపేట, నూకలమ్మ గుడి ఎదురు 269 గ॥లలో షాపు మరియు గోడౌన్స్ అమ్మకానికి కలదు. ✆ 90301 62761, 94944 80185.

గుంటూరు ఓల్డ్ క్లబ్ మెయిన్ రోడ్డు నందు (హాస్పిటల్ రోడ్డు) నార్త్, ఈస్ట్ కార్నర్ కమర్షియల్ షాప్స్ గల ఓల్డ్ బిల్డింగ్ (126 గజాలు) అమ్మబడును. ✆ 99495 34444.

WANTED

Sports Academy నిమిత్తము పలకలూరు రోడ్డు, రింగురోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములో 4ఎకరములు లీజుకు కావలెను. ✆ 91007 71634, 99485 25695.



House for Rent at Nagarampalem Guntur Rent: Rs. 5000/- 3 Rooms Contact: 73821 18999.

4/12 Brodiepet INDP.House 1000 SFT. 6 Rooms Attached Wash Rooms Car Park Govt/ PSU Veg Emp Families ✆ 9491044465/ 9346958137

Three Bedroom Independent House for rent at Devapuram 2nd Lane, Guntur. Contact: 92464 89397.

2BHK, East Face for Rent at Nagarampalem, Opp Old Khanna House, Job & family Holders Only. 9582484708

Guntur Brundavan Gardens 6th line 3 BHK Independent House with Car Parking Facility (Balaji Street). ✆ 98480 61916.

Flat-201, Pallavi Heights 3-Bed Room N/E Corner Vijayapuri, J.K.C Road, Guntur. Cell: 94904 67400.

Guntur Syamala Nagar 7th lane 3BHK Individual House Ground Floor Rent 12500/-. ✆ 88853 81415.

గుంటూరు JKC కాలేజ్ రోడ్ జయంతి నగర్ 2వ లైను 2BHK ఇండిపెండెంట్ హౌస్ కార్ పార్కింగ్‌తో ఫ్యామిలీకి, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94400 82986.

గుంటూరు H.B.కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో 4గదుల రేకుల షెడ్‌గల 200 చ॥గ॥ (56x32) అన్ని కమర్షియల్ పర్పస్‌లకు గోడౌన్‌లకు అద్దెకు కలదు. ✆ 90598 25871.

అరండల్‌పేట 12వలైను 2వఅడ్డరోడ్ కార్నర్‌బిట్ 2 గదుల పోర్షన్, బాత్‌రూం, కరెంట్ సపరేట్ ఫ్యామిలీస్, షాపులకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 89854 30115.

గుంటూరు పొన్నూరురోడ్ పంచవటి అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ F.N.G1 7TH Blockలో 2BHK ఫుల్ వెంటిలేటెడ్, కబోర్డ్స్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు. ✆ 90320 50859, 99638 83786.

వినుకొండ టౌన్ బస్టాండ్ దగ్గరో హాస్పిటల్స్‌కు, బ్యాంకులకు, షాపింగ్ మాల్‌కు ఆఫీసులకు 7000 చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. Ph: 94939 23900, 70132 02233.

గుంటూరు–అమరావతి రోడ్ HDFC బ్యాంక్ దగ్గర తూర్పు ఫేసింగ్ (1BHK) మొదటి అంతస్థు అన్ని వసతులు గల ఇల్లు అద్దెకు కలదు. ఎంప్లాయిస్‌లకు ప్రాధాన్యత. ✆ 92980 55389.

విద్యానగర్ 3/8లైన్ నేతాజిరోడ్ ఇండిపెండెంట్ హౌస్ 3BHK అద్దెకు ఇవ్వబడును. ✆ 94916 69641.

పట్టాభిపురం మెయిన్‌రోడ్ ఆంధ్రాబ్యాంక్ కాంచనటవర్స్ మధ్య సందులో NCC ఆఫీసు ఎదురుగా 3 బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. ✆ 92464 86840.

గుంటూరు విద్యానగర్ 3/1 దీపికా నిలయం డోర్‌నెం. 4-5-27/6 ఇండిపెండెంట్ హౌస్ అప్‌స్టేర్ డబుల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. అన్ని వసతులు కలవు. ✆ 94410 77420.

బృందావన్‌గార్డెన్స్ 4వలైన్ మెయిన్‌రోడ్ 1st ఫ్లోర్ రిథమ్ ప్రక్కన 300 చ॥అ॥ల హాల్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్. ✆ 98662 34686.

బాలాజీనగర్ 2వలైను కొరిటిపాడు దగ్గర 2BHK ఇండివిద్యూవల్ హౌస్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ఫ్యామిలీస్‌కి మాత్రమే. అద్దె. 9000/-. ✆ 99499 30241.

తెనాలి, నాజర్‌పేట నూతనంగా నిర్మించిన 2 B/R-2, 1 B/R-1 ఫుల్లీ ఫర్నిష్డ్ రెసిడెన్షియల్/ ఆఫీసులకు పార్కింగ్‌తో అద్దెకు/ లీజుకు. ✆ 83328 67089.

గుంటూరు వికాస్‌నగర్ 1/1 లైన్‌లో డోనెం: 4-19-135/6 2BHK ఇండిపెండెంట్ గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. ✆ 90320 62015.

కొరిటిపాడు గాంధీ బొమ్మ దగ్గరలో రామన్నపేట 1/2 లైనులో H.No: 4-3-83 3గదుల ఫ్యామిలీ పోర్షన్ 24 గ॥ నీటి సౌకర్యంతో రూ॥ 7500/-కు అద్దెకు కలదు. ✆ 77939 18666.

బాయ్స్/గర్ల్స్ రూమ్స్ 1 BHK, 2BHK, 3BHK, ఆఫీసులు, ఇండిపెండెంట్ హౌస్, డూప్లెక్స్ రన్నింగ్ లేడీస్ హాస్టల్స్, షోరూమ్స్, సుగుణ రెంటల్స్, రియల్ ఎస్టేట్స్. సంప్ర. ✆ 90520 83555.

శ్రీ వెంకట సుబ్బమ్మ నిలయం, అశోక్ నగర్ 4/5, Gnt. 1వ ఫ్లోర్ పోర్షన్ 2BHK, 2వ ఫ్లోర్‌లో లేడీ స్టూడెంట్స్‌కు 2 రూమ్స్ అద్దెకు కలదు. ✆ 80087 66779, 99515 35712.

మహాత్మగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డులో ఇన్నర్ స్కేర్ హోటల్ ప్రక్కన 3&4 అంతస్తులు బిల్డింగ్ (ఒకొక్కటి 2000sft) ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98482 52473.

గుంటూరు రాజేంద్రనగర్ 1వ లైనులో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అన్ని వసతులతో ఫ్యామిలీకి/ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 96663 68706.

TO BE CONTINUED ON PAGE 12

ప్రభుత్వ శాఖలు ఈ ఏడాది సాంకేతిక బాటలో పయనించినా వాటి ఫలాలు పూర్తిస్థాయిలో అందిపుచ్చుకోలేక పోయాయి. ఈ క్రమంలో మరిన్ని అడుగులు పడాల్సి ఉంది. అధికారులు మరింత శ్రద్ధ కనబరిస్తే ఆయా విభాగాలు పురోభివృద్ధిలో పయనిస్తాయి. కిందిస్థాయిలో వాటి ఫలాలు సక్రమంగా అందుతాయి.

కలిసిరాని వ్యవసాయం

వ్యవసాయ జిల్లా అయిన గుంటూరులో ఈ ఏడాది సాగు సంతృప్తికరంగా లేదు. పట్టిసీమ నీరిచ్చి ప్రభుత్వం కృష్ణా డెల్టాను ఆదుకున్నా చివర్లో దోమపోటు ఆశించి వరి పంట దిగుబడులను దెబ్బతీసింది.



ఈ ఏడాది 1.84లక్షల హెక్టార్లలో అత్యధిక భాగం డెల్టాలోనే సాగు అయింది. నిరుడు ఎకరానికి 45బస్తాలు దిగుబడి రాగా ఈ ఏడాది 25 నుంచి 35 బస్తాలకు మించి వచ్చే పరిస్థితి లేదని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. సాగర్ ఆయకట్టులో మాగాణికి నీరు ఇవ్వకపోవడంతో ప్రత్యామ్నాయంగా మెట్ట పంటలు సాగు చేశారు. బోర్లు, బావులు, చెరువుల కింద కేవలం 20వేల హెక్టార్లలో వరి సాగు చేశారు. పల్నాడ్, గుంటూరు ప్రాంతంలో సాగు చేసిన పత్తికి మొదట్లో వానలు ఎక్కువ కావడం తర్వాత గులాబీరంగు పురుగు తాకిడి పెరిగి దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఎకరానికి సగటున 6నుంచి10 క్వింటాళ్లు మించి వచ్చే పరిస్థితి లేదు.

పెరిగిన రాయితీలు

రైతులకు గతం కన్నా ప్రభుత్వం రాయితీ శాతం పెంచింది. జింక్, జిప్సంతో పాటు సూక్ష్మపోషక ఎరువులు నూరు శాతం రాయితీపై పంపిణీ చేశారు. పచ్చిరొట్ట విత్తనాలకు 50నుంచి 75శాతం రాయితీ పెంచారు. రైతు రథం పేరుతో జిల్లాలో 1300 మందికి ట్రాక్టర్లు మంజూరు చేశారు. ఒక్కొక్కరికి రూ.1.50లక్షలు రాయితీ విడుదల చేశారు. బ్లాక్ మార్కెట్‌ను నిరోధించేందుకు ఎరువుల విక్రయాలకు ఈపాస్ యంత్రాలను ప్రవేశపెట్టారు. దుగ్గిరాల, కొల్లిపొర మండలాల్లో ప్రయోగాత్మకంగా యుబ్రైజేషన్ పేరుతో కొత్త యాప్ ప్రవేశపెట్టారు. రైతులు తమ వద్ద ఉన్న వ్యవసాయ పరికరాలను అందులో నమోదు చేయించి బాడుగకు ఇవ్వడం, తీసుకోవడం జరుగుతుంది. పారదర్శకత కోసం ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల రాయితీలను బయోమెట్రిక్ ద్వారానే పంపిణీ చేస్తున్నారు.


రైతు రథం

భారీగా ఇళ్లు మంజూరు



ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా జిల్లాకు 55900 ఇళ్లు మంజూరయ్యాయి. గత మూడు సంవత్సరాల కోటా ఒకే సారి విడుదల చేయడంతో లబ్ధిదారుల ఎంపిక ఆలస్యం అవుతుంది. వీటితో పాటు 2014 తర్వాత మంజూరు ఉత్తర్వులు లేకుండా మొదలు పెట్టిన పేదలకు ప్రభుత్వం ఆసరగా నిలిచి వారికి ఇళ్లు మంజూరయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కొత్తగా మంజూరైన ఇళ్లలో జన్మభూమి కార్యక్రమం తర్వాత జనవరి నెలలో 20వేల ఇళ్లలో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో గుంటూరుతో పాటు 10 పురపాలక సంఘాలలో అపార్ట్‌మెంటు తరహాలో ఇళ్లు నిర్మిస్తున్నారు. అందరికీ ఇళ్లు పథకం కింద రెండు విడతలుగా 41920 ఇళ్లు మంజూరయ్యాయి. తొలి విడతలో మంజూరైన గుంటూరు, చిలకలూరిపేట, మంగళగిరి, నరసరావుపేట, పొన్నూరు, తెనాలి, సత్తెనపల్లిలో నిర్మాణ పనులు మొదలు పెట్టారు.

మెరుగవ్వాలి.. మెరవాలి

అవలోకనం 2017

న్యూస్‌టుడే, వినుకొండ, నరసరావుపేట పట్టణం

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఈ ఏడాది జిల్లా మెరుగైన స్థానంలో నిలిచింది. అన్ని శాఖల్లో బయోమెట్రిక్ పటిష్ఠం చేయడంతో ఉద్యోగుల హాజరుశాతం పెరిగింది. పేదలకు పక్కా గృహాలు, పట్టణ ప్రజలకు తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. పోలీస్‌శాఖ సాంకేతిక బాట పట్టగా వైద్యంలో పెద్దమార్పు లేదు. ప్రాథమిక విద్య ఉపాధ్యాయుల బదిలీలతో సరిపెట్టుకోగా జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించాలని కలెక్టర్ శశిధర్ పట్టుదలతో ఉన్నారు. కాలం కలసి రాక వ్యవసాయం ఆటుపోట్లకు గురైంది. దోమపోటుతో వరిపంట దిగుబడులు తగ్గడంతో రైతన్నను నీరసం ఆవరించింది. 2017లో పాలనలో మోదం సాగులో ఖేదం మిగిల్చింది.

పోలీసు శాఖ సాంకేతిక బాట

పోలీస్‌శాఖ నేరాలను అదుపు చేసేందుకు సాంకేతికతను వినియోగిస్తోంది. ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులంతా ఊరు వెళ్లే సమయంలో పోలీసులకు ముందస్తు సమాచారం అందిస్తే ఎలాంటి దొంగతనాలు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారు. చోరీల నివారణకు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) అందుబాటులోకి తెచ్చారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ పట్టణాల్లో ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉంది. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంతో మూడు పట్టణాల్లో దొంగతనాలు తగ్గాయి. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయనున్నారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. దొంగతనాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు నూతన పరిజ్ఞానం ఉపయోగపడనుంది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు త్వరలో మూడు పట్టణాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ నాగేశ్వరరావు చెప్పారు. ఊర్లకు వెళ్లే ఇంటి యజమానులు యాప్ ద్వారా సమాచారం పంపిస్తే సిబ్బంది వచ్చి కెమెరాలు బిగించి వెళతారు. అపరిచితులు ఇంట్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం చేరుతుంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 70 వేల మంది తమ పేర్లు ఇందులో నమోదు చేసుకున్నారు.



సాంకేతికత అందిపుచ్చుకుంటేనే పురోగమనం

2017లో పలుశాఖల్లో పరిస్థితి ఇలా..

మార్పులేని వైద్యశాఖ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజనా పథకం అమలులో వెనుకబడి ఉంది. ఈ ఏడాది జనవరిలో ప్రారంభించినప్పటికీ గర్భిణుల పేర్లు నమోదు చేయలేదు. ఆఖరిలో హడావుడి చేస్తున్నారు. ఈ పథకం కింద ప్రతి గర్భిణికి రూ.5వేలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ ఏడాది ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్యకేంద్రాలు జిల్లాలో 21 ప్రారంభించారు. గతంలో స్వచ్ఛంధ సంస్థలు నిర్వహిస్తున్న వాటిని ఈ ఏడాది అపోలో ఆసుపత్రి యాజమాన్యానికి అప్పగించారు. ప్రధానమంత్రి మాతృసురక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 9,10 తేదీల్లో ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ జోక్యంతో ఆసుపత్రులలో బయోమెట్రిక్ హాజరు సక్రమంగా అమలవుతోంది. ఈ సంవత్సరం ఆశాఖ ఉద్యోగి పొన్నూరు ఆసుపత్రిలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంటు రవి ఆత్మహత్య సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. పదోన్నతి ఇవ్వకుండా కొందరు ఉద్యోగులు వేధిస్తున్నారంటూ సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి వాట్సాప్‌లో పోస్టు చేయడంతో ఇందుకు బాధ్యులైన నలుగుర్ని సస్పెండ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం వైద్య ఆరోగ్యశాఖకు మాయని మచ్చగా మిగిలింది.



పురపాలక సంఘాలలో చెత్తశుద్ధి



జిల్లాలో బాపట్ల, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ పురపాలక సంఘాల్లో డంపింగ్ యార్డుల నిర్వహణ బాధ్యత ఈఏడాది మహేంద్ర కంపెనీ టెండర్ ద్వారా దక్కించుకుంది. త్వరలో వాటిని స్వాధీనం చేసుకుని శాస్త్రీయ పద్ధతిలో తడి, పొడి చెత్తలను వేరు చేసి ఎరువు తయారు చేస్తారు. కాలుష్య రహితంగా నిర్వహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. గుంటూరుతో పాటు చుట్టుపక్కల 80కి.మీ. దూరంలో ఉన్న పట్టణాల నుంచి చెత్తను యనమదల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్తు ప్లాంట్‌కు చేరవేస్తారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న మాచర్ల, వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాల తాగునీటి పథకాల నిర్మాణానికి ఆసియా పెట్టుబడి, మౌలిక సదుపాయాల బ్యాంక్ రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. ఇది శుభపరిణామం. ఈ ఏడాది మొదట్లో ఎమ్మెల్సీ ఎన్నికలతో అన్ని జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు సుమారు రూ.300కోట్లు గుంటూరు జిల్లాకు విడుదలయ్యాయి. వాటిని కొందరు వినియోగించుకోగలిగారు.

అంగన్‌వాడీ భవనాలు 664 నిర్మాణం

రక్తహీనతపై యుద్ధం పేరుతో ఈ ఏడాది జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ఒక కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఇంటింటికి తిరిగి రక్తహీనతతో ఉన్న పిల్లలు, తల్లులను గుర్తించి వారికి వివిధ పథకాల కింద ఆహారం, కాల్షియం, ఐరన్ బిళ్లలు అందజేస్తున్నారు. జిల్లాలో కొత్తగా 664 అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయి. ఇందులో కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.



ఓడీఎఫ్ కోసం పట్టు



జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా(ఓడీఎఫ్) ప్రకటించాలని కలెక్టర్ కోన శశిధర్ పట్టుదలతో ఉన్నారు. ఈ ఏడాది 164521 మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించి డిసెంబర్ ఆఖరుకు 78శాతం పూర్తి చేయగలిగారు. ప్రభుత్వం నిర్దేశించినట్లు మార్చి ఆఖరుకు వంద శాతం పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఒక డివిజనల్ స్థాయి అధికారిని నియమించారు. వీటితో పాటు శుద్ధజలం అందుబాటులో లేని ప్రాంతాలకు కుప్పం తరహా క్లస్టర్‌బేస్డ్ ఆర్వోప్లాంట్లు మంజూరయ్యాయి. వినుకొండకు మూడు, రాజధాని ప్రాంతంలో తుళ్లూరులో రెండు, పొన్నూరు, చిలకలూరిపేట, బాపట్ల నియోజకవర్గాలలో ఒక్కొక్కటి వంతు మొత్తం రూ.24 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 2.50లక్షల మందికి ప్రయోజనం లభిస్తుంది.

విద్యాశాఖలో బయోమెట్రిక్ అమలు

పాఠశాల ఉపాధ్యాయల హాజరుకు ఈఏడాది జులై 1 నుంచి బయోమెట్రిక్ యంత్రాల వినియోగం తప్పనిసరి చేశారు. జిల్లాలో 85 శాతం యంత్రాలు పనిచేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆనందలహరి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆట పాటల ద్వారా పాఠ్యాంశాలు బోధించాలన్నది పథకం ఉద్దేశం. అయితే ఇప్పటి వరకు వస్తు బోధనా సామగ్రి అందకపోవడంతో కార్యక్రమం అమలు కావడంలేదు. ఆగస్టు నెలలో ఉపాధ్యాయుల బదీలల ప్రక్రియ జరిగింది. జడ్పీ హైస్కూల్స్‌లో డిజిటల్ తరగతులు దాతల సహాయంతో ఏర్పాటు చేస్తున్నారు. ఉన్నత విద్యకు రూసా నిధులు ఉపకరిస్తున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సమాంతర క్లాసులు(వర్చువల్) ప్రారంభించారు. స్వయం ఉపాధి పొందేలా డిగ్రీలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టారు. జిల్లాలో గుంటూరు మహిళా కళాశాలలో మొదటగా ఈ కోర్సులు ప్రవేశపెట్టారు.




ప్రతిభ

2017 క్రీడలు

15 జులై

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).



29 అక్టోబరు

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.



పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం *(204)* నమోదు చేశాడు. తద్వారా వరుసగా *4* టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్టాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్టాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. *12* ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.) He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.



జిన్నాటవర్ సెంటర్ రాజాగారి తోట 1వ లైను 3వ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్, మార్బుల్ ఫ్లోరింగ్ ఎటాచ్డ్ బాత్‌రూమ్‌తో గల ఇల్లు అద్దెకు కలదు. ✆ 94903 43322, 99519 46691.

శ్యామలానగర్ 4వ లైనులో డబుల్‌బెడ్‌రూమ్ కొత్తగా కట్టిన ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా అద్దెకు కలదు. సంప్ర. ✆ 94903 43322, 99519 46691.

గుంటూరు పట్టాభిపురం 1వలైను కారుమూరి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 98484 54488.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు మెయిన్‌రోడ్ ప్రక్కన 11000 చ॥అ॥ల 4 అంతస్థుల బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. (పార్కింగ్ సదుపాయం). ✆ 95021 31313.

గుంటూరు గోరంట్ల నందు 2BHK ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సరస్వతి విద్యాలయంరోడ్ శ్రీచక్రనివాస్ అపార్ట్‌మెంట్, ఈస్ట్ ఫేసింగ్. ✆ 94400 58661.

COMMERCIAL

ముత్యాలరెడ్డి నగర్ 2nd లైన్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2BHK 950 Sft Space for Office Rent Available ✆ 79970 73824.

A.T.అగ్రహారం 3వలైను మెయిన్‌రోడ్ రవినర్సింగ్ హోమ్ ఎదురు ఉన్న సాయిప్రియ మెడికల్ సెంటర్ పూర్తిగా ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ ఎక్విప్‌మెంట్‌తో సహా అద్దెకు ఇవ్వబడును. ✆ 98485 60376, 99518 15877.

అమరావతి రోడ్ బండ్లమూడి గార్డెన్స్ ప్రక్కన మసీద్ కాంప్లెక్స్‌లో 300 sft గల హాలు ఆఫీసులకు, షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 70956 82299.

గుంటూరు రాజేంద్రనగర్ 1 వ లైను pinewood అపార్ట్‌మెంట్ F/No 1B చ॥అ॥ 2150 అన్ని కమర్షియల్స్‌కు, ఆఫీసు/బ్యాంకులకు, క్లినిక్స్‌కు అద్దెకు కలదు. ✆ 96520 17171.

గుంటూరు RTC కాలనీ మెయిన్ రోడ్‌లో షిరిడి సాయిబాబా గుడి దగ్గర 200 గజాలు గల రేకుల గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 98488 67539.

2వ ఫ్లోర్, 1100 చ॥అ॥, 12/1, అరండల్‌పేట డోర్‌నెం.6-12-47, కార్పోరేట్ ఆఫీసులకుగాని, వ్యాపారసంస్థలకుగాని అద్దెకు ఇవ్వబడును. ✆ 98498 05596.

గోడౌన్ అద్దెకు కలదు (1500 అడుగులు) పెద్ద కన్యాకా పరమేశ్వరిగుడి దగ్గర ఏటూకూరు లాంచెస్టర్ రోడ్ ✆ 99593 18562/ 0863-2210450

బ్రాడీపేట 1/1లో 900 చ.అ. కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ఫుల్లీ ఫర్నిష్డ్ 20 లక్షల విలువ కలిగిన ఆఫీస్ ఫర్నీచర్‌తో. ✆ 79819 92896.

రేపల్లెలోని సోనోవిజన్ షోరూం ప్రక్కన గల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు, క్లినిక్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 81252 30604.


గుంటూరు 9/1 అరండల్‌పేట మండపాటి మాన్షన్ 1వ ఫ్లోర్‌లో 500 చ॥అ॥లు ఆఫీసులకు, వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 94412 44650.

సత్తెనపల్లి స్టేషన్ రోడ్‌లో మట్టా కళ్యాణమండపం ప్రక్కన 700X3 SFT 3స్టేర్ బిల్డింగ్ ఆఫీసులకు షోరూమ్‌లకు అద్దెకు ఇవ్వబడును. Ph: 90352 00325, 97046 55145.

బృందావన్‌గార్డెన్స్ సమీపంలో 7/1 చంద్రమౌళినగర్ నందు సెలూన్ /టైలర్/ బ్యూటీపార్లర్/కిరాణా స్టోర్స్‌కి అనుకూలమైన షాప్స్ అద్దెకు కలదు. ✆ 98852 46300, 93978 73519.

చేబ్రోలు సమీపంలో క్రొత్తగా నిర్మించిన 9000 sft ఫ్యాక్టరీలు/ గోడౌన్స్‌కు అందుబాటులో అద్దెకు అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. ✆ 98852 46300, 93978 73519.

సూర్యదేవరపేట కమ్మశేషయ్యగ్రౌండ్ గురవయ్య మిల్లు ఎదురు నార్త్- ఈస్ట్ రోడ్డుగల 1500 మరియు 1000 అడుగుల (15 అడుగుల ఎత్తు) గోడౌన్స్ అద్దెకు ఇవ్వబడును. Ph. 93462 29944.



Great Chance for Soft Ware Professionals to aply for H1 Visa for USA-2018. Contact. 73372 73357, 94942 81268. Guntur.

Wanted English Fluent Lady Teachers only(Full Time) from Kindergarten to High School at our Branches in Old Guntur. ✆ 98662 21022.

Wanted DTP Operator Exp in Pagemaker, Typing in Eng, Tel & Hindi own two wheeler Max-muller Education inner ring road, Guntur. ✆ :94941 61313.

Wanted Full Time Lady Faculty to Teach MS-Office, Part Time Faculty for DTP, C, Multimedia, Tally and other Subjects. ✆ 94944 99254.

Required Receptionist and faculty for Ms-office, DTP, Tally, C, C++ at SOFTQ Computer Education, Guntur. ✆ 0863-2277699, 90006 69009.

Wanted English Fluent Lady Teachers only (Full Time) from play School to 5th class at our Branch in chowtra, Guntur. ✆ 96180 00508.

Looking for Nursing Care & Physiotherapists for Elders. Salary 8k to 25k. Contact 93929 29268.

Wanted Computer Instructor is Required to Teach M.S.Office, Excel & Tally Package Languages to Students in Hindu College. Contact 98483 92883/0863-2222814.

Wanted Male Staff for to work in Auditor Office at Guntur. Q: B.Com, Computer Knowledge in MS-Office, Tally. ✆ 94412 45002.

Sales Executives for A Leading Doors and Plywood Manufacturing Unit at Nambur. Qual. Any Degree, Exp. Min 3 years, Nambur. ✆ 76598 67444.

Wanted lead generation Executives for Real Estate and Loans location Hyderabad Salary Buspass incentives. ✆ 8886277040.

Wanted Instrumentation Technician for 1mW power Plant. Exp. 4 to 5 Years. Sri Satyanarayana Raw and Boiled Rice Mill Pvt Ltd. Bhimavaram. ✆ 81214 47844.

All Subjects Teachers Elder Teachers in Surronding areas near Shirdi, Maharastra working hours upto 3P.M ✆ 72191 79362, 94237 52385.

Wanted Delivery Boys Salary upto 20,000 for Full Time 10,000 for Part Time Bike & Mobile Compulsory. ✆ 94412 00300, 81062 75264.

Wanted Receptionist & Steno for Office work Knowledge in M.S.Office is Required. Contact. 92464 81556.

కావలెను క్యాషియర్స్, బిల్ రైటర్స్ రిసెప్షనిస్ట్‌లు 4/1 బ్రాడీపేట శ్రీ శంకరవిలాస్ హోటల్, గుంటూరు. సంప్ర॥ ✆ 0863-2232760.

TET-DSC: జాగ్రఫీ హిస్టరీ మ్యాథ్స్ ఇన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజి, తెలుగు, ఇంగ్లీషు, హిందీ చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను. బ్రాడీపేట, గుంటూరు. ✆ 86390 24439

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

టైటానిక్ షోరూంలోకి సేల్స్‌మెన్స్, ట్రైనీస్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 9000/- (6రోజుల జీతం ఎక్స్‌ట్రా+కమీషన్) పాతబస్టాండ్, గుంటూరు. 0863-2210927.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/ పురుషులు కావలెను. ఉచిత వసతి +భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆ 94936 36855, 89779 27555.

కనుమూరి హాస్పిటల్స్ నందు GNM నర్సింగ్ స్టాఫ్ మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. ✆ 96188 77557.

Axis Bank (DSA) పర్సనల్ లోన్స్, హోమ్, మార్ట్‌గేజ్, టేక్‌ఓవర్ లోన్స్ మార్కెట్ చేయుటకు బ్యాంకింగ్ రంగంలో అనుభవంగల ఎగ్జిక్యూటివ్స్ కావలెను. P/F. Loans కావలసిన వారు కూడా సంప్ర॥ ✆ 73865 55568 mail: bankloans999@gmail.com

కళ్యాణ్ ఆక్వా & మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ ఇ॥ప్రై॥లి॥ గుళ్ళాపల్లి, మద్దిపాడు, ప్రకాశం జిల్లా నందు పనిచేయుటకు H.R.మేనేజర్, మైక్రోబయాలజీ (కెమిస్ట్రి, బయోసైన్స్), ITI, డిప్లమో (ఫిట్టర్స్, ఎలక్ట్రికల్), వారు కావలెను. సంప్ర: 9052602710, 9989623608, Email: plant@kalyanaqua.com

GNTలో ప్రముఖ A/c హోటల్ నందు రూమ్ బాయ్స్ సర్వీస్ గర్ల్స్, పిజ్జా, శాండ్‌విచ్ చేయుటకు మాస్టర్స్ కావలెను. 0863-2223399, 85200 01199.

గుంటూరు ఏ1 ఆర్థోకేర్ హాస్పిటల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ & అకౌంట్స్ పరిజ్ఞానం గల యువకులు కావలెను. Q: B.Com/B.Sc/ B.Tech. ✆ 0863-2254321.

హాస్టల్‌లోనే వుంటూ 40మంది పిల్లలకు వంట చేసే వంట మనిషి కావలెను. 45 సం॥ లోపు వయస్సు వారు మాత్రమే అర్హులు. సంప్రదించండి - 94401 81403.

గుంటూరు అతిథి గృహఫుడ్స్‌లో పిండివంటలు తయారుచేయుటకు మహిళలు(హెల్పర్స్) కావలెను. Time: 9am to 7pm ..జీతం. రూ. 9000/- ✆ 98489 10000.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్- సూపర్ వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవము బట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

పద్మప్రియ ఫైనాన్షియల్స్ నందు గుంటూరులో పని చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. సంప్ర: 91000 49027.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్‌లో అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన డిగ్రీ , M.B.A చదివిన యువతీ/యువకులు కావలెను. మంచి జీతం+కమీషన్. ✆ 73829 27923.

ఒంగోలు/హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని MNC కం॥ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. జీ: 10,000/- ఫ్రీ రూం, సబ్సిడీ భోజనం సంప్ర॥ 77020 87713, 99661 90918.

ప్రముఖ హాస్పిటల్ గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను. ✆ 91000 59706, 91000 59705.

గుంటూరులోని ప్రముఖ A/c ఫ్యామిలీ రెస్టారెంట్ నందు ఫ్రూట్ జ్యూస్ చేయుటకు అనుభవం కలిగిన మాస్టర్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. ✆ 84639 42229.

ఫిజియోథెరపిస్ట్స్, డ్యూటీ డాక్టర్స్, MBBS హోమియో, రిసెప్షనిస్ట్స్, ANM, GNM వారు కావలెను. క్రొత్తవారికి కూడా అవకాశములు కలదు. డా॥ ఉదయశంకర్, అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 0863-2226744.

గుంటూరులో హాస్పిటల్ మరియు డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు భార్యభర్త మరియు ఏ బాదం బందిలేని ఆడమనిషి పనిచేయుటకు కావలెను. గృహవసతి కలదు. ✆ 9848134018, 9849133268

ప్రముఖ బ్యాంకు నందు పర్సనల్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary: 10,000 + అలవెన్స్ + Ince సంప్ర॥ 91601 82188.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు-10, స్త్రీలు-5, టెలికాలర్స్-2, నిర్మాణదశలో ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ అమ్ముటకు పై సిబ్బంది కావలెను. సంప్ర: 83672 00222, 94908 00222.

ఐనవోలు, పుల్లడిగుంట, గుంటూరు నందు 12 గం॥డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ జీ: 10 వేలు, సూపర్ వైజర్స్ జీ: 12 వేలు ESI, PF అదనం. అ: 10 లేదా ఇంటర్. ✆ 99515 99512/13.

గుంటూరు కృష్ణమహల్ ఎదురు శుభం రెసిడెన్సీలో పనిచేయుటకు లాడ్జ్ మేనేజర్స్ కావలెను. లోకల్ వారికి మాత్రమే. సంప్ర॥ 70755 88444.

మా సంస్థ నందు పనిచేయుటకు 2 సం॥ల అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ 2 వీలర్ గలవారు. జీతం: 10 వేలు మరియు పెట్రోల్ అలెవెన్స్ కలదు. ✆ 98486 89282.

గుంటూరు టౌన్ లారీ ట్రాన్స్‌పోర్టు ఆఫీసులో సా॥ 5 - రా॥ 12 గం॥ వరకు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 94901 21790.

పౌల్ట్రీబ్రీడింగ్ ఫామ్ (యాచారం, సాగర్ రోడ్, హైదరాబాద్) నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. డిగ్రీ/ ఇంటర్ అనుభవాన్ని బట్టి జీతం మరియు లేబర్స్‌ని సప్లయ్ చేసే కాంట్రాక్టర్స్ సంప్రదించగలరు. ✆ 93965 64667.

నేచురల్ ఫుడ్ ప్రోడక్ట్స్ వారికి హైద్రాబాద్‌లో జాబ్ చేయుటకు 10th p/f అభ్యర్థులు కావలెను. జీతం. 10వేలు, భోజనం, వసతి ఫ్రీ. ✆ 80088 00773, 80088 83869.

రెడీమేడ్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగి సేల్స్‌మెన్, సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం+C. లక్ష్మిడ్రెసెస్, భాస్కర్ థియేటర్ ఎదురు. Gnt. ✆ 83740 45004.

గుంటూరు రెయిన్‌ట్రీపార్క్ IJM విల్లాలో పనిచేయుటకు వంటమనిషి మరియు పనిమనిషి కావలెను. ✆ 96186 65657.

న్యూ హరికా స్టూడియోలో పనిచేయుటకు ఫోటోషాపి నందు అనుభవం గల స్త్రీ/పురుష అభ్యర్థులు నల్లచెరువు 'o' లైను మెయిన్‌రోడ్ గుంటూరు. ✆ 98485 23886.

మా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు 18-35 సం॥లోపు. అర్హత 10th, గుంటూరు. గుంటూరు పరిసర ప్రాంతాల వారికి మాత్రమే. ✆ 79955 33563.

గుంటూరు లక్ష్మీపురం ఇంటర్‌నెట్ సెంటర్‌లో PT/FT పనిచేయుటకు ఆపరేటర్స్/ఆఫీసు బాయ్స్ కావలెను. గుంటూరు-II వారికి ప్రాధాన్యత. ✆ 94409 86903.

నరసరావుపేట–వినుకొండ వెళ్ళే దారిలో స్టోన్‌క్రషర్ ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. శివరామకృష్ణ ✆ 94938 83090.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో GST ఇ ఫైలింగ్ చేసుకొనుటకు ఫ్రాంఛైజీ ఏర్పాటు చేసుకొనుటకు ఆసక్తిగల వారు సంప్ర ✆ 99085 66366, 80963 28599.

10th, ఇంటర్ పాస్ అయిన యువతీ, యువకులకు శుభవార్త DTP, Tally, హార్డ్‌వేర్ కోర్సులలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును. ✆ 99850 20728.

వంట ఇంటి పనులు చేయుటకు పనిమనిషి కావలెను. జీతం: 8000/- కారు డ్రైవర్ మరియు వాచ్‌మెన్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 94944 14730 లేదా 2235129.

ప్రముఖ ఛానెల్‌కు Ads సేకరించుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మేల్/ఫిమేల్. జీతం+(TA+DA) కమీషన్ కలదు. ✆ 86880 30361, 94911 08108.

నూతన సంవత్సర శుభాకాంక్షలు అరండల్‌పేట 7/2 లైను ప్రముఖ కొరియర్ సంస్థలో పనిచేయుటకు యువకులు కావలెను. Q:10, ఇంటర్. సంప్ర॥ 99487 67679.

LIC ఏజంటుగా పనిచేయుటకు నిరుద్యోగులకు, మహిళలకు రిటైర్డ్‌అయిన ఉద్యోగులకు చేరటానికి అవకాశం. సంప్ర: 92464 74945, 89196 19873.

రోబాల్‌సర్ ఫర్నిచర్స్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. Qly: 10th లేదా ఇంటర్ Age: 20 సం॥ నుండి 35 సం॥ సంప్ర: 9849462952, 8106643579 (గుంటూరు)

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు రియల్‌ఎస్టేట్‌లో అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ✆ 77807 86240.

కిరణ్ షోరూం నందు పనిచేయుటకు జెంట్స్ సేల్స్‌మెన్ కావలెను. అరండల్‌పేట 3/1, గుంటూరు. ✆ 93479 39555.

ప్రథమ్ NGOలో నిరుద్యోగ యువతి యువకులకు గుంటూరు, నల్లపాడులో నర్సింగ్ నందు శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశం కలదు. శిక్షణ సమయంలో ప్రీరామ్ + ఫ్రీ భోజనం. సెల్: 9133333470, 7893212211

హైద్రాబాద్‌లోని రెస్టారెంట్‌కు అనుభవంగల సూపర్‌వైజర్స్ & ఫ్రెషర్స్ (Q: డిగ్రీ), వెజ్ వంట మాస్టర్లు (భార్యభర్తలు ఐనా సరే) & స్టాఫ్ బాయ్స్ కావలెను. మంచి జీతం +వసతి +భోజనం ✆ 9666934949

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నర్సరావుపేటలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Q: 10th పాస్/ఫెయిల్. జీతం: 10 వేలు + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్. నర్సరావుపేట ప్రాంతంవారికి ప్రాధాన్యత. ✆ 96039 48999.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

DRIVERS

కారు డ్రైవరు బాగా అనుభవం కల కంపున్‌డర్ గుంటూర్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 9848134018, 9849133268

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

TOURS & TRAVELS



18/1 & 13/2 కాశీ 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



నాన్నకు ప్రేమతో...

తండ్రులకు హెల్మెట్లు అందించిన విద్యార్థినులు

గురజాల, న్యూస్‌టుడే : తలకు ధరిస్తున్న శిరస్త్రాణాలు ప్రాణానికి రక్షణగా నిలుస్తున్నాయని గురజాల ఆర్డీవో ఇ.మురళి అన్నారు. గురజాల పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయం ఆవరణలో శనివారం సాయంత్రం గురజాల పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'గిఫ్ట్ ఎ హెల్మెట్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాపాయం తప్పుతుందన్నారు. గురజాల సీఐ వై.రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త సంప్రదాయానికి తెరలేచిందని, గిఫ్ట్‌గా హెల్మెట్ ఇవ్వడం వల్ల తండ్రి ప్రాణం కాపాడటంతోపాటు, తన కుటుంబం అనాథ కాకుండా ఉంటుందని వివరించారు. సమావేశంలో వైద్యురాలు లక్ష్మి, నవోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హైనా మస్తాన్, తెదేపా మండల అధ్యక్షులు పోటు నాగేశ్వరరావు, నవోదయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పోటు సుబ్బారావు, గనిపల్లి శ్యామ్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న, హీరో షోరూమ్ మేనేజరు మద్దాలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



శిరస్త్రాణం అందజేస్తున్న విద్యార్థినులు, పక్కన ఆర్డీవో మురళి, సీఐ రామారావు

విద్యార్థినుల నుంచి స్పందన

గురజాల సీఐ పలు కళాశాలల విద్యార్థినులకు ప్రోత్సాహం ఇవ్వడంతో అనేక మంది ముందుకు వచ్చారు. సుమారుగా 30 మంది విద్యార్థినులు తమ తండ్రుల కోసం శిరస్త్రాణం కొని బహుమతిగా అందించారు. తండ్రులను కూడా సభావేదిక వద్దకు తీసుకువచ్చి అధికారుల సమక్షంలో వారికి హెల్మెట్లు అందచేయడం విశేషం. పోలీసులు కూడా తమ వంతుగా పలువురికి శిరస్త్రాణాలను అందించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మంచిస్పందన వచ్చింది.

యరపతినేనికి పలువురి పరామర్శ

పిడుగురాళ్ల ,న్యూస్‌టుడే : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ తదితరులు శనివారం గుంటూరులోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే తండ్రి లక్ష్మయ్య నాలుగురోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందటంతో ఆయన్ని కలెక్టరు కోన శశిధర్ పరామర్శించారు. ఆయనతో పాటు ఎంపీ గరికపాటి రామ్మోహనరావు, రాష్ట్ర గృహ నిర్మాణ ఛైర్మన్ వర్ల రామయ్య, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఛీప్ సెక్యూరిటీ అధికారి భద్రయ్యలు కూడా ఎమ్మెల్యే యరపతినేనిని పరామర్శించారు.


యరపతినేనితో మాట్లాడుతున్న కలెక్టర్

సముద్రంలో పడవ బోల్తా.. జాలరి మృతి

కొత్తపాలెం(నిజాంపట్నం): చేపల వేటకు వెళ్లిన జాలరి మృతిచెందిన సంఘటన నిజాంపట్నం పరిధిలోని నక్షత్రనగర్ గ్రామ సమీపంలో జరిగింది. అడవులదీవి పోలీసుల కథనం ప్రకారం.. నక్షత్రనగర్‌కు చెందిన మోపిదేవి తిరుమలరావుకు చెందిన బోటులో శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, విశ్వనాథపల్లి మీరాసాహెబ్(48) కలిసి శుక్రవారం సాయంత్రం సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వేట ముగించుకొని అదేరోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో తిరిగి దరికి చేరుతుండగా అలల ఉద్ధృతి పెరిగింది. దాంతో పడవ పల్టీ కొట్టి అందరూ సముద్రంలో పడిపోయారు. మిగిలిన వారు ఈత కొట్టి దరికి చేరగా మీరాసాహెబ్ నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతదేహం శనివారం ఉదయం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. మృతునికి భార్య మగ్గమ్మ, ముగ్గురు కుమారులున్నారు. కుమారుడు పవన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు.


మృతిచెందిన మీరాసాహెబ్

రైతులకు అండగా తెదేపా ప్రభుత్వం: మంత్రి


మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉండి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కేఎస్పీ క్రీడా ప్రాంగణంలో డాక్టర్ కోడెల సత్యనారాయణ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో సోమిరెడ్డి మాట్లాడుతూ విభజన తర్వాత ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు ఉన్నా రైతులకు రుణ మాఫీ చేశామన్నారు. వచ్చే ఏడాది రూ.8100 కోట్ల నిధులు రైతుల ఖాతాలకు జమ చేస్తామన్నారు. మూడో విడతగా రూ.3600 కోట్లలో ఇప్పటికే రూ.2010 కోట్లు రైతులకు ఖాతాలకు జమ చేశామన్నారు. మరో వారంలోగా మిగిలిన మొత్తం చెల్లిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గతంలో ఐటీ, ఐటీ అంటూ పనిచేశారని ప్రస్తుతం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. . సభాపతి మాట్లాడుతూ కష్టనష్టాలను భరించి పశుపోషణ చేస్తున్న రైతన్నలను అభినందించారు. రైతులకు సాగుకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఫోన్‌లో నివృత్తి చేస్తారన్నారు. అనంతరం శనివారం పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు ఎండీ డాక్టర్ కోడెల శివరామ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, వేముల పల్లి నర్సయ్య, కడియాల రమేష్, నిర్వాహణ కమిటీ నేతలు యల్లం సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

కొప్పురావూరి జత విజేత: శనివారం సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించారు. 10 జతలు పోటీలో పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా కొప్పురావూరుకు చెందిన టీఎస్ఆర్ ఇన్‌ప్రా డెవలపర్స్ ఎండీ తోట శ్రీనివాసరావు ఎద్దుల జత 3వేల అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయస్థానం గన్నవరానికి చెందిన కాసరనేని పావనా, గగనా చౌదరిల జత, గణపవరానికి చెందిన మర్రి సుందరరామిరెడ్డి జత మూడో స్థానం, గుణదలకు చెందిన మండవ వెంకటరత్నం జత నాలుగోస్థానం, గన్నవరానికి చెందిన కాసరనేని పావనాచౌదరి, గగనా చౌదరిల మరో జత ఐదో స్థానం, ప్రొద్దుటూరుకు చెందిన డి.గురివిరెడ్డి జత ఆరోస్థానం, కాకుమానుకు చెందిన డాక్టర్ నలమోతు వీరయ్యచౌదరి జత ఏడో బహుమతి, జి.నవనీతకృష్ణ జత 8వస్థానం సాధించాయి.


ప్రథమస్థానం సాధించిన ఎద్దుల జత యజమానికి బహుమతి అందజేస్తున్న సభాపతి కోడెల

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'
రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరుముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, **మధ్యాహ్నం:** 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, **సాయంత్రం:** 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

ఉదయం: 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, **మధ్యాహ్నం:** 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, **సాయంత్రం:** 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూసి, 11-00 హిట్స్.

ఉదయం: 05-30 లిటిల్ కృష్ణ 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

హాయ్ బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...



మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్రియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారుచేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైంది ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.



అలరించింది!



ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లాడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచి ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మన కెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జిపై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాది వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

బీమా సొమ్ములు వచ్చేశాయోచ్!

మొదటిపేజీ తరువాయి

బీమా చేయించారు. ఈ క్రమంలో 2015-16 సంవత్సరానికి మాచవరాన్ని కరవు మండలంగా ప్రకటించినా పరిహారం ఎందుకు రాలేదని గత జూన్‌లో వారు హైదరాబాద్‌లోని పంటల బీమా సంస్థకు వెళ్లారు. అక్కడ అధికారులను అడిగితే ప్రణాళిక అభివృద్ధి విభాగం, వ్యవసాయ శాఖ అధికారులు వాతావరణ వివరాలు పంపకపోవటంతో అందజేయలేదని చెప్పారు. దాంతో వారు ఆ శాఖల కేంద్ర కార్యాలయాలకు వెళ్లి వివరాలు పంపించేలా చేయటంతో ఆ ఏడాదికి సంబంధించిన సొమ్ము అందింది. అదే సమయంలో 2016-17కు సంబంధించి బీమా మంజూరైందని చెప్పారు. దాంతో గతేడాది ప్రీమియం కట్టించుకున్న ఓ ప్రైవేటు బీమా సంస్థ, బ్యాంకు జోనల్ కార్యాలయం స్పందించటంతో పురోగతి లభించింది. ఇదే సమయంలో ఈ నెల 12న 'ప్రీమియంపైనే ప్రేమ' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావటంతో అన్ని శాఖల అధికారులు ఉలిక్కిపడగా విజయవాడలోని ఇండియన్ బ్యాంకు జోనల్ కార్యాలయానికి బీమా సంస్థ సొమ్ము పంపించింది. అక్కడి నుంచి పంట రుణాలు తీసుకున్న 395 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడానికి రూ.49,87,691 స్థానిక ఆ బ్యాంకు శాఖకు చేరాయి. దాంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నీటి పొదుపు... సాగులో మలుపు

మొదటిపేజీ తరువాయి

పల్నాడులో రైతులు భూగర్భ, ఉపరితల జలాలపై ఆధారపడి మెట్ట పంటలు సాగు చేశారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనా నీటి పొదుపుతో పంటలు గట్టెక్కాయి.

16.8 శాతం లోటు వర్షపాతం: జిల్లాలో ఖరీఫ్ ప్రారంభమైన జూన్ నుంచి ఇప్పటివరకు లోటు వర్షపాతం కొనసాగుతోంది. దీనికితోడు వర్షం కురిసే రోజులు కూడా తగ్గిపోవడం, ఒకేసారి భారీవర్షాలు రావడం, మళ్లీ నెల పాటు వర్షం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జూన్ నుంచి డిసెంబరు ఆఖరు వరకు సాధారణ వర్షపాతం 754.5 మిల్లీమీటర్లు కాగా 628 నమోదై 16.8 శాతం లోటు కొనసాగుతోంది. దాంతో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి నీటిమట్టం మరింత దిగజారే ప్రమాదం ఉంది. అయితే చెరువుల పూడికతీత, మరమ్మతు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, సేద్యపు కుంటల్లో వర్షపు నీరు నిలిచి ఉపరితల జలాల లభ్యత ఉండటంతో భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గింది. దీంతోపాటు భూమిలోకి వర్షపు నీరు ఇంకే వెసులుబాటు కలగడంతో భూగర్భ జలం పైపైకి వచ్చింది. వర్షాలకు ముందు మే 2017లో భూగర్భ జలం 10.17 మీటర్లలో లభిస్తుండగా ప్రస్తుతం 6.88లోనే లభ్యమవుతోంది. డిసెంబరు 2016తో పోల్చితే 0.61 మీటర్ల లభ్యత పెరిగింది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భంలోకి ఇంకించడం ద్వారా రైతులకు కొంత ప్రయోజనం కలిగింది. ఈ ఏడాది నీరు-ప్రగతి పథకంలో 64 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీసి కట్టలు బలోపేతం చేశారు. 268 నీటి వనరుల్లో పూడికతీసి నిల్వకు ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లావ్యాప్తంగా 88 చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. 5 ఎకరాల విస్తీర్ణం దాటిన పొలాల్లో 26 పంట కుంటలు తవ్వారు. 12 గొలుసుకట్టు చెరువులు అభివృద్ధి చేశారు. మొత్తం జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూ.78 కోట్ల విలువైన పనులు చేశారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద 78 చెక్‌డ్యామ్‌లు నూతనంగా ఈ ఏడాది నిర్మించి నీటిని నిల్వ చేశారు.

పశ్చిమ డెల్టాకు 57.20 టీఎంసీలు : కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి సాగుకు 80 టీఎంసీల వరకు సాగు నీరు అవసరం. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో పట్టిసీమ ద్వారా గోదావరి నీరు అందించారు. రైతులకు సకాలంలో నీరందించి వారాబందీ విధానంలో పొదుపుగా కాలువలకు విడుదల చేశారు. రోజువారీగా నీటి అవసరాలు లెక్కించి అందుకు అనుగుణంగా కేటాయించారు. వృథాను అరికట్టడానికి అవకాశమున్న అన్ని మార్గాలను వినియోగించుకున్నారు. వర్షాలు వచ్చినప్పుడు నీటి విడుదల తగ్గించి పొదుపు చేశారు. పులిచింతలలో నిల్వ ఉన్న నీటిని అవసరమైనప్పుడు మాత్రమే ప్రకాశం బ్యారేజీకి విడుదల చేసి వాడుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో వారం ముందుగా వర్షపాతం వివరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా నీటి ప్రణాళిక అమలు చేశారు. జలవనరుల శాఖ అధికారులు నీటి సంఘాలతో సమావేశమై సలహాలు తీసుకుని నియంత్రణ చేశారు. గతేడాది ఆరుతడులతో ధాన్యం దిగుబడులు పెరగడంతో ఈసారి రైతులు అదే విధానాన్ని అమలు చేశారు. దీంతో వృథా తగ్గి ఆయకట్టు చివరి వరకు నీరందింది. ఈసారి దిగుబడులు కూడా పెరగడం, ధాన్యం ధర ఆశాజనకంగా ఉండటంతో డెల్టా రైతులకు ఉపశమనం లభించింది.



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర -106, చికెన్ విత్ స్కిన్ -148, చికెన్ స్కిన్‌లెస్ - 175.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర -93, 101, 112, చికెన్ విత్ స్కిన్- 180, చికెన్ స్కిన్‌లెస్- 190.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.56 పై॥.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

పల్నాడు రైతుకు నిరాశే

ఖరీఫ్ నుంచి పల్నాడు ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగాయి. సాగర్ కుడి కాలువకు సాగునీరు విడుదల చేయకపోవడంతో మాగాణి భూముల్లో వరిసాగు చేయలేకపోయారు. మెట్ట పంటలకు కూడా వరుణుడి కరుణపై ఆధారపడాల్సివచ్చింది. వర్షాలు సకాలంలో రాకపోగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు రైతును మరింత కుంగదీశాయి. కుడి కాలువకు నీటి విడుదల లేక మెట్ట పంటలు కూడా దిగుబడులు తగ్గిపోయాయి. కాలువ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల లభ్యత కూడా తగ్గింది. వర్షాలు వచ్చి చెరువులు, కుంటల్లో నీరు నిలిచిన తర్వాత పరిస్థితి కొంత మెరుగుపడింది. మొత్తం మీద ఈ ఏడాది పల్నాడు రైతును సాగునీటి కష్టాలు వెంటాడగా డెల్టా రైతు నీటి పొదుపుతో పంట గట్టెక్కింది. గత మూడేళ్లుగా చేపట్టిన జలవనరుల సంరక్షణ పనులవల్ల భూగర్భ జలాలు పెరగడంతో బోరు బావులున్న రైతులు పంటలు పండించుకున్నారు.

తండ్రికి తగ్గ తనయుడు

మొదటిపేజీ తరువాయి

ఖరాఖండిగా చెప్పారు. ఆయనే గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడికి చెందిన మహేంద్రదేవ్. ప్రస్తుతం జరుగుతున్న సదస్సులో ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

❖ కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం ఛైర్మన్‌గా ఉన్న సమయంలో దిగుబడి ఖర్చుకు మద్దతు ధరకు వ్యత్యాసం ఉందని గమనించిన ఆయన వరికి 2008 లోనే క్వింటా ధర రూ. 1000గా మద్దతు ధర ప్రకటించి రైతుల మన్నన అందుకున్నారు.



తుమ్మపూడిలోని మహేంద్రదేవ్ ఇల్లు

తుమ్మపూడి మురుస్తోంది... తన ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసిన సూర్యదేవర మహేంద్రదేవ్‌ను తలుచుకుని మైమరిచిపోతోంది. ప్రఖ్యాత సాహితీవేత్త, అంతర్జాతీయ చిత్రకారుడు సూర్యదేవర సంజీవ్‌దేవ్ కుమారుడే సూర్యదేవర మహేంద్రదేవ్. ఒకప్పుడు తండ్రితో విదేశాల్లో తుమ్మపూడి పేరు మార్మోగితే... ఇప్పుడు మహేంద్రదేవ్ ఆ స్థానాన్ని నిలబెట్టారు. తండ్రికి తగ్గ తనయుడు అనిపించారు. ఇటీవలే మరణించిన తల్లి సులోచనాదేవి నిండైన ఆశీస్సులతో ఆయన ఇంతింతై వటుడింతై అనే తీరున ఎదిగారు.

❖ ప్రాథమిక విద్యను తుమ్మపూడిలో, ఆరు, ఏడు తరగతులను చిలువూరులోని కేవీఎస్ హైస్కూలులో, పదోతరగతి వరకు రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివారు. తెనాలిలో ఇంటర్మీడియట్, విజయవాడ లయోలాలో బీఏ పూర్తి చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపించిన సంవత్సరమే ఆయన ఎంఏ చేశారు. డిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో పీహెచ్‌డీ చేశారు.

కొన్ని సంఘటనలు పరిశీలిస్తే..

❖ ఆర్థిక శాస్త్రంలో ఆయన దిట్ట. వ్యవసాయాభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఆహారభద్రత, ఉపాధి కల్పన వంటి అంశాల్లో 100కు పైగా పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. 'ఇన్‌క్లూజివ్ గ్రోత్ ఇన్ ఇండియా, అగ్రికల్చర్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్' పేరుతో ఆయన రాసిన వ్యాసాలు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పత్రికల్లో ప్రచురించారు.

❖ అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్‌బ్యాంక్, యూఎన్‌డీపీ, యునెస్కో, ఐఎల్‌వో తదితర సంస్థలకు ఆయన సలహాదారుగా, కన్సల్టెంట్‌గా ఉన్నారు. ❖ మహేంద్రదేవ్ రాసిన 'పర్స్పెక్టివ్స్ ఆన్ ఈక్విటబుల్ డెవలప్‌మెంట్' పుస్తకాన్ని గత ఏడాది ప్రధాని నరేంద్రమోదీ ఆవిష్కరించారు.

❖ రంగరాజన్ కమిటీలో, మాంటెక్ అహ్లూవాలియా కమిటీలో సభ్యునిగా ఉన్న ఆయన 2008-10 వరకూ కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం ఛైర్మన్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఛైర్మన్‌గా ఎన్నికైన ఒకే ఒక వ్యక్తి ఆయన. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎకనమిక్, సోషల్ స్టడీస్‌కు పదేళ్లు డైరెక్టర్‌గా పనిచేశారు. రిజర్వ్‌బ్యాంక్ ఉపకులపతి స్థాయికి దాదాపు సమానమైన ముంబైలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ సైన్స్ సంస్థకు ప్రస్తుతం ఉపకులపతిగా వ్యవహరిస్తున్నారు.

ఆర్థికవేత్తల నోట.. బాబు మాట

మొదటిపేజీ తరువాయి

ఏపీ ముఖ్యమంత్రికి ఆర్థిక వ్యవస్థపై మంచి పట్టు ఉందని ఎప్పుడూ రాష్ట్రాభివృద్ధి, ఆర్థిక విధానాలపైనే మాట్లాడుతుండేవారని ఆయన సైతం చంద్రబాబు గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్బీఐ మాజీ గవర్నర్ డాక్టర్ సి.రంగరాజన్ సైతం చంద్రబాబు దార్శనికతపై మాట్లాడారు. ముగిసిన సమావేశాలకు ఐఈఏ ఛైర్మన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ సుఖదేవ్ థోరాట్ సైతం డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు, వారికి బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీ, గ్రామీణాభివృద్ధి వంటి కార్యక్రమాలను దేశంలోనే తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చిన దార్శనిక సీఎం చంద్రబాబు అంటూ ఏకంగా విలేకరుల సమావేశంలోనే అన్నారు.

అహ్లూవాలియా మెచ్చిన విజయవాడ

దిల్లీ కన్నా బాగుందంటూ కితాబు

ఈనాడు, గుంటూరు: ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మాంటెక్ సింగ్ అహ్లూవాలియాను విజయవాడ ఆకర్షించింది. దేశ రాజధాని దిల్లీ కన్నా విజయవాడ బాగుందని కితాబునిచ్చారు. రహదారుల్లో ఎక్కడా చెత్తాచెదారం కనిపించలేదని అభినందించారు. మంచి ఆహ్లాద వాతావరణం ఉందని వ్యాఖ్యానించారు. నాలుగు రోజుల పాటు జరుగుతున్న ఐఈఏ సమావేశాల్లో పాల్గొనేందుకు అహ్లూవాలియా శుక్రవారం విజయవాడ వచ్చారు. శనివారం కూడా ఆయన నగరంలోనే ఉండి ఏఎన్‌యూలో జరుగుతున్న సమావేశాలకు హాజరయ్యారు. నగరం ఆయన దృష్టిని ఆకర్షించింది.

కొంత మోదం.. కొంత ఖేదం

మొదటిపేజీ తరువాయి

ధరలు మద్దతు ధరను మించి కొనసాగుతుండటంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు వెలవెలబోతున్నాయి. కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి సాగుకు జూన్ నెలాఖరులోనే నీరు విడుదల చేశారు. కృష్ణానదిలో ప్రవాహం లేకపోయినా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజీ ద్వారా డెల్టాకు తరలించారు. దాంతో సకాలంలో నీరు రావడంతో 4.90 లక్షల ఎకరాల్లో రైతులు నారుమళ్లు పోసుకుని నాట్లు వేశారు. చీడపీడలు తక్కువగా ఉండటం, వాతావరణం అనుకూలించడంతో ఎకరాకు 37 నుంచి 45 బస్తాల వరకు దిగుబడులు వస్తున్నాయి. వరి కోతలు పూర్తయిన తర్వాత రెండో పంటగా అపరాలు, జొన్న, మొక్కజొన్న పండిస్తున్నారు. బోరుబావుల ఆధారం ఉన్న వారే రబీలో పంటలు సాగు చేస్తున్నారు. డెల్టాలో తాగు అవసరాలకు విడుదల చేసే నీటిని తోడుకొని జొన్న పంట పండించుకోవచ్చని కొందరు వేశారు. ధాన్యం దిగుబడులు ఆశించినంతగా ఉండటంతోపాటు ధర కూడా మెరుగ్గా ఉండటంతో పెట్టుబడులతోపాటు రెండో పంటకు అవసరమైన వనరులు సమకూర్చుకున్నారు. రెండో పంటలో వచ్చిన మొత్తంలో మిగులు ఉంటుందన్న ఆశాభావంతో ఉన్నారు.



ఆశాజనకంగా ఉన్న ధాన్యం దిగుబడులు

పల్నాట ప్రకాశించని తెల్లబంగారం: పల్నాడు ప్రాంతంలో ఎక్కువగా పత్తి సాగు చేస్తారు. 4.5 లక్షల ఎకరాల్లో ఈ పంటను వేయగా పూత దశ దాటి గూడ దశలో భారీ వర్షాలు రావడంతో వరదలకు కోతకు గురైంది. ఆ తర్వాత పంట ఏపుగా పెరిగినా గులాబీ రంగు పురుగు కూడా ఆశించడంతో దిగుబడులు తగ్గుముఖం పట్టాయి. కొన్ని ప్రాంతాల్లో ఎకరాకు సగటున 10 క్వింటాళ్లు రాగా చాలా ప్రాంతాల్లో సగటున 7కు మించలేదు. దీనికి తోడు గులాబీ రంగు పురుగు నివారణకు పెద్దఎత్తున పురుగుమందులు పిచికారీ చేయడంతో పెట్టుబడి వ్యయం తడిసిమోపెడయింది. పత్తితీత ప్రారంభంలో వర్షాలు రావడంతో తొలితీత క్వింటా రూ. 3600లోపు రైతులు విక్రయించుకోవాల్సివచ్చింది. వారి నుంచి వ్యాపారుల చేతికి పత్తి వచ్చిన తర్వాత క్రమంగా ధరలు పెరుగుతున్నాయి. మూడోతీత పత్తిని క్వింటా రూ.5 వేలకుపైగా విక్రయించారు. దీంతో సొంతభూమి కలిగిన రైతులకు కొంత పెట్టుబడులు తిరిగి వచ్చినా కౌలురైతులకు కౌలు సొమ్ము చేతి నుంచి చెల్లించాల్సివస్తోంది. ఇలా ఈ ఏడాది పత్తి రైతులు దారుణంగా దెబ్బతిన్నారని వ్యవసాయాధికారులు విశ్లేషిస్తున్నారు.

3 లక్షల ఎకరాల్లో కానరాని వరి సాగు

సాగర్ కుడి కాలువ కింద జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరిసాగు చేసేవారు. రెండేళ్లుగా ఖరీఫ్‌లో కాలువలకు నీరు విడుదల చేయకపోతుండటంతో మాగాణులు బీళ్లుగానే ఉన్నాయి. ఈసారైనా కృష్ణానదిలో ప్రవాహం పెరిగి నీరు వస్తుందన్న ఆశతో సెప్టెంబరు వరకు ఎదురుచూశారు. శ్రీశైలం వరకు వచ్చిన కృష్ణమ్మ ప్రవాహం సాగర్ జలాశయానికి పూర్తిస్థాయిలో రాకపోవడంతో నీరు విడుదల చేయలేదు. దీంతో కుడి కాలువ కింద రైతులు రూ. వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కోల్పోగా సారవంతమైన మాగాణులు బీళ్లుగా మిగిలాయి. చివరకు పల్నాడు రైతులు సొంత అవసరాలకు కూడా ధాన్యం కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

మిర్చి ధరలపై ఆందోళన

గతేడాది మిర్చి ధరలు పతనం కావడంతో ఈసారి సాగు విస్తీర్ణం కొంత తగ్గింది. సగటున 60 వేల హెక్టార్లకు 56 వేల హెక్టార్లలో పంట వేశారు. అయితే ఈ ఏడాది సీజన్‌లో ధరలు ఆశాజనకంగా లేకపోవడం, ఒక దశలో క్వింటా రూ.3 వేల దిగువకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని అదనపు సాయం పథకం ప్రకటించి క్వింటాకు రూ.1500 చొప్పున ఇచ్చి వారిని ఆదుకుంది. ఈ క్రమంలో బొబ్బర తెగులు కూడా వ్యాపించడంతో వందల ఎకరాల్లో పంట తొలగించాల్సివచ్చింది. వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో చీడపీడల ఉద్ధృతి పెరిగింది. ప్రస్తుతం పంట ఏపుగా పెరగడం, సాగర్ కాలువకు నీటివిడుదల జరగడంతో ఊరట చెందుతున్నారు. మార్కెట్లో ధరలు కూడా క్వింటా రూ.8-10 వేల వరకు లభిస్తుండటం కొంత ఉపశమనం కలిగిస్తోంది. జనవరి రెండో వారం నుంచి మిర్చి దిగుబడులు మార్కెట్లో రానున్నాయి. గిట్టుబాటు ధర లభిస్తే పత్తి సాగు చేసి నష్టపోయిన రైతులకు కొంత ఊరట లభిస్తుంది.





బాపట్ల, మడకశిర క్రీడాకారులకు బాలికల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందజేసిన వీసీ దామోదర్‌నాయుడు తదితరులు, సాంస్కృతిక పోటీల్లో ఛాంపియన్‌షిప్ అందుకొన్న బాపట్ల ఏజీ కళాశాల క్రీడాకారులు

క్రీడలను అన్ని విధాలా ప్రోత్సహిస్తాం

ముగిసిన రాష్ట్రస్థాయి అంతర్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు

బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్లుగా బాపట్ల, మడకశిర

బాపట్ల, న్యూస్‌టుడే : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా క్రీడలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని ఉపకులపతి ఆచార్య వల్లభనేని దామోదర్‌నాయుడు అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం(అంగ్రూ) రాష్ట్రస్థాయి అంతర్ కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరక, మానసికోల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ ఏజీ కళాశాలలో ఎమ్మెస్సీ ఏజీ చదువుతున్న సమయంలో తాను బేస్‌బాల్ ఆడినట్లు చెప్పారు. త్వరలో ప్రైవేటు ఏజీ కళాశాలల్లోనూ క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడలకు నిధులు పెంచుతామని తెలిపారు. అనంతరం క్రీడా విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలిచిన బాపట్ల ఏజీ కళాశాల, మడకశిర ఏజీ ఇంజినీరింగ్ కళాశాలల క్రీడాకారులను అభినందించి ట్రోఫీ అందజేశారు. సాంస్కృతిక విభాగంలో బాపట్ల ఏజీ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకొంది. వ్యక్తిగత విభాగంలో తిరుపతి శ్రీవెంకటేశ్వర ఏజీ కళాశాల పీహెచ్‌డీ విద్యార్థిని జీడీ ఉమాదేవి ఓ స్వర్ణం, మూడు రజతాలు, ఒక కాంస్య పతకం కలిపి మొత్తం ఐదు పతకాలు గెలిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొంది. క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఉపకులపతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీన్లు టి.రమేష్‌బాబు, పి.సాంబశివరావు, ఏడీలు లోకనాథరెడ్డి, విష్ణుశంకరరావు, మణి, విశ్వవిద్యాలయం క్రీడా పరిశీలకులు ప్రతాపరెడ్డి ఓఎస్‌పే అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తిగత విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన తిరుపతి ఎస్వీ ఏజీ కళాశాల విద్యార్థిని ఉమాదేవి

ఎస్టీయూ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

నగరపాలకసంస్థ (గుంటూరు): ఎస్టీయూ దైనందిని, కాలమానిని శనివారం మంత్రి నక్కా ఆనందబాబు ఆవిష్కరించారు. మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోసఫ్ సుధీర్ బాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, ఎస్.రామచంద్రయ్య, జిల్లా నాయకులు రమేష్‌బాబు, శ్యామ్‌బాబు, మల్లికార్జునరావు, నాగార్జున, జోసఫ్, బాబీ, అప్పలనారాయణ, సుబ్బారావు, బలరాం పాల్గొన్నారు.

ఆదివారం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

గుంటూరు విద్యుత్తు: విద్యుత్తు వినియోగదారుల సౌకర్యార్థం బిల్లులు చెల్లించేందుకు 31వ తేదీ ఆదివారం జిల్లా వ్యాప్తంగా కార్యాలయాలను తెరిచి ఉంచుతున్నట్లు గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు జయభారతరావు శనివారం తెలిపారు. గడువులోపు బిల్లు చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాల్సిందిగా ఆయన సూచించారు.

వేడుకగా కస్తూర్బా బాలికల క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీవో మురళి



ఆకట్టుకున్న బాలికల విన్యాసం

24 విద్యాలయాల నుంచి 700మంది హాజరు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : జిల్లాలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో చదివే బాలికలకు శనివారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 24 కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల నుంచి 700మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సావిత్రిబాయ్‌ఫూలే జయంతి సందర్భంగా వీటిని నిర్వహిస్తుండటంతో ముందుగా సావిత్రిబాయ్‌ఫూలే చిత్రపటానికి ఎస్ఎస్ఏ ప్రాజెక్టు అధికారి కె.వి.సత్యవతి పూలమాల వేశారు. అనంతరం ఆమె ఆర్డీవో ఇ.మురళితో కలిసి జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు. స్వాగత నృత్యంతో కార్యక్రమాన్ని సిహెచ్. యశస్విని ప్రారంభిచారు. బ్రాహ్మణపల్లి పాఠశాల పీడీ గేరా ప్రభాకర్ ఆధ్వర్యంలో 700 మంది క్రీడాకారిణులు, ఎన్‌సీసీ క్యాడెట్లతో మార్చ్‌ఫాస్టు నిర్వహించారు. అనంతరం పోటీలను ఆర్డీవో ఇ.మురళి ప్రారంభించారు.

పోటాపోటీగా సాగిన క్రీడాపోటీలు

మొదటి రోజు క్రీడా పోటీలు పోటాపోటీగా సాగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, స్కేటింగ్ పోటీలు జరిగాయి. కబడ్డీ పోటీల్లో నాదెండ్ల పాఠశాల జట్టుపై నరసరావుపేట జట్టు విజయం సాధించింది. దుర్గి జట్టుపై గురజాల జట్టు గెలుపొందింది. అచ్చంపేట జట్టుపై బెల్లంకొండ జట్టు విజయం సాధించింది. గురజాల జట్టుపై కారంపూడి జట్టు, నాదెండ్ల జట్టుపై మాచవరం జట్టు గెలుపొందాయి. ఖోఖో పోటీల్లో రొంపిచర్ల జట్టుపై బొల్లాపల్లి జట్టు, దుర్గి జట్టుపై చిలకలూరిపేట జట్టు, మాచర్ల జట్టుపై దాచేపల్లి జట్టు విజయం సాధించాయి. వాలీబాల్ పోటీల్లో రాజుపాలెం జట్టుపై నాదెండ్ల జట్టు, రొంపిచర్ల జట్టుపై చిలకలూరిపేట జట్టు విజయం సాధించాయి. పోటీలను పీఈటీలు పుల్లయ్య, డానియేల్, ఝాన్సీ, సాతులూరి సురేంద్ర, నందిపాటి నర్సిరెడ్డి, గంగాధర్, రామారావు, మహేష్, అశోక్‌లు పర్యవేక్షణ చేశారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు: ఆర్ఎం

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న దుకాణదారుల్లో ఎవరైనా వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి అన్నారు. శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎంకు 22 మంది నుంచి ఫోన్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ బస్టాండ్‌లో సిగిరెట్లు, నిషేధించిన గుట్కాలు విక్రయిస్తున్నారని నగర వాసి జనార్ధన్, సైకిల్ స్టాండ్లలో మోటారు సైకిల్ నిలుపుదలకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని రాంబాబు, ఆవరణలోని దుకాణాల్లో వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారని తెనాలికి చెందిన హేమలత ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్ఎం స్పందిస్తూ ఆర్టీసీ ప్రయాణికులకు ఏ దుకాణదారుడైనా ఇబ్బందులు సృష్టిస్తే సహించమని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాచర్ల- బెంగళూరుకు సూపర్ లగ్జరీ బస్సు కావాలని గురజాలకు చెందిన రామ్‌మోహన్, వినుకొండ- చెన్నైకు బస్సు సౌకర్యం కల్పించాలని వినుకొండ వాసి తేజ కోరగా ఆయా మార్గాలు (రూట్) పరిశీలించిన తరువాత తగు నిర్ణయం తీసుకుంటామని ఆర్ఎం చెప్పారు. వినుకొండ కార్గో పాయింట్ నుంచి గుంటూరుకు పార్శిల్ ఏదైనా పంపితే కొందరు డ్రైవర్లు అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వినుకొండ వాసి గౌరీశంకర్ ఫిర్యాదు చేయగా అటువంటి డ్రైవర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని వినుకొండ డిపో మేనేజర్‌కు ఆదేశాలు జారీచేశామని చెప్పారు. నరసరావుపేట-గుంటూరు తెలుగు వెలుగు బస్సుల ట్రిప్పులను మరిన్ని పెంచాలని నరసరావుపేట వాసి బాబు కోరగా రద్దీకి అనుగుణంగా బస్సులను పెంచాలని నరసరావుపేట డిపో డీఎంకు సూచించామని బదులిచ్చారు. కొంత మంది కండక్టర్లు రూ.10 నాణేలకు టిక్కెట్లు యివ్వడం లేదని రాజోలు వాసి నాగబాబు ఆవేదన వ్యక్తం చేయగా తీసుకునేలా అన్ని డిపోల్లోని సిబ్బందికి ఆదేశాలు జారీచేస్తామని ఆర్ఎం చెప్పారు.



ఫోన్‌లో సమాధానాలిస్తున్న ఆర్ఎం శ్రీహరి



బాపట్ల

'సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ'

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముఖత వ్యక్తం చేసినట్లు భావపురి దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడు గోగన ఆదిశేషు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనవరిలో జరిగే జన్మభూమి-మాఊరు సభల్లో ఇచ్చిన అర్జీల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల తమ సంఘ నాయకులు కలిసినప్పుడు హామీ ఇచ్చారన్నారు. ఆయన తోపాటు నాయకులు కె.కోటేశ్వరరావు, టి.కృష్ణ, జాలి రెడ్డి తదితరులున్నారు.

భావపురి.. అభివృద్ధి వడివడి

మననం 2017

బాపట్ల నియోజకవర్గం ఈ ఏడాది అభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేసింది. పట్టణాలు, గ్రామాల్లో ఉపప్రణాళిక, ఉపాధి హామీ పథకం నిధులతో శ్మశానవాటికల అభివృద్ధి, పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టారు. కొత్త ఎత్తిపోతల పథకాలతో సాగునీటి కొరత తీరింది. ఖరీఫ్‌లో విస్తీర్ణానికి మించి వరి సాగైంది. ఎన్టీఆర్ సుజల కేంద్రాల ద్వారా ప్రజలకు తక్కువ ధరకు శుద్ధజలం అందుతోంది. ఆక్వా రంగం వేగంగా వృద్ధి చెందుతోంది... పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతోంది.

-న్యూస్‌టుడే, బాపట్ల


బాపట్ల పట్టణం


216 జాతీయ రహదారి

బాపట్ల పట్టణం, మండలం, కర్లపాలెం, పీవీపాలెం మండలాల్లో ఉపప్రణాళిక, ఉపాధి హామీ పథకం, 14వ ఆర్థిక సంఘం నిధులు కలిపి రూ.30 కోట్లతో ఈ ఏడాది సీసీ రోడ్లు నిర్మించారు. మారుమూల ప్రాంతానికి రహదారుల సౌకర్యం కల్పించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 1200 పక్కా గృహాలు నిర్మించారు. మరో వెయ్యి నిర్మాణ దశలో ఉన్నాయి. బాపట్ల పట్టణానికి కేంద్ర ప్రభుత్వం 2231 గృహాలు మంజూరు చేసింది. దాతల సహకారం, పంచాయతీ నిధులతో ఎన్టీఆర్ సుజల పథకం కింద ఎనిమిది శుద్ధజల కేంద్రాలు నిర్మించి ప్రారంభించారు. నియోజకవర్గంలో కొత్తగా 30 గ్రామ పంచాయతీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే పది భవనాల పనులు పూర్తికావొచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. తుమ్మలపల్లి, సూర్యలంక, చినపులుగువారిపాలెంలో మూడు తుపాను రక్షిత భవనాలు నిర్మించారు.

నియోజకవర్గ ప్రజలకు ఒనగూరుతున్న మౌలిక వసతులు

వృద్ధిలో ఆక్వా రంగం, యువతకు ఉపాధి కల్పన

ఎత్తిపోతల.. జలకళ

ఈతేరులో రూ.2.50 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం ప్రారంభించడంతో 600 ఎకరాలకు సాగు నీరందింది. అక్టోబరులో మురుగు కాల్వలపై మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడి సాగు నీటి కాల్వల్లోకి పోయడంతో చివరి ఆయకట్టుకూ నీరంది వరి బాగా పండింది. అయితే, చివర్లో దోమ పోటు కొంత దెబ్బతీసింది. కొన్ని ప్రాంతాల్లో మినహా దిగుబడులు బాగానే వస్తున్నాయి. మూడు మండలాల్లో అభ్యుదయ రైతులు సేంద్రియ విధానంలో పంటల సాగు చేపట్టి మంచి ఫలితాలు సాధిస్తున్నారు. రూ.8 కోట్లతో ఏట్రవారిపాలెం, యాజలి-4 ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నారు. తూర్పుతుంగభద్ర, పేరలి కాల్వపై రూ.15 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి అనుమతులు తుదిదశకు చేరాయి. వేరుశనగ, కూరగాయలు, పూల సాగులో ఈ ప్రాంత రైతులు ముందంజలో ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం దిశగా..

గ్రామాల్లో సామాజిక భవనాలు నిర్మిస్తున్నారు. చందోలు, కర్లపాలెంలో షాధీఖానాలు అభివృద్ధి చేసి అదనపు అంతస్తులు నిర్మించారు. ఈ ఏడాది వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీరు అందించి తాగునీటి సమస్య చాలా వరకు అధికారులు తగ్గించగలిగారు. నీరు-చెట్టు పథకం కింద చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టారు. రూ.16 కోట్లతో ఆర్అండ్‌బీ రహదారులు విస్తరిస్తున్నారు. రూ.4.50కోట్లతో రెండు వంతెనలు నిర్మిస్తున్నారు. సూర్యలంకలో రూ.36 కోట్లతో పండుగప్ప, పీతల హేచరీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ప్రైవేటు రంగంలో హేచరీలు, రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టారు. ఆక్వా రైతులకు 50 శాతం రాయితీపై పరికరాలు అందజేస్తున్నారు. 90 శాతం రాయితీతో సౌరవిద్యుత్, మోటార్ కనెక్షన్ ఇస్తున్నారు. వీటి ద్వారా స్థానిక యువతతో పాటు ఆక్వా నిపుణులు ఉపాధి పొందుతున్నారు. నియోజకవర్గంలో 59 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ నిధులు రూ25.20 కోట్లతో 252 శ్మశానాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టారు. పట్టణంలో రూ.4.20 కోట్ల బీపీఎస్ నిధులతో 24 మరుభూములను అభివృద్ధి చేశారు.

కొత్త వంగడాల విడుదలకు సన్నాహాలు

బాపట్ల వరి పరిశోధన కేంద్రం స్థాయి వ్యవసాయ పరిశోధన కేంద్రంగా పెంచుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకవర్గం నిర్ణయించింది. బాపట్లలో జొన్న పరిశోధన కేంద్రం నంద్యాలకు తరలించారు. వరి పరిశోధన కేంద్రం నుంచి కొత్తగా రెండు వంగడాలను విడుదల చేయటానికి శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఉప్పునీటి పరిశోధన కేంద్రం ద్వారా తీరంలో సముద్రపు నాచు పెంపకంపై పరిశోధనలు సాగుతున్నాయి. చందోలు నుంచి ప్రారంభమై స్టూవర్టుపురంతో ముగిసే 216 జాతీయ రహదారి విస్తరణకు రంగం సిద్ధమైంది. బాపట్ల పట్టణానికి బైపాస్ రహదారిని నిర్మించాలని నిర్ణయించారు.


ఈతేరు ఎత్తిపోతల పథకం


సమృద్ధిగా ధాన్యం దిగుబడులు..

యువతకు సందేశమిచ్చేలా సినిమా చిత్రీకరణ


మాట్లాడుతున్న రాంప్రసాదు, సినీనటుడు శివ

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : యువత ఆదర్శవంతమైన జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలనే సందేశంతో సినిమా చిత్రీకరిస్తున్నామని నిర్మాత జె.రాంప్రసాదు తెలిపారు. బాపట్ల పరిసరాల్లో సినిమా చిత్రీకరణకు ప్రదేశాలు వీక్షించేందుకు శనివారం ఆయన కథానాయకుడు డి.శివతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తాను బాపట్ల వాసినేనని, ఈ పరిసర ప్రాంతాల్లో సినిమా తీయాలని ఉందన్నారు. ప్రియా ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో తీస్తున్న 'క్రేజీలవ్' చిత్రం ఇప్పటికి 70 శాతం పూర్తయిందని.. కొంత భాగం బాపట్ల పరిసరాల్లో చిత్రీకరించాలని, అందుకు ప్రదేశాలను పరిశీలించేందుకు వచ్చామన్నారు. పేద కుటుంబానికి చెందిన తాను ఉన్నత స్థాయికి చేరడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. నేటి యువత చిన్న చిన్న ఆశలకు జీవితాన్ని నాశనం చేసుకోకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

'సాధికార మిత్ర'లే పథకాలకు వారధులు


మాట్లాడుతున్న సర్పంచి సుల్తానా బేగం

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు మధ్య వారధులుగా 'సాధికార మిత్ర'లు పనిచేయాలని సర్పంచి సుల్తానాబేగం కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం సాధికార మిత్రలతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో లోటుపాట్లు ఉన్నా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సాధికార మిత్రలు నేరుగా 1100 నంబరుకు ఫోన్‌చేసి ప్రభుత్వానికి తెలిపే వీలుందన్నారు. పూర్తి సేవా దృక్పథంతో సేవలు అందించేందుకు ముందుకు వచ్చినందుకు సాధికార మిత్రలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆరిఫ్ ఉన్నీసా, సీసీ శ్రీనివాసరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు అఫ్జల్, ఖాశిం, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థిక వృద్ధి సాధించాలి

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ మానం విజేత ఆకాంక్షించారు. పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో సాధికార మిత్రలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో శనివారం ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి సద్వినియోగం చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఏపీఎం ఇనగంటి లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా మేరిమ్మ, సమన్వయ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

దైనందిని ఆవిష్కరణ

పిట్టలవానిపాలెం : కాలమానిని, దైనందినిలు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఎంపీపీ వెంకటసులోచన పేర్కొన్నారు. శనివారం ఎస్టీయూ పిట్టలవానిపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో వాటిని ఆమె ఆవిష్కరించారు. ఎంఈవో వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

'కౌన్సిల్ అనుమతి లేకుండా ముందస్తు పనులు వద్దు'

బాపట్ల, న్యూస్‌టుడే : పురపాలక సంఘం పాలకవర్గ అనుమతి లేకుండా అధ్యక్షురాలి ర్యాటిఫికేషన్ ముసుగులో రూ.లక్షల విలువైన ఇష్టారాజ్యంగా చేయటం సరికాదని ప్రతిపక్ష నేత, వైకాపా కౌన్సిలర్ షేక్ సయీద్ పీర్ అన్నారు. పాలకవర్గ అత్యవసర సమావేశాన్ని అధ్యక్షురాలు మల్లీశ్వరి అధ్యక్షతన కౌన్సిల్ హాలులో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్లు పిలవకుండా ముందుగా పనులు చేసేసి అధ్యక్షురాలి ద్వారా ర్యాటిఫికేషన్ చేయించుకోవటం ద్వారా కౌన్సిలర్లు, పాలకవర్గాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు.

ధరిత్రి పరిరక్షణ అందరి బాధ్యత

బాపట్ల, న్యూస్‌టుడే : ఏటా 400 టన్నుల వ్యర్థాలు భూగోళాన్ని ముంచెత్తుతున్నాయని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ వై.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఏపీహెచ్‌ఆర్డీఐలో ఫోరం ఫర్ బాపట్ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 2018 అంతర్జాతీయ స్వచ్ఛ, స్వస్థ, భూగోళ సంవత్సరానికి సంబంధించిన గోడప్రతులు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమిలో చేరుతున్న వ్యర్థాల్లో 20 శాతం మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయని పేర్కొన్నారు. వ్యర్థాలు, పెరిగిపోతున్న కాలుష్యం నుంచి భూగోళాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీహెచ్‌ఆర్డీఐ డీజీ డి.చక్రపాణి, ఫోరం కార్యదర్శి పీసీ సాయిబాబు, అధికారులు సత్యనారాయణ, భారతి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల

సబ్ డివిజన్‌లో నేరాలు తగ్గాయ్ : డీఎస్పీ

బాపట్ల, న్యూస్‌టుడే : పోలీసు శాఖ చేపట్టిన చర్యలతో బాపట్ల సబ్ డివిజన్‌లో పరిధిలో 2017లో నేరాలు తగ్గాయని డీఎస్పీ డి.గంగాధరం తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది 1058 కేసులు నమోదు కాగా 600 కేసుల దర్యాప్తు పూర్తి చేశామన్నారు. గతంతో పోలిస్తే హత్య, చోరీలు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి నేరాలు ఇతర కేసులు తగ్గాయని వివరించారు. కార్యక్రమంలో సీఐలు ఆంజనేయులు, వినయ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులతో ప్రత్యేక కలెక్టర్ సమీక్ష

బాపట్ల, న్యూస్‌టుడే : పట్టణంలో జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమ విజయవంతానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్.వెంకటసుబ్బయ్య అన్నారు. కార్యక్రమ నిర్వహణపై పురపాలక అధికారులతో ఆయన శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

'సంక్షేమ ఫలాలు అర్హులకు అందడం లేదు'

పేరలి(కర్లపాలెం): సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. పేరలిలో శనివారం 'మన ఎమ్మెల్యే-మన ఇంటికి' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు ఎమ్మెల్యేను ఎడ్లబండిపై ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కోన మట్లాడుతూ పింఛన్లు అర్హులకు అందడం లేదన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు సిఫారసు చేసిన వారికి మాత్రమే అందుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజాపక్షమే పరమావధిగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, పేరలి ఎంపీటీసీ సభ్యుడు జోగి మీరయ్య, పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు తాతపూడి మనోహర్, సుందరరావు, ఆదాం, కాగిత నాగేశ్వరరావు, రమేష్, యల్లావుల కొండలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి వివరాలు లభ్యం

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల రైల్వేస్టేషన్ సమీపంలోని జమ్ములపాలెం ఆర్వోబీ వద్ద రైలుకింద ఆత్మహత్యకు పాల్పడిన గుర్తుతెలియని వివాహిత వివరాలు లభ్యమయ్యాయి. మృతురాలు గుంటూరు కన్నావారితోటకు చెందిన తలతోటి నిర్మల(44)గా గుర్తించారు. ఆమె ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వివాహిత గర్భసంచిని వైద్యులు ఇటీవల తొలగించారు. పిల్లలు పుట్టలేదన్న బాధతో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరులో ఇంటి నుంచి బయటికి వచ్చిన నిర్మల బాపట్ల చేరుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ప్రాంతీయ ఆసుపత్రిలో ఆమె మృతదేహాన్ని చూసి భర్త సునీల్, బంధువులు గుర్తించారు. బోరునా విలపించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాభాగస్వామ్యానికే జన్మభూమి

బాపట్ల, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాలనలో ప్రజల్ని భాగస్వాములు చేసి గ్రామాలను అభివృద్ధి చేయటమే ధ్యేయంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని ఎంపీపీ మానం విజేత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. తహశీల్దారు, ఎంపీడీవో, ఎంఈవోలతో కూడిన మూడు అధికారుల బృందాలు రోజూ మూడు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తాయని పేర్కొన్నారు. జనవరి 2న తొలిరోజు గుడిపూడి, పూండ్ల, ఈతేరులలో, 3న కేబీపాలెం, కంకటపాలెం, గోపాపురం, 4న చెరువు జమ్ములపాలెం, నరసాయపాలెం, చుండూరుపల్లి, 5న మూలపాలెం, పడమర బాపట్ల, తూర్పుబాపట్ల, 6న స్టూవర్టుపురం, వెదుళ్లపల్లి, జిల్లెళ్లమూడి, 8న అసోదివారిపాలెం, అప్పికట్ల, మర్రిపూడి, 9న మరుప్రోలువారిపాలెం, బేతపూడి, భర్తిపూడి, 10న పిన్నిబోయినవారిపాలెం, ముత్తాయపాలెం, 11న పాండురంగాపురం, మురుకుండపాడులలో జన్మభూమి సభలు ఉంటాయని వివరించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటసుబ్బయ్య, తహశీల్దారు వల్లయ్య, ఎంపీడీవో సుబ్బారావు, సూపరింటెండెంట్ శివయ్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ విజేత

విజయవంతం చేద్దాం

కర్లపాలెం, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎంపీడీవో శరత్‌బాబు, తహశీల్దారు ఎన్వీ ప్రసాదు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. జన్మభూమి నిర్వహణకు 20 గ్రామ పంచాయతీలకుగాను 20 మంది ప్రత్యేక అధికారులను నియమించామని వారు తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు, వీఆర్వోలు విజయకుమార్, పోతురాజు, అబ్రహం, విక్టర్, పంచాయతీ కార్యదర్శులు వసుందర, పార్థసారథి, మాణిక్యమ్మ, సువర్చల తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో షెడ్యూలు ఇదీ..

కర్లపాలెం, న్యూస్‌టుడే : మండల పరిధిలో జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి- మాఊరు 5వ విడత నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పులి శరత్‌బాబు తెలిపారు. మండలంలో రెండు బృందాలుగా అధికారులు ఈ కార్యక్రమం చేపడతారన్నారు. 2న నాగరాజుపాలెం, తుమ్మలపల్లి, 3న దమ్మన్నవారిపాలెం, పేరలిపాడు, 4న దుండివారిపాలెం, పెదగొల్లపాలెం, 5న పేరలి, బోలాయపాలెం, 6న యాజలి, పెదపులుగువారిపాలెం 7న బుద్దాం, నర్రావారిపాలెం, 8న గణపవరం, కొత్తనందాయపాలెం, 9న యేట్రవారిపాలెం, చింతాయపాలెం, 10న పాతనందాయపాలెం, నల్లమోతువారిపాలెం, 11న కర్లపాలెం, సమ్మెటవారిపాలెం గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు.

పూర్తి సమాచారంతో రావాలి..

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో నిర్వహించే 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో గణేష్‌బాబు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ బి.వెంకటసులోచన మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు జన్మభూమి విజయవంతమయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఉపాధ్యక్షురాలు సాంబశివమ్మ, ఈవోపీఆర్డీ సుజాత పాల్గొన్నారు.

'దోషులను కఠినంగా శిక్షించాలి'

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : అందరికీ ఆదర్శప్రాయమైన పవిత్ర గ్రంథాన్ని దహనం చేసి, మసీదులోని ముస్లిం సోదరుడిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ముస్లిం సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్ములపాలెం ఆర్వోబీ వద్ద కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజమహేంద్రవరం మసీదులో మౌజన్ షారూఖ్‌ను కిరాతకంగా హత్య చేయడం, ఖురాన్‌ను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఆదివారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ సయ్యద్ పీర్, నాయకులు బాజీ, ఖలీలుల్లా ఖాన్, అంజుమాన్ కమిటీ ఉపాధ్యక్షుడు జనాబ్ పాల్గొన్నారు.

☛ రాజమహేంద్రవరంలో జరిగిన మసీదు సంఘటనపై విచారణ చేసి తక్షణం చర్యలు తీసుకోవాలని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. ఈ ఘటన ప్రజాసామ్యానికి మాయని మచ్చగా పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు మొహిద్దీన్, రహీమ్, సిరాజ్, సలమాన్, అల్లాబక్షు తదితరులున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు

శ్రీవారికి పాదుకల బహూకరణ

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని త్యాగరాయ నగర్‌లో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూలవిరాట్ విగ్రహానికి వెండి పాదుకలను దాత, భక్తుడు పోకల రాజశేఖరరావు శనివారం అందజేశారు. బెంగళూరుకు చెందిన పోకల వెంకటేశ్వరరావు కుమారుడు రాజశేఖరరావు, హరీషా దంపతులు తయారు చేయించిన పాదుకలను ఆలయానికి బహూకరించారు.



పాదుకలు అందజేస్తున్న దృశ్యం

పబ్లిక్ నోటీసు

[illegible]

351/1B1, 351/1A, 351/1B, 351/2A, 351/2B ... Ac.0.86 Cents [illegible]

విద్యార్థులకు వితరణ

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని, ఆర్థిక అసమానతలు తొలగిపోవడానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సూచించిన విధానాలు నేటి యువత పాటించాలని అంబేడ్కర్ సేవా సమాజం అధ్యక్షుడు జెట్టి జోసఫ్ కోరారు. శారదాపురి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు శనివారం అంబేడ్కర్ సేవా సమాజం ఆధ్వర్యంలో ప్లేట్లు, పలకలు, పెన్సిళ్లు, రాత పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. సాయం సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సమాజం ప్రధాన కార్యదర్శి సీహెచ్ బాబూరావు, ఉపాధ్యక్షుడు అండే రవివరకుమార్, కోశాధికారి జోగి రాజాబాబు, డాక్టర్ చల్లా రామోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలతో పంచాయతీ భవనం

కొండుభొట్లపాలెం(బాపట్ల), న్యూస్‌టుడే : మండల పరిధిలోని కొండుభొట్లపాలెంలో రూ.15 లక్షలతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి కొత్త భవనం నిర్మించారు. గ్రామంలో 98 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశారు. గ్రామస్థుల సహకారంతో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. నేడు పచ్చదనంతో గ్రామం కళకళలాడుతోంది.

ముగిసిన సాధికారమిత్రల శిక్షణ

యడ్లపాడు, న్యూస్‌టుడే : మండలంలోని గత మూడు రోజులుగా వెలుగు ఆధ్వర్యంలో సాధికారమిత్రలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వెలుగు ఏపీఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ సాధికారమిత్ర చేయాల్సిన విధులు, బాధ్యతలు తెలియజేశారు.

చిలకలూరిపేట

దుకాణంలో అగ్ని ప్రమాదం

గణపవరం (నాదెండ్ల), న్యూస్‌టుడే : మండల పరిధిలోని గణపవరంలో శనివారం ధనలక్ష్మి బియ్యం మిల్లు ఎదురు రోడ్డు పక్కన దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. లక్ష్మి అనే మహిళ రేకుల షెడ్‌లో తేనీటి దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఇది మూసి వేసి ఉంది. దీనికి వెనుక భాగంలో కుర్చీలు, సామగ్రి, ఇతర వ్యర్థాలు పడేసి ఉన్నాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళన చెందారు. చిలకలూరిపేట నుంచి వచ్చిన అగ్నిమాపక వాహనం మంటలను అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. నాదెండ్ల పోలీసులు వివరాలు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

పేట.. అన్నింటా విజయబావుటా!

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: క్రీడల్లో ఏఎంజీ పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. క్రీడాకారులకు ప్రత్యేక ఆహారంతో పాటు శిక్షణను కూడా క్రమం తప్పకుండా ఇస్తుండటంతో విద్యార్థులు ఎక్కడకు వెళ్లినా బహుమతులు సాధిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో కావూరులో జరిగిన బాలుర సబ్ జోనల్ పోటీలో 19 బంగారు, 3 వెండి, 3 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఫిబ్రవరిలో పెదనందిపాడు జడ్పీ హెచ్‌ఎస్ బాలుర సెంట్రల్ జోన్ పోటీలలో అథ్లెటిక్స్, గేమ్స్‌లో ఎక్కువ మంది క్రీడాకారులు ప్రతిభ చూపడంతో క్యాస్కెట్(ఓవరాల్ ఛాంపియన్‌షిప్) సాధించారు. జులైలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 12 బంగారు, 2 వెండి, 8 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచారు. అదే నెలలో అనంతపురంలో జరిగిన సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి జట్టు ఎంపిక పోటీలలో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. దీనికి సంబంధించి జాతీయస్థాయి పోటీల్లో కూడా బంగారుపతకం సాధించారు. స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో గుంటూరు బీఆర్ స్టేడియంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో 11 మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీనికి సంబంధించి నవంబరు 13 నుంచి 15 వరకు వైజాగ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో వివిధ విభాగాలలో టి.సాహితి ప్రథమ, ఎం.సాయిశిరీష ద్వితీయ, పి.అనూష తృతీయ బహుమతులు సాధించారు.

క్రీడల్లో పతకాల పంట



సాధన చేస్తున్న క్రీడాకారులు



కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్ పథకం నిధులు మంజూరు కావడంతో పట్టణంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తాగునీటి సమస్యకు పరిష్కారం దొరికింది. గ్రామాల్లో ఉపాధి నిధులతో రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. క్రీడల్లో ఏఎంజీ విద్యార్థులు పలు టోర్నమెంట్‌లలో ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచారు. చిలకలూరిపేట బైపాస్ రహదారి సర్వే పూర్తికావడం సంతోషకరమైన విషయం. ఇక వ్యవసాయం విషయానికొస్తే ఈఏడాది పత్తిని గులాబీ పురుగును ఆశ్రయించడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. నేరాల విషయానికొస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. యడ్లపాడుకు చెందిన తల్లీపిల్లలు నేలబావిలో దూకి చనిపోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. పలు కేసుల్లో పోలీసు అధికారులు పురోగతి సాధించి అవార్డులు అందుకున్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వ్యక్తులు అవార్డులు అందుకున్నారు. మొత్తం మీద ఈ ఏడాది మంచి ఫలితాల సాధనకు దోహదం చేసిందనే చెప్పాలి.

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిన్న చిన్న కథలు, గేయాల ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి పెంచేలా కృషి చేస్తున్నారు చిలకలూరిపేటకు చెందిన బాలల రచయిత దార్ల బుజ్జిబాబు. కథలు రాయడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తూ వారిలో పఠనాసక్తి కలిగిస్తున్నారు.

అవార్డుల బుజ్జిబాబు



అయ్యంకి వెంకటరమణయ్య అవార్డు అందుకుంటూ...

పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతున్న బుజ్జిబాబుకు ఈఏడాది నవంబరు 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో బాలల గోకులం వారిచే బాలలనేస్తం పురస్కారం, అక్టోబరు 14న హైదరాబాద్ త్యాగరాజు గానసభలో డాక్టర్ వేదగిరి రాంబాబు బాలసాహిత్య పురస్కారం అందుకున్నారు. నవంబరు 20 గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ పురస్కారం ఇచ్చారు. డిసెంబరు 29 గుంటూరు ఎన్‌జీవో భవనంలో జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వెలగా వెంకటప్పయ్య మూడో వర్ధంతి సందర్భంగా వెలగా వెంకటప్పయ్య స్మారక సాహిత్య పురస్కారం అందుకున్నారు.

పరి'శోధన'కు పట్టం!



మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న శోభన్‌బాబు(పాతచిత్రం)

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: చిలకలూరిపేట గ్రామీణ వలయాధికారి యు.శోభన్‌బాబు కేసుల పరిశోధనలో జిల్లాలోనే ముందంజలో ఉన్నారు. ఆయన పనితీరుకు ఈ ఏడాది వచ్చిన అవార్డులే నిదర్శనంగా నిలిచాయి. ఐటీసీ గోదాము నుంచి బయలుదేరిన లారీని నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద అపహరించి డ్రైవర్‌ను హత్య చేసి సరకును అపహరించారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ కేసును కూడా తక్కువ సమయంలో ఛేధించారు. దీనికి డీజీపీ సాంబశివరావు నుంచి శోధన అవార్డు అందుకున్నారు. చిలకలూరిపేట పట్టణ శివారు పోతవరం వద్ద చప్టా కింద గోనె సంచిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం కేసును తక్కువ సమయంలో పరిశోధన చేసి నిందితులను పట్టుకోగలిగారు. ఈ కేసులో కూడా శోధన అవార్డు అందుకున్నారు. గణపవరం వద్ద ఎంఎల్ గ్రూప్ కంపెనీ యాజమాన్యాన్ని నక్సలైట్ పేరుతో బెదిరించి నగదు వసూలు చేస్తున్న పొన్నూరుకు చెందిన కౌన్సిలర్, అతని తమ్ముడ్ని చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కూడా శోధన అవార్డు అందుకున్నారు. మురికిపూడి వద్ద యువకుడి హత్య కేసును కూడా ఛేదించి అధికారుల ప్రశంసలు అందుకున్నారు. దీంతో 2017లో ఉత్తమ సీఐ అవార్డును మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

చిటికెలో కేసుల ఛేదన



గ్రామీణ ఎస్పీ అప్పలనాయుడు నుంచి అవార్డు అందుకుంటున్న సీఐ సురేష్‌బాబు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడైనా సంక్లిష్టమైన కేసును ఛేదించాలంటే చిలకలూరిపేట అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు రంగంలో దిగాల్సిందే. నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని ఎంతటి కేసునైనా సులువుగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రత్యేకతను చాటుతున్నారు. 2017లో రూ.10 లక్షల దొంగతనం కేసుకు సంబంధించి రెండు రోజుల్లో నిందితులను పట్టుకున్నారు. దీనికి గ్రామీణ ఎస్పీ అప్పలనాయుడు నుంచి శోధన అవార్డు అందుకున్నారు. పోలిరెడ్డిపాలెం వద్ద గుర్తు తెలియని వృద్ధురాలిని తగులబెట్టిన కేసును కూడా తక్కువ సమయంలో ఛేధించి అవార్డు అందుకున్నారు. వీటితోపాటు ఉత్తమ పర్యవేక్షణ ఎస్‌హెచ్‌వోగా శోభిత అవార్డు కూడా పొందారు. ఎన్నో కేసులను చాకచక్యంగా ఛేదించిన సురేష్‌బాబును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, డీజీపీ సాంబశివరావు పలుమార్లు అభినందించారు. రికవరీ 80 శాతంతో అధికారుల ప్రశంసలు అందుకున్నారు. మొత్తం రూ.40 లక్షలకు రూ.30 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నేరాల శాతం తగ్గించారు. జై జపాలి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పత్తి రైతుకు గులాబి దెబ్బ

యడ్లపాడు, న్యూస్‌టుడే : జిల్లాలోని అత్యంత కీలకమైన పత్తి పంటను ఈఏడాది గులాబీ పురుగు దారుణంగా దెబ్బతీసింది. ఆరంభంలో వర్షాలు బాగుండటంతో పైరు ఏపుగా పెరిగింది. అయితే కాయ లోపల గులాబీ పురుగు ఉద్ధృతి పెరగడంతో దిగుబడి లేకుండా పోయింది. ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి మూడు నాలుగు కింటాళ్లకు పరిమితమైంది. ఎకరానికి రూ.40 వేల వరకు వెచ్చించిన రైతులు కనీసం పెట్టుబడి సైతం దక్కించుకోలేకపోయారు. నాదెండ్ల, యడ్లపాడు మండలాల్లో పెద్దఎత్తున పత్తి పైరును రైతులు దున్నేశారు.



ట్రాక్టర్‌తో పైరును దున్నివేస్తున్న రైతు

తెదేపా నేత మృతికి సంతాపం

మైనంపాడు (నాదెండ్ల): మండల పరిధిలోని మైనంపాడు గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకుడు బొట్ల మస్తానరావు(36) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. నివాస గృహంలో గుండెపోటు రావడంతో కుప్పకూలి మరణించాడని తండ్రి కృష్ణమూర్తి తెలిపారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మస్తానరావు మృతి వార్త తెలుసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు. ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో జీడీసీబీ మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, ఎంపీపీ కాటా సాయిలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు చింతలపూడి నాగలక్ష్మి ఉన్నారు.

ఎస్టీయూ దైనందిని ఆవిష్కరణ



దైనందినిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో లక్ష్మి

చిలకలూరిపేట పట్టణం: స్థానిక సుబ్బయ్యతోటలోని పురపాలకసంఘ కార్యాలయంలో శనివారం ఎస్టీయూ దైనందినిని ఎంఈవో లక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఇనకొల్లు అంకమ్మరావు, కార్యదర్శి ముడావతు బాలునాయక్, నాయకలు సాగర్‌బాబు, వినుకొండ అక్కయ్య, కోటేశ్వరారవు, శ్రీనివాసరావు, వేదమణి, వెంకటస్వామి, అనురాధ పాల్గొన్నారు.

నివేశన స్థలాల కోసం సర్వే

మైదవోలు(యడ్లపాడు): మైదవోలు గ్రామ పరిధిలోని రక్షిత నీటి చెరువుకు సమీపంలో నివేశన స్థలాలకు పంపిణీ నిమిత్తం శనివారం సర్వే చేపట్టారు. యడ్లపాడు మండల సర్వేయర్ వెంకటేశ్వరరావు తన సిబ్బందితో సర్వే ప్రారంభించారు. ప్రారంభించిన కొద్దిసేపటికి సదరు భూమిలో కొంత భాగం తనకు చెందినదని, దానిపై కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నాయని ఎలా సర్వే చేస్తారని ఒకరు ప్రశ్నించారు. వివరాలు తెలుసుకున్న సర్వేయర్ మండల తహశీల్దార్ రాగి రామాంజనేయులు ఆదేశాల మేరకు తాము సర్వే చేపట్టామని తెలిపారు.

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుంటే పోటీ పరీక్షల్లో బాగా రాణిస్తారని చిత్తూరు జిల్లా అటవీశాఖ అధికారి వెంకట నరసింహారావు అన్నారు. చిలకలూరిపేట డీఆర్ఎన్ఎస్‌సీవీఎస్ కళాశాల పూర్వ విద్యార్థి వెంకట నరసింహారావు శనివారం కళాశాలకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపల్ పొట్టి శ్రీరాములు, తెలుగుశాఖ రీడర్ డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు. జె.నాగేశ్వరరావు, రజాక్, అస్మా పాల్గొన్నారు.

ఒంగోలు నుంచి అమరావతికి సైకిల్ యాత్ర

చిలకలూరిపేట గ్రామీణ: రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అఖండ విజయం సాధించాలని కోరుతూ ఒంగోలు నుంచి అమరావతికి చీరాలకు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త గుంటూరు మనోహర్ సైకిల్‌పై యాత్ర చేపట్టారు. శనివారం ఆయన చిలకలూరిపేట మీదుగా అమరావతికి బయల్దేరారు.



సైకిల్ యాత్రలో గుంటూరు మనోహర్

చిలకలూరిపేట

సెలవు రోజుల్లో విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు ఏర్పాట్లు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న విద్యుత్తు కార్యాలయంలో సెలవు రోజు ఆదివారం కూడా విద్యుత్తు బిల్లులు కట్టించుకునేలా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్తుశాఖ ఏడీఈ ఏడుకొండలు తెలిపారు. కార్యాలయం ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటుందన్నారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



అవినీతిపై దద్దరిల్లిన కౌన్సిల్


తెదేపా, వైకాపా కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం


మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి

వాగ్వాదానికి దిగిన అధికార, ప్రతిపక్ష సభ్యులు

10 నిమిషాలు వాయిదా పడిన సమావేశం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశం ప్రారంభమై అజెండా అంశాలు చదువుతుండగా కౌన్సిల్ ప్రతిపక్ష నేత నాయుడు వాసు లేచి గత కౌన్సిల్ సమావేశంలో తెదేపా కౌన్సిలర్లే పురపాలక సంఘంలో అవినీతి జరుగుతుందని ఆరోపించారని.. ఛైర్‌పర్సన్ అది తేలే వరకు అజెండాలను ఆమోదించేది లేదని చెప్పారన్నారు. దీనిపై 33వ వార్డు తెదేపా కౌన్సిలర్ వల్లభనేని నాసరయ్య మాట్లాడుతూ

మున్సిపాలిటీలో జరిగిన పనుల వివరాలను అడిగామని... అవి తీసుకున్న తర్వాత పరిశీలించి అవినీతిపై మాట్లాడతామన్నారు. దీంతో తెదేపా కౌన్సిలర్లు నజరున్నీసాబేగం, విడదల లక్ష్మీనారాయణ లేచి పట్టణ అభివృద్ధికి సంబంధించిన విషయాలను అజెండాలో ఉంచారన్నారు. అజెండాను అమోదించవద్దని చెప్పడం సరికాదన్నారు. గత కౌన్సిల్‌లో అవినీతి ఆరోపణలు చేసిన కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి ఛైర్‌పర్సన్ మాట్లాడారు. 34 వార్డుల కౌన్సిలర్లంతా ఒక కుటుంబంగా భావించి పార్టీలకు అతీతంగా పనులు చేస్తున్నామని తెలిపారు. అవినీతికి ఎక్కడ తావులేదన్నారు. నిందలు వేయడం కాదని.. వాటిని నిరూపణ కూడా చేయాలని కోరారు. ఎలాంటి విచారణకైన సిద్ధంగా ఉన్నామన్నారు. దీంతో ప్రతిపక్ష నేత నాయుడు వాసు మాట్లాడుతూ గతంలో మేము అవినీతి జరుగుతుందని పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లోనే తెలియజేసినా, అధికార సభ్యులు పట్టించుకోలేదన్నారు. అధికార పార్టీవారే అవినీతి జరిగిందని ఆరోపించారు కాబట్టి విచారణ జరిపించాలని పట్టుపట్టారు. దీంతో వైకాపా, తెదేపా కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఛైర్‌పర్సన్ 10 నిమిషాల పాటు సభను వాయిదా వేశారు. అనంతరం తిరిగి సభ ప్రారంభమైన తర్వాత ప్రతిపక్ష నాయకులు అవినీతిపై విచారణ జరపించాలని కోరారు. మున్సిపాలిటీలో మూడు సంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి పనులపై ఇంతవరకు వివరాలు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగిన పనులకు సంబంధించి ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ఫైల్‌ను అందజేశారు. జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమిలో ఏ వార్డులో ఎంత అభివృద్ధి జరిగిందనే దానిపై వివరాలు ఆయా వార్డు ప్రజలకు తెలియజేస్తామన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలోని శ్మశానాలన్నింటినీ కూడా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఒకటో వార్డు కౌన్సిలర్ నాంపల్లి పూర్ణిమ వార్డులో నలుగురు మాత్రమే పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని, కార్మికులను పెంచాలని కోరారు. దీనికి సంబంధించి పారిశుద్ధ్య అధికారి ఎ. రామచంద్రరావు మాట్లాడుతూ మైక్రోప్యాకెట్లు తయారు చేస్తున్నామని ఈ విధానంపై పనులు చేస్తే పారిశుద్ధ్య సమస్యలు తొలగిపోతాయన్నారు. 12వ వార్డు కౌన్సిలర్ సాపా సైదావలి రోడ్డు వేయాలని కోరారు. క్రిస్మస్ పండగ సందర్భంగా తూర్పుమాలపల్లిలో కాల్వల నిర్మాణం, పారిశుద్ధ్య చర్యలను చేపట్టిన అధికారులకు, ఛైర్‌పర్సన్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం అజెండాలోని 2, 9, 17 అంశాలను మినహా అన్నింటిని అమోదిస్తున్నామని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. సమావేశంలో డీఈ శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పరిధిలో సెక్షన్-30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నందున డిసెంబరు 31 నుంచి ఎలాంటి ర్యాలీలు సభలకు అనుమతి లేదని చిలకలూరిపేట గ్రామీణ సీఐ యు.శోభన్‌బాబు అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత రోడ్ల మీద సంచరించరాదన్నారు.

యడ్లపాడు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా నిఘాను ఏర్పాటు చేశామని ఎస్సై పి.కోటేశ్వరరావు శనివారం తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో 30 పోలీస్ యాక్టు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలైన మైదవోలు, వంకాయలపాడు, యడ్లపాడు, బోయపాలెం గ్రామాల్లో పికెటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

గ్రంథాలయానికి గ్రామస్థుల వితరణ

జగ్గాపురం(యడ్లపాడు), న్యూస్‌టుడే: జగ్గాపురం శాఖ గ్రంథాలయానికి గ్రామవాసి కొండెపాగ ఏసోబు సీలింగ్ ఫ్యాను వితరణ చేశారు. పోపూరి అంజయ్య, దేవుడు హనుమయ్య, పోపూరి వీరరాఘవయ్య, గొట్టిపాటి రాంబాబు, శ్రీనివాసరావు ట్యూబులైట్లు అందజేశారు. గ్రంథాలయ పాలకుడు గిరీష్‌కుమార్, సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

జన్మభూమి నిర్వహణపై సమీక్ష

నాదెండ్ల, న్యూస్‌టుడే: 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి నిర్వహిస్తారని తహశీల్దారు మేడూరి శిరీష తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాశయ్య మాట్లాడుతూ మండల, గ్రామస్థాయిలో కార్యక్రమ నిర్వహణపై ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, ఎంఈవో ఆంజనేయులు, ఏపీవో పుష్పరాజు పాల్గొన్నారు.

పాఠశాలకు బల్లల అందజేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బయ్యతోటలోని బీఎంఎంఆర్ పురపాలకసంఘ ప్రాథమిక పాఠశాలకు ఏరిస్ అగ్రో సంస్థ(ముంబాయి) శనివారం బెంచీలను అందజేసింది. ఈసందర్భంగా పురపాలకసంఘ ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పేద విద్యార్థుల కోసం బెంచీలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, కౌన్సిలర్ ఆరీఫా, ఏరీస్ ఆగ్రో సంస్థ మేనేజర్ ఎస్.సుందరరాజు, పుసులూరి శంకరరావు పాల్గొన్నారు.

ఆదాయం పెంచేలా కృషి

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో యార్డు ఆదాయం పెంచేలా పాలక మండలి కృషి చేస్తుందని యార్డు ఛైర్మన్ విడదల లక్ష్మినారాయణ అన్నారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డులో శనివారం పాలక మండలి సమావేశం జరిగింది. గత నవంబరు నెలలో రూ.52.42 లక్షలు ఆదాయం రాగా రూ.21.07 లక్షలు ఖర్చయిందన్నారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి యం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

సందెపూడి(యడ్లపాడు), న్యూస్‌టుడే: మండలంలోని సందెపూడి ఉన్నత పాఠశాలకు గణేశునివారిపాలెం గ్రామానికి చెందిన బొల్లినేని సదాశివరావు కుమారుడు కోమల్‌చంద్ పాఠశాలకు కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రంగారావు, శ్రీనివాసరావు, అనురాధ, హేమలత, ఆదినారాయణ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఘాట్‌రోడ్డు


చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం బొప్పూడి కొండ ఘాట్ రోడ్డుకు సంబంధించి శనివారం నరసరావుపేట ఆర్డీవో జి.రవీంద్ర గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ విచారణ నిర్వహించారు. చిలకలూరిపేట పండరీపురానికి చెందిన కేఎల్.మోహన్ అనే వ్యక్తి మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ నిర్వహిస్తునట్లు ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు అంశాలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. గ్రానైట్ సంస్థలకు అనుమతి ఇస్తే వారు చేసే పేలుళ్లతో తమ ఇళ్లు దెబ్బతింటున్నాయని, కంకర మిల్లుల నుంచి వచ్చే కాలుష్యం ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొండపైకి ఎలాంటి అనుమతులు లేకుండా రహదారి వేశారని, ఇది ప్రమాదకరమని తెలిపారు. ప్రభుత్వం ఆర్అండ్‌బీ ద్వారా ఘాట్‌రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి అనంతరం నిధులు మంజూరు చేసేలా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో కృషి చేస్తామని గ్రామ సర్పంచి పూసల హరిబాబు అన్నారు. గుంటు సుబ్బారావు అనే రైతు మాట్లాడుతూ బొప్పూడి ఆలయాలకు సంబంధించిన భూములు ఎవరికీ ఇవ్వడానికి లేదన్నారు. వివరాలు నమోదు చేసుకున్న ఆర్డీవో జనవరి 22న మానవహక్కుల కమీషన్ ముందు అభిప్రాయాలను తెలియజేస్తానన్నారు. ఆర్డీవోతో పాటు గుంటూరు దేవాదాయశాఖ సహాయ సంచాలకులు కె.బి.శ్రీనివాసరావు, చిలకలూరిపేట తహశీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, ఈవో ఆర్.సాయిబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో రవీంద్ర

కళాత్మకంగా నూతన సంవత్సర కేకులు

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో చిలకలూరిపేట బేకరీ దుకాణాల్లో రకరకాల కేకులను సిద్ధం చేస్తున్నారు. 2018కి స్వాగతం పలుకుతూ వివిధ రకాల ఆకృతులతో వీటిని తయారు చేశారు. ఇప్పటికే కొంతమంది ఆర్డర్లు ఇవ్వడంతో ఆ మేరకు కేకుల తయారీలో బేకరి నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: స్థానిక మోడరన్ స్టెల్లార్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, 1, 2, 3 తరగతుల విద్యార్థులు బంతి, చామంతి, మందారం, గులాబి, మల్లె, తామర, పొద్దుతిరుగుడు, జాజి, రంగు రంగుల చామంతులు, మందారాలు అన్ని రంగుల గులాబీలు, గడ్డి పువ్వులు, ఇతర రకరకాల పూలను తీసుకువచ్చి అందంగా అలంకరించారు. కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల డైరెక్టర్ చేబ్రోలు మహేష్, మస్తాన్‌రావు చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.







కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తయారు చేసిన కేకులు



పేకాట స్థావరంపై దాడి.. ముగ్గురి అరెస్టు

కేసానపల్లి (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని కేసానపల్లి రైల్వే గేటు సమీపంలో ఉన్న పేకాట స్థావరంపై శనివారం పోలీసులు దాడులు చేశారు. అక్కడ రూ.1700ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏఎస్సై తోట వెంకటేశ్వరరావు చెప్పారు.

ఏదీ సమస్యల ప్రస్తావన...?

✧ తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

✧ శాఖల పనితీరుకే పరిమితమైన అధికారులు

మాచవరం, న్యూస్‌టుడే : మండల పరిషత్తు సర్వసభ్య సాధారణ సమావేశం దానురాను మొక్కుబడిగా మారింది. సమావేశం ఎప్పుడు అయిపోతుందా.. అని అందరూ ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. మండలంలో ఎన్నో సమస్యలున్నా, ఓ ఒక్కరూ ప్రస్తావించిన పాపాన పోలేదు. మూడు నెలలకో సారి నిర్వహించాలనే నిబంధనతో ఈ సమావేశం నిర్వహించినట్లు అర్థమవుతోంది. అధికారులకు కూడా తమ శాఖల పనితీరును వివరించటానికి ఇదో వేదికగా మారింది. శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన సాధారణ సమావేశం అచ్చం ఇలాగే జరిగింది. తొలుత ఎంపీడీవో దాసరి రాంబాబు మాట్లాడుతూ.. వచ్చే నెల 2 నుంచి 11వరకు ఐదో విడత 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, దీనిలో ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రసంగం, ప్రతిజ్ఞ, జాతీయగీతం ఆలపిస్తామని చెప్పారు. రోజుకో అంశంపై చర్చ ఉంటుందన్నారు. అనంతరం వ్యవసాయం, వెలుగు, ఉపాధి, ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక, గృహ నిర్మాణ, చిన్న నీటిపారుదల, విద్యుత్తు, రెవెన్యూ శాఖ అధికారులు తమ శాఖల ప్రగతి గురించి మాట్లాడారు. మధ్యలో వెలుగు ఏపీఎం చంద్రబాబు 'చంద్రన్న బీమా పథకం' గురించి మాట్లాడుతున్నప్పుడు.. మోర్జంపాడు ఎంపీటీసీ సభ్యుడు మారం నరసింహారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రన్న బీమా నగదు అందిస్తున్నప్పుడు స్థానిక సర్పంచి, ఎంపీటీసీ సభ్యులను పిలవకుండా ఎవరి చేతనో పంపిణీ చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటివి మోర్జంపాడులో ఆరేడు జరిగాయని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు ఏపీఎం, ఎంపీడీవో అంగీకరించారు. చివర్లో గందరగోళం ఏర్పడినప్పుడు వచ్చే సమావేశంలో ప్రజాప్రతినిధులు మినహా ఇతరులను లోపలికి అనుమతించే ప్రసక్తే లేదని తేగేసి చెప్పారు. అనంతరం సభ ముగించారు. సమావేశంలో మండల పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు కత్తి సరోజని, వంకాయల విజయలక్ష్మి, తహశీల్దారు తుపాకుల మస్తాన్, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ శేషగిరిరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, జన్మభూమి కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రాంబాబు



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

డీఈడీ కళాశాలలో కొత్త సంవత్సర వేడుకలు

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని నడికూడి మేజరు పంచాయతీ ఇరికేపల్లిలోని శ్రీసాయి డీఈడీ కళాశాల విద్యార్థులు శనివారం వంటల ప్రదర్శన (ఫుడ్ ఫెస్టివల్) ఏర్పాటు చేశారు. 2017కు వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలుకుతూ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ ఇళ్ల వద్ద వివిధ రకాల వంటలను తయారు చేసుకొని తీసుకువచ్చారు. వాటిని ప్రదర్శించి నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు. కేకు కోసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, బీఈడీ, డీఈడీ చేసిన సీనియర్లకు ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు రావాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. దీనిలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోలా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కోలా రాధికారెడ్డి, అధ్యాపకురాలు ఆషాలతతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వంటల ప్రదర్శన

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

పిడుగురాళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం 31వ తేదీ రాత్రి పిడుగురాళ్ల పట్టణ బజార్లలో గుంపులు గుంపులుగా తిరుగుతూ, బైకులకు సైలెన్సర్లు తొలగించి మోత చేస్తూ ప్రజలకు ఇబ్బందులను గురిచేయవద్దని పిడుగురాళ్ల పట్టణ ఎస్‌హెచ్ఓ హనుమంతరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణాలు, కాఫీ, టీ హోటళ్లు కూడా మూసివేయాలన్నారు. ఆటోలు, చిన్నకార్లు, బజాజ్‌లపై రాత్రి సమయంలో తిరగరాదని, ప్రజలను ఎలాంటి ఇబ్బంది కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గ్రామాల్లో కూడా గస్తీ నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామన్నారు. వీరాపురం నుంచి కొండమోడు జంక్షన్, జూలకల్లు, గుత్తికొండ క్రాస్‌రోడ్డు, పట్టణంలోని ఐలాండు కూడలి, పోలీస్‌స్టేషన్ కూడలి, బస్టాండు, రైల్వేస్టేషను ప్రాంతాల్లో బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు చేపట్టినా చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. పట్టణ, మండల ప్రజలంతా సంతోషంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు.



ఎస్‌హెచ్‌వో హనుమంతరావు

పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

మాదినపాడు (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని మాదినపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు శనివారం తమ వంతు తోడ్పాటు అందించారు. ఇక్కడ చేసిన ప్రధానోపాధ్యాయురాలు ముడి సుజ్ఞానమ్మ ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. అదేవిధంగా మరో ఉపాధ్యాయురాలు కొండమోది మౌనిక కారంపూడి మండలం చినగార్లపాడు పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో పాఠశాల అభివృద్ధికి వారిద్దరూ తమ చేయూత ఇచ్చారు. దీనిలో భాగంగానే రూ.12 వేలతో ఒక కంప్యూటర్ డెస్క్, టేబుల్, ప్రధానోపాధ్యాయుని కుర్చీ, మరో ఐదు ప్లాస్టిక్ కుర్చీలను పాఠశాలకు బహూకరించారు. వాటిని ఉపాధ్యాయులకు అందజేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నారాయణపురంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాల్లో భాగంగా స్టడీ మెటీరియల్‌ను బహూకరించారు. కార్యక్రమాల్లో ఆ సంఘ నేతలు షేక్ మస్తాన్‌వలి, వట్టెపు నాగేశ్వరరావు, పప్పుల సత్యానందరావు, పెరల్సన్, బండ్ల ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కుల పంపిణీ

మాచవరం, కొత్తపాలెం(మాచవరం), న్యూస్‌టుడే : పశుగ్రాసం పెంచుకునే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 'ఊరూర పశుగ్రాస క్షేత్రాల' పేరుతో ఎకరాకు రూ.20వేలు అందజేస్తోంది. అందులో భాగంగా శనివారం మాచవరం, కొత్తపాలెంలోని రైతులకు రెండో విడత కింద రూ.5వేలు విలువగల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు చల్లాపల్లి నరసింహారావు, పుసులూరి రామయ్య, వంకాయల రామారావు, తాడిగిరి రాంబాబు, మాలపాటి మల్లయ్య, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, వైద్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగి పదవీ విరమణ

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని నడికూడి మేజరు పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పగడాల కోటేశ్వరరావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు గ్రామ సర్పంచి బుర్రి విజయకుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీడీవో కృష్ణకుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు షేక్ నజీర్, ఎంపీటీసీ సభ్యురాలు తోట రజని, చిన్న నీటిపారుదలశాఖ ఏఈ మురళీమోహన్, కార్యదర్శులు గుండ్రెడ్డి కోటేశ్వరరావు, విజయకుమార్, నాగెండ్ల రత్నం, ముక్కంటి, మంగేశ్వరరావు, నేతలు అక్కినపల్లి బాలయ్య, బండి శ్రీనివాసరావు, వట్టెపు సుందరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం కోటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న నేతలు, అధికారులు

'చంద్రన్న బీమా' నగదు అందజేత

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన రాగిడి ప్రభాకరరావు (51) శుక్రవారం విషజ్వరంతో చనిపోయాడు. అతను చంద్రన్న బీమా పథకంలో చేరి ఉండటంతో ప్రభుత్వం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు మంజూరు చేసింది. అందుకు సంబంధించిన నగదును శనివారం ఎంపీటీసీ సభ్యుడు చల్లాపల్లి నరసింహారావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో తాడిగిరి రాంబాబు, శ్రీనివాసరావు, బీమా మిత్ర దేరంగుల రాధ పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు అభినందనలు

గురజాల, న్యూస్‌టుడే : రెంటచింతలలో జరిగిన యూత్ పోటీల్లో గురజాల జె.ఆర్.ఆర్.నవోదయ జూనియర్ కళాశాల విద్యార్థినులు మంచి ప్రతిభ చూపారు. పలు ఆటల్లో ప్రథమస్థానం సాధించారు. త్రోబాల్, ఖోఖో ల్లో మొదటి బహుమతి, డార్జిబాల్, సోలో డాన్స్‌ల్లో రెండో బహుమతి సాధించారు. వీరిని గురజాల సీఐ వై.రామారావు, కళాశాల డైరెక్టర్లు పోటు సుబ్బారావు, పేరం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పోటు నాగేశ్వరరావు, నెల్లూరి మల్లయ్య, గంగినేని నాయుడమ్మలు అభినందించిన వారిలో ఉన్నారు.

'బాల్య వివాహాలను అరికడతాం'

పిడుగురాళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాలను అరికడదామని వెలుగు సాధికార మిత్రలు ప్రతిజ్ఞ చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఉన్న వెలుగు కార్యాలయంలో వెలుగు ఆధ్వర్యంలో మూడు రోజులుగా సాధికార మిత్రలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరిరోజు శిక్షణ కార్యక్రమానికి ప్రాంతీయ కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మి హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సాధికార మిత్రలు పనిచేయాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా మిత్రలు ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో ఎంపికైన వారు.. ఆయా గ్రామాల్లో తమకు నిర్దేశించిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా.. లేవో చూసి అర్హులకు ఆ ఫలాన్ని అందించే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సేవాభావంతో తమ బాధ్యతలు నిర్వహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏపీవో బాలస్వామి, మండల సమాఖ్య బాధ్యులు, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సాధికారమిత్రలు

వాసవి సేవా సమితి అధ్యక్షునిగా మునేశ్వరరావు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణ వాసవీ సేవా సమితి అధ్యక్షునిగా గజవల్లి వెంకట నాగ మునేశ్వరరావును నియమించారు. శనివారం పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో సేవా సమితి సభ్యులు సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. వ్యవస్థాపక అధ్యక్షునిగా కొత్త వెంకట చలపతిరావు, సేవా సమితి అధ్యక్షునిగా గజవల్లి వెంకట నాగ మునేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కట్టమూరి నాగేశ్వరరావు, కొత్త లక్ష్మీనారాయణ, కొప్పరావూరి వెంకటేశ్వరరావు, యేలూరి శ్రీనివాసరావు, కొనకొండ్ల శంకరరావు, కార్యదర్శులుగా కరలపాటి సుబ్బారావు, కొలిపాకల పూర్ణచంద్రరావు, దాచేపల్లి మధుబాబు, యేచూరి వెంకటేశ్వర్లు, ఊటుకూరి మణికంఠలను ఎంపిక చేశారు.



ఆదివారమూ విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని విద్యుత్తు కార్యాలయాల్లో ఆదివారం కూడా బిల్లులు చెల్లించవచ్చునని ఎ.ఇ. వసంతరావు చెప్పారు. వినియోగదారులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల్లోపు విద్యుత్తు బిల్లులు చెల్లించ వచ్చని పేర్కొన్నారు. వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి బిల్లులు చెల్లించాలని కోరారు.

గురజాల

బాలికలు అన్ని రంగాల్లో ముందంజ



మాట్లాడుతున్న కె.వి.సత్యవతి



క్రీడాజ్యోతితో ఎస్.హెచ్.ఒ ,బాలికలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో చదివే బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.వి. సత్యవతి చెప్పారు. శనివారం పిడుగురాళ్ల లోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో చదివే బాలికలకు క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ బాలికల్లో అక్షరాస్యతా శాతం పెంచడానికి, డ్రాప్ అవుట్లను తగ్గించటానికి కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాలయాల్లో చదివే బాలికలు ఒలింపియాడ్ పోటీల్లో కూడా బహుమతులు సాధించారని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఆర్డీవో ఇ.మురళీ మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో సత్తాచాటాలని కోరారు. ఎస్. హెచ్.ఒ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి గతంలో ఒక్క శాతం రిజర్వేషన్ ఉండేదని, దానిని ఇప్పుడు మూడుశాతానికి పెంచారని చెప్పారు. ముందుగా సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి ప్రాజెక్టు ఆఫీసర్ కె.వి.సత్యవతి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత జ్యోతి వెలిగించి మార్చ్‌ఫాస్టును నిర్వహించారు. అనంతరం బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.. క్రీడా జ్యోతిని ఎస్. హెచ్.ఒ హనుమంతరావు వెలిగించగా, క్రీడాకారిణులు దానిని పట్టుకొని ఆవరణ చుట్టూ పరుగులు తీశారు. ఈ పోటీలకు 24 కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాలు నుంచి 700మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.రవిబాబు, పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ వల్లెపు ఎల్లారావు, అంబటి హనుమంతురావు, జి.సి.డి.ఒ రోజ్‌ల్యాండ్, ఎ.ఎం.ఒ మోజెస్, అసిస్టెంట్ జీసీడీవోలు ప్రభాకర్, శ్రీలక్ష్మి, ఎంఈవో బి.మల్లికార్జునశర్మ, క్రీడా కన్వీనరు సిహెచ్.నాగరాజు, కౌన్సిలర్లు వేముల సాంబయ్య, పణితి రవి, గొంట్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు కె.రామతులశమ్మ, పలుకూరి సౌభాగ్యరాజు, ఇమ్మానియేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



రంగుల చీరలతో బాలికల విన్యాసం



కబడ్డీ ఆడుతున్న బాలికలు

4 నుంచి ఆరోగ్యం అందరి బాధ్యత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధ్యక్షురాలు భవనాసి హైమావతి చెప్పారు. శనివారం పురపాలకసంఘం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో కమిషనరు కె.శివరామిరెడ్డి మాట్లాడుతూ జనవరి 4వ తేదీ నుంచి ఆరోగ్యం అందరి బాధ్యత అనే కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. వార్డులో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముందుగా కౌన్సిలరు షేక్ జలాలుద్దీన్ మాట్లాడుతూ 23వ వార్డులోని చింతాల డొంకలో డ్రెయినేజీ పారుదల సక్రమంగా లేక మురుగునీరు బోరుబావుల్లోకి వస్తుందని చెప్పారు. ఆ ప్రాంతంలో డ్రెయినేజీని నిర్మించాలని కోరారు. వార్డుల్లో చెత్తను సక్రమంగా తీయటం లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు అడుగులకే కుళాయిలు వేస్తున్నారని, కొన్ని చోట్ల యాభైఇళ్లు ఉన్నా కుళాయిలు వేయటం లేదని ఆరోపించారు. 12వ వార్డు కౌన్సిలరు కె.వరలక్ష్మీ మాట్లాడుతూ ఎర్రవాగుపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలోపు వారధిని నిర్మాణం చేయాలని కోరారు. కౌన్సిలరు భవనాసి యల్లారావు మాట్లాడుతూ ఐలాండ్ సెంటరులో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలను తొలగించి వాటిని ఆర్‌అండ్‌బి బంగ్లా ఎదురు ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సభ్యులంతా వాటిని తొలగించటానికి ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు మాట్లాడుతూ ఐలాండ్‌సెంటరులో ఉన్న ఎన్టీఆర్, వై.ఎస్ విగ్రహాలను కూడా తొలగించి బంగ్లా దగ్గర ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో ప్రధానరోడ్డులో నిర్మాణం చేసిన మురుగునీరు పారుదల కాల్వను పూడ్చివేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, డి.ఇ ఎర్రినాయుడు, టి.పి.ఎస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి

గురజాల, న్యూస్‌టుడే : అధికారులంతా సమన్వయంతో పనిచేసి 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్డీవో ఇ.మురళి కోరారు. గురజాల మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జనవరి 3 నుంచి గ్రామాల్లో జరిగే సభలకు అధికారులంతా హాజరు కావాలని వివరించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రతి పథకాన్ని అమలు చేస్తున్న అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి విజ్ఞాపన పత్రాన్ని తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్న నేపథ్యంలో అధికారులు కూడా చిత్తశుద్ధితో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి అంశం 'జన్మభూమి'లో ఉండాలని కోరారు. ఎంపీడీవో మేరీకమలమ్మ మాట్లాడుతూ మండల స్థాయిలో అధికారులు తమ ప్రగతి నివేదికలను వెంట తెచ్చుకోవాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ డి.వెంకటేశ్వర్లు, ఎ.ఎస్.డబ్ల్యు.ఒ.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో, పక్కన ఎంపీపీ చంద్రమ్మ

పిడుగురాళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్త ఏడాది జనవరి 2 నుంచి జరగబోయే జన్మభూమి గ్రామసభలను సంక్రాంతి పండుగను తలపించేలా విజయవంతం చేసేందుకు అందరం కృషి చేద్దామని ఆర్డీవో మురళి అన్నారు. పిడుగురాళ్ల మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో జన్మభూమి సభల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామసభల్లో ఆయా గ్రామస్థులంతా పాల్గొనేలా చేయాలని కోరారు. గురజాల నియోజకవర్గంలోనే మరుగుదొడ్ల నిర్మాణంలో పిడుగురాళ్ల ముందంజలో ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ, తహశీల్దారు రవిబాబు, ఎంపీడీవో పాండు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐదో విడత పై సమీక్ష

దాచేపల్లి: జనవరి 2 నుంచి జరగనున్న ఐదో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంపై శనివారం నేతలు, అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ఎంపీపీ అంబటి నవకుమార్ అధ్యక్షత వహించారు. ఆర్డీవో మురళీ మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చిన అన్ని రకాల దరఖాస్తులపై చర్చించారు. తాజాగా జరగనున్న ఐదో విడత సభల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు తీసుకోవాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సాధికార మిత్రలకు జరుగుతున్న శిక్షణ తరగతులకు కూడా హాజరయ్యారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి పని చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. తహశీల్దార్ దేవిశెట్టి మల్లికార్జునరావు, ఎంపీడీవో కృష్ణకుమారి, ఈఓపీఆర్డీ శివరావు, ఏపీఎం ఉషశ్రీ, ఏపీఓ వెంకటేశ్వర్లు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు షేక్ నజీర్, డీసీ అధ్యక్షులు నర్రా పుల్లయ్య, చింతపల్లి హసన్ అహమ్మద్, దాచేపల్లి, నడికూడి సర్పంచులు షేక్ చాంద్‌బీ, బుర్రి విజయకుమార్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. రెండు కార్యక్రమాల్లో వీఆర్వోలు, కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

నరసరావుపేట

మహిళాభ్యుదయానికి పాటుపడాలి

గ్రామీణ నరసరావుపేట, న్యూస్‌టుడే: సాధికార మిత్రలు మహిళాభ్యుదయానికి పాటుపడాలని ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అన్నారు. సాధికార మిత్రలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమానికి శనివారం హాజరై మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీని త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: గాంధీపార్కు సమీపంలో నిర్మిస్తున్న ఆర్‌యూబీని రైల్వే, మున్సిపల్ అధికారులు త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆర్‌యూబీని శనివారం ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, పార్టీ నేతలు పరిశీలించారు. వల్లెపు నాగేశ్వరరావు, ఓబుల్‌రెడ్డి, అక్తాబ్, కౌన్సిలర్లు మీరావలి, రమణారెడ్డి, రెహమాన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. భాజపా నేతలు ఆర్‌యూబీ నిర్మాణాన్ని పరిశీలించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లెపు కృపారావు, వెంకట కోటేశ్వరరావు, కిరణ్, వినోద్, మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌యూబీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పల్లె రహదారులకు మహర్దశ

రూ.58 కోట్ల వ్యయంతో సాగుతున్న పనులు

నరసరావుపేట, న్యూస్‌టుడే

పల్లె రహదారులకు మహర్దశ పట్టింది. శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చొరవతో సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో రూ.58 కోట్ల నిధులతో రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటిదాకా ఉన్న చిన్నదారులన్నీ ఇక కనిపించవు. అంతా డబుల్ లైన్లు, పది మీటర్ల రహదారులే వాహనదారులకు అందుబాటులోకి రాబోతున్నాయి. ఇప్పటికే పనులు చాలా వరకు నడుస్తున్నాయి. 2018లో రహదారులన్నీ సంపూర్ణంగా పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. నరసరావుపేట నుంచి సత్తెనపల్లి రహదారి ఇప్పటి దాకా సమస్యాత్మకమే. ఈ రహదారిని పది మీటర్ల రోడ్డుగా వెడల్పు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ.26 కోట్ల నిధులు సభాపతి మంజూరు చేయించారు. రెండు పురపాలక సంఘాల మధ్య 20కి.మీ. మాత్రమే దూరం. ఇప్పుడున్న రహదారిలోనే ఎక్కడా ఆగకుండా వెళితే అరగంట వ్యవధిలో నరసరావుపేట నుంచి సత్తెనపల్లి వెళ్లవచ్చు. తాజాగా పది మీటర్ల వెడల్పుతో భారీగా రహదారి నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో రెండు పట్టణాల మధ్య ప్రయాణ సమయం ఇంకా తగ్గిపోయే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. రహదారి పక్కనున్న భారీ వృక్షాలకు ఎలాంటి ప్రమాదం లేకుండా నూతన రహదారిని నిర్మిస్తున్నారు. సుమారు రూ.6 కోట్ల నిధుల మేర పనులు ఇప్పటికి పూర్తయ్యాయి.



సాతులూరు-చల్లగుండ్ల మార్గంలో సాగుతున్న పనులు



చప్టా స్థానంలో ఏర్పాటైన వంతెన

సాతులూరు నుంచి నకరికల్లు

చిలకలూరిపేట నియోజకవర్గం సాతులూరు నుంచి సత్తెనపల్లి నియోజకవర్గం చల్లగుండ్ల వరకు నరసరావుపేట మీదుగా డబుల్ లైన్ రోడ్డు నిర్మిస్తున్నారు. గతంలో ఇది సింగిల్ లైన్ రోడ్డుగా ఉండేది. మధ్యలో అనేకచోట్ల వాగులకు అప్పట్లో చప్టాలు నిర్మించి రోడ్డు వేశారు. ఇప్పుడు వాటి స్థానంలోనే వంతెనలు కూడా నిర్మిస్తున్నారు. రూ.22 కోట్ల నిధులతో పనులు ప్రారంభించారు. 20కి.మీ. దూరం రహదారి నిర్మాణం చేస్తున్నారు. దాదాపుగా రూ.10 కోట్ల మేర పనులు ఇప్పటివరకు చేశారు. సాతులూరు, పెద్దరెడ్డిపాలెం, ములకలూరు, కె.ఎం.అగ్రహారం, పమిడిపాడు, కండ్లగుంట, చీమలమర్రి మీదుగా నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామానికి బస్సులు తిరుగుతాయి. ఇకనుంచి ఈ రహదారిలో పల్లెవాసులు నరసరావుపేట వచ్చి గుంటూరు వెళ్లే బస్సుల కోసం ఇబ్బందులు పడకుండా చల్లగుండ్లలోనే బస్సు ఎక్కితే పల్లెటూళ్లమీదగానే గుంటూరు వెళ్లే అవకాశం ఉంది. ఆర్టీసీ అధికారులు బస్సు నడిపితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

రొంపిచర్లకు ఇబ్బంది లేదు

నరసరావుపేట నుంచి రొంపిచర్ల వద్ద అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి ఎక్కాలంటే ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేవు. గతంలోనే రొంపిచర్ల నుంచి డబుల్ లైను రహదారి నిర్మించారు. ఇప్పుడు తాజాగా అల్లూరివారిపాలెం నుంచి అచ్చయ్యపాలెం వరకు రూ.10 కోట్ల నిధులతో రహదారి నిర్మిస్తున్నారు. భారీగా సైడ్ కాల్వలు కూడా నిర్మాణం చేస్తున్నారు. ఇదికూడా వచ్చే ఏడాది పల్లె ప్రజలకు అందుబాటులోకి రాబోతుంది. ఇటీవలే పనులు ప్రారంభించిన నేపథ్యంలో సుమారు రూ.కోటిపైగా నిధులతో పనులు ఇప్పటి వరకు సాగినట్లు సమాచారం. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే రొంపిచర్ల మండలంలో ఉన్న గ్రామాల ప్రజలంతా ఇక ఎలాంటి ఇబ్బందులు లేకుండా నరసరావుపపేట రావచ్చు.



సత్తెనపల్లి రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న యంత్రాలు



ఇక్కుర్రు వద్ద సైడ్‌కాల్వల నిర్మాణం

తాగి వాహనాలు నడిపితే కేసులు: డీఎస్పీ

నరసరావుపేట పట్టణం,న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని డీఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. గ్రామీణ పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31వ తేదీన నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ పట్టణాల్లో 30 పోలీసు యాక్ట్ అమలలో ఉంటుందన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 15 పోలీసు స్టేషన్ల పరిధలో 40 చోట్ల తనిఖీలు చేసేందుకు రంగం సిద్ధం చేశామని తెలిపారు. ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. అనుమతులు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు. మద్యం దుకాణాలు, బార్‌అండ్ రెస్టారెంట్లు 31 రాత్రి త్వరితగతిన మూసివేయాలని వ్యాపారులకు సూచించామన్నారు. సీఐలు శివప్రసాదు, సురేంద్రబాబు, ప్రభాకర్, ఎస్సైలు బ్రహ్మం, లోకనాధం, ఉజ్వల్, శిక్షణ ఎస్సై భాస్కర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: విద్యుత్తు కార్యాలయంలో ఆదివారమూ బిల్లులు చెల్లించవచ్చని ఏడీఈ రాంబొట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గోడపై నుంచి పడి వ్యక్తి మృతి

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: గోడపై కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు జారీ పడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు ప్రకాష్‌నగర్‌లోని బస్టాండ్ వెనుకవైపున హోటల్‌లో పనిచేస్తున్న ఆంజనేయులు(45) గోడపై కూర్చొని జారీ పడ్డాడు. ప్రమాదంలో తలకు తీవ్రగాయమైంది. 108 సిబ్బంది ఏరియా వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆంజనేయులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లికి చెందినవాడని, కొంతకాలంగా ఇక్కడ హోటల్‌లో పనిచేస్తున్నట్లు తెలిసింది.

అంటరానితనాన్ని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

నల్లగార్లపాడు(రొంపిచర్ల,) న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎవరైనా అంటరానితనాన్ని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఉప తహశీల్దార్ నాగుల్‌మీరా అన్నారు. నల్లగార్లపాడు ఎస్సీ కాలనీలో శనివారం సాయంత్రం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. వీఆర్వో కోటేశ్వరరావు, అనిల్, పోలీస్ సిబ్బంది, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏడాదికి ముందస్తు స్వాగతం



నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2018 ఆకారంలో చిన్నారులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్ల మండలంలో నూతన ఏడాది సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం పాఠశాలలకు సెలవు కావటంతో శనివారం ఆయా పాఠశాలలు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. రొంపిచర్లలోని సెయింట్ ఫిలోమినాస్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరం రాకను పురస్కరించుకొని 2018 ఆకారంలో కూర్చున్నారు. అనంతరం కేకు కోసి సందడి చేశారు.

ముగిసిన సాధికార మిత్రల శిక్షణ తరగతులు

రొంపిచర్ల: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న సాధికార మిత్రల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. రోంపిచర్ల నిర్వహించిన శిక్షణ తరగతులకు ఎంపీపీ ఎం.రామారావు, ఎంపీడీవో మాథ్యూబాబు హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సాధికార మిత్రలు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం భరత్‌కుమార్ మాట్లాడారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రతిబింబించేలా జన్మభూమి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధి ప్రతిబింబించేలా 5వ విడత జన్మభూమి-మాఊరు జరగనున్నందున మండలస్థాయి ఉద్యోగులందరూ తమ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారాన్ని వెంటనే అందజేయాలని ఎంపీపీ ఎం.రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమ నిర్వహణపై మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. జన్మభూమి గ్రామసభలకు అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో మాథ్యూబాబు కోరారు. మండల పరిధిలోని 27 పంచాయతీల పరిధిలో గ్రామసభల నిర్వహణకు మూడు టీములు ఏర్పాటు చేశామని ఎంపీడీవో తెలిపారు. మొదటి టీమ్‌కు ఎంపీడీవో, 2వ టీమ్‌కు తహశీల్దార్ నాసరయ్య, 3వ బృందానికి మండల వ్యవసాయాధికారిణి సరళ సారథ్యం వహిస్తారని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పింఛన్లకు చిన్న నోట్లు పంపిణీ

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో వృద్ధులకు జనవరి ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఎంపీడీవో ఖాతాల్లో నగదు జమ చేశారు. ఆదివారం సెలవు కావటంతో శనివారమే నగదును అధికారులు డ్రా చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక్కడే అసలు సమస్య మొదలైంది. రొంపిచర్ల మండలంలో సుమారు 6వేల మంది వివిధ పింఛన్ దారులు ఉన్నారు. వారికి నగదు చెల్లించటానికి రూ.60లక్షల మేర నగదు అవసరం. అయితే బ్యాంకు వాళ్లు ఆ మొత్తంలో ఇరవై, పది నోట్ల కట్టలు ఇవ్వటంతో అధికారులు, సిబ్బంది గోతాలతో నగదు తీసుకువెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బ్యాంకు నుంచి తెచ్చిన నోట్ల కట్టలను మండల కార్యాలయంలో ఉంచి ఆయా గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.



ఇరవై, పది రూపాయల నోట్ల కట్టలు

'చంద్రన్న విద్యాజ్యోతి' సద్వినియోగం చేసుకోవాలి

రేపల్లె, న్యూస్‌టుడే : చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంకులు సాధించాలని జడ్పీటీసీ సభ్యుడు కాగితాల సుబ్బారావు పేర్కొన్నారు. నల్లూరుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న జ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి రాగిపాటి గోవిందమ్మ, విద్యా కమిటీ ఛైర్మన్ మండవ మాధవి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె సుబ్రహ్మణేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపల్లె

ప్రజాసేవలో ఉన్నవారికి గుర్తింపు

రేపల్లె, న్యూస్‌టుడే : ప్రజాసేవలో ఉన్న వారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ స్థాపించి వందేళ్లవుతున్న సందర్భంగా డాక్టర్ సీతారామయ్య కల్యాణ మండపంలో వంద మంది పేదలకు చీరలు, బిందెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవే పరమావధిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్లబ్ అధ్యక్షుడు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అభినందనీయుడన్నారు. ఈ సందర్భంగా పరుచూరి శ్రీరామకృష్ణయ్య ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, ప్రవాసాంధ్రుడు పరుచూరి శ్రీనాథ్, ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యుడు ఏవీ సుబ్బారావు, విశ్రాంత ఎస్ఈ మలిపెద్ది రాజేశ్వరరావు, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ కొర్రపాటి రామ్మోహనరావును ఘనంగా సన్మానించారు. రేపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు, పురపాలిక మాజీ ఛైర్మన్ మునగాల వెంకటసుబ్బారావు, క్లబ్ సభ్యులు కాటూరి శివనాగబాబు, పొన్నూరు గౌరీరామకుమారి, మద్ది పద్మజ, ఎ. రామారావు, కె. వాసు, నరసింహారావు పాల్గొన్నారు.



పరుచూరి శ్రీనాథ్‌ను సత్కరించిన నిర్వాహకులు

ఆటే ప్రాణం.. కొలువే లక్ష్యం!

కష్టాలు నిన్ను సాధించేందుకు రాలేదు.. నీ శక్తి సామర్థ్యాలు వెలికితీసి నిన్ను నువ్వు నిరూపించుకునేందుకే వచ్చాయనే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు వీరిని చూస్తే నిజమనిపిస్తాయి. వారంతా పల్లెల్లో పుట్టి మట్టి వాసనల మధ్య ఎదుగుతున్న మధ్యతరగతి, పేద వ్యవసాయ కుటుంబాలకు చెందినవారే. కానీ, క్రీడా పటిమలో మాత్రం తాము పేదలు కాదని.. ప్రతిభలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. కబడ్డీపై మక్కువ పెంచుకొని ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో మెలకువలు నేర్చుకొన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణిస్తూ తమ పాఠశాలలకు గుర్తింపు తెస్తున్నారు. ప్రభుత్వ కొలువు సాధనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వారెవరో కాదు.. ఉల్లిపాలెం, ధూళిపూడి ఉన్నత పాఠశాలల విద్యార్థినులు. మరి వారి విజయ పరంపర తెలుసుకుందామా..!

- న్యూస్‌టుడే, నగరం



కబడ్డీలో గ్రామీణ బాలికల ప్రతిభ

జాతీయ స్థాయిలో గుర్తింపు

పేదరికాన్ని గెలవాలని..

ధూళిపూడి తడవర్తి బాపయ్య ఉన్నత పాఠశాలలో సాధారణ విద్యార్థినిగా ఉన్న **బందెల దివ్య** నిరంతర శ్రమ, కృషి, పట్టుదల, కార్యదీక్షతో జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారిణిగా ఎదిగింది. పదో తరగతి చదువుతున్న ఈమె తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఇద్దరు అక్కలు ఉన్నారు. ముగుర్ని చదివించేందుకు అమ్మానాన్నలు పడుతున్న కష్టాలు చూసి మంచి స్థాయికి చేరుకోవాలని దివ్య లక్ష్యంగా పెట్టుకొంది. జీవితంలో గెలవాలంటే ముందు పేదరికాన్ని ఓడించాలనే దృఢ నిశ్చయంతో తనకు ఇష్టమైన కబడ్డీలో రాణిస్తోంది. ఎస్సై కావాలనే తన ఆశయం నిజం చేసుకోవాలనుకుంటోంది. వ్యాయామోపాధ్యాయుడు కృష్ణమూర్తి తర్ఫీదులో విజయనగరం, ప్రకాశంలో జరిగిన మూడు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. ఇటీవల నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి జట్టు ప్రథమ స్థానం సాధించడంలో తనవంతు పాత్ర పోషించింది. బెస్ట్ డిఫెండర్‌గా రాష్ట్రస్థాయిలో అవార్డుతో పాటు మధ్యప్రదేశ్‌లో జరిపిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది.



రక్షణ శాఖలో ఉద్యోగం సాధించాలని..

వ్యవసాయ కుటుంబంలో జన్మించిన **అద్దేపల్లి రాజకుమారి** ఉల్లిపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. తనను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న కష్టం ప్రత్యక్షంగా చూస్తోంది. తాను బాగా చదువుకుని తనకు ఇష్టమైన పోలీసు శాఖలో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకొంది. అందుకు క్రీడల్లో ప్రావీణ్యం సాధించడమే మార్గమని గ్రహించింది. 6వ తరగతి నుంచి కబడ్డీపై ఆసక్తి పెంచుకొని సాధన ప్రారంభించింది. మండల, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంది. తన ఆటతీరుతో రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీలోని వ్యాయామోపాధ్యాయులను సైతం ఆశ్చర్యచకితులను చేసింది. ఈ క్రమంలో పీఈటీ గౌస్‌బేగ్ శిక్షణలో 2016లో కంభంపాడులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపింది. ఈ ఏడాది విజయనగరం, నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ఆటతీరు కనబరచింది. ఓ వైపు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతూనే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై రక్షణ శాఖలో ఉద్యోగం సాధించేందుకు కఠోర సాధన చేస్తోంది.



జట్టు విజయంలో కీలకపాత్ర



క్రీడా పోటీల్లో విజయం సాధించేందుకు నిరంతర సాధనే ఆయుధంగా ముందుకు సాగుతోంది.. ఉల్లిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కైతేపల్లి వెంకటేశ్వరమ్మ. ఈమె 9వ తరగతి చదువుతోంది. వ్యవసాయ కుటుంబ నేపథ్యం. వెంకటేశ్వరమ్మకు చిన్నతనం నుంచి కబడ్డీ అంటే చాలా ఇష్టం. ఆ ఇష్టమే కబడ్డీ నేర్చుకునేందుకు ప్రోత్సహించింది. పాఠశాలలో బాలురు కబడ్డీ ఆడుతున్నప్పుడు వారు ఆడే విధానం గమనిస్తూ ఉండేది. తోటి బాలికలతో సరదాగా కబడ్డీ ఆడుతున్నపుడు తనలోని క్రీడా ప్రతిభను అప్పటి వ్యాయామ ఉపాధ్యాయుడు గమనించారు. కబడ్డీపై దృష్టి పెట్టాలని సూచించి, శిక్షణ ఇచ్చారు. దీంతో 2016 కంభంపాడులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడమే కాక ప్రథమ స్థానం సాధించిన జిల్లా జట్టు విజయంలో కీలక భూమిక పోషించింది. 2017 కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చూపి, మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్- 14 విభాగంలో పాల్గొంది. ప్రభుత్వ వైద్యురాలిగా ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమంటోంది.

క్రీడాకారులను తీర్చిదిద్దుతా



ఆశయం ఉన్నతంగా ఉంటే ఆచరణ సర్వోత్తమంగా ఉంటుందని నిరూపిస్తోంది.. ఉల్లిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని **చిట్టిబొమ్మల దుర్గాభవాని.** 9వ తరగతి చదువుతున్న భవాని వ్యవసాయ కుటుంబంలో జన్మించింది. చదువు పూర్తయ్యాక వ్యాయామోపాధ్యాయిని ఉద్యోగం సాధించి విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్దేశించుకొంది. నిత్య సాధనతో కబడ్డీ ఆటలో ప్రావీణ్యం సాధించింది. ప్రయత్నం చేసి ఓడినా.. ప్రయత్నంలో ఓడిపోకూడదనే సిద్ధాంతాన్ని ఆదర్శంగా తీసుకొంది. ఎన్నోసార్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాకున్నా తన ప్రయత్నం మాత్రం ఆపలేదు. ఎట్టకేలకు ఈ ఏడాది చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ప్రతిభ చూపింది. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఉద్యోగ సాధనకు బాటలు వేసుకుంటానని చెబుతోంది.

అమ్మానాన్నలకు మంచి పేరు తేవాలని..

ధూళిపూడి తడవర్తి బాపయ్య ఉన్నత పాఠశాలలో **స్రవంతి** 10తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. వారికి ముగ్గురు ఆడపిల్లలు. స్రవంతికి చిన్నతనం నుంచే కబడ్డీ అంటే చాలా ఇష్టం. ఆ ఇష్టానికి తండ్రి సుధాకర్ ప్రోద్బలం, వ్యాయామోపాధ్యాయుడు కృష్ణమూర్తి ప్రోత్సాహం తోడైంది. దీంతో ఆమె 6వ తరగతి నుంచి కబడ్డీ సాధన ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పాఠశాల పరిధిలో జరిగే జోనల్ పోటీల్లో పాఠశాలకు ఎన్నో విజయాలు అందించింది. ఇటీవల కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై క్రీడాస్ఫూర్తి కనబరచింది. ముగ్గురు ఆడపిల్లలున్నా వ్యవసాయం చేసి తామందర్నీ చదివిస్తున్న తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పోలీసు శాఖలో ఉద్యోగం సాధిస్తానంటోంది.



అన్ని దానాల్లో అన్నదానం ఉత్తమం

నగరం: అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని జడ్పీటీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ అన్నారు. శనివారం నగరం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ గణేష్, శివరామకృష్ణను సన్మానించారు. అలయ కమిటీ ఛైర్మన్ టి. సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు వి. శ్రీమన్నారాయణ, కోశాధికారి సీతాపతి, కమిటీ సభ్యులు కుటుంబరావు, మట్టా శ్రీను, వీరబాబు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి'



నూతన కార్యవర్గ సభ్యులు

నిజాంపట్నం, న్యూస్‌టుడే : సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమాలు చేయక తప్పదని దళిత సైన్యం మండలాధ్యక్షుడు దాసరి బిక్షాలు అన్నారు. శనివారం నిజాంపట్నంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల మండల నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. దళిత సైన్యం మండల అధ్యక్షునిగా దాసరి బిక్షాలు, కన్వీనర్‌గా యు. రమణ, ఉపాధ్యక్షునిగా డి. కిరణ్, సంయుక్త కార్యదర్శులుగా టి. రమేష్, జి. సత్యం, ఎస్. ఉమ, ఎం. రాంబాబు, కార్యనిర్వాహక సభ్యులుగా బాలకృష్ణ, ఏసోబు, బీసీ సంఘ కార్యదర్శులుగా ఎన్. పరమేష్, రాంబాబు, మైనార్టీ కార్యదర్శులుగా ఎస్‌కే షబీర్, మహ్మద్, ఇర్ఫాఖాన్‌ను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

ప్రగతి పథంలో పయనించాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో మండల విద్యారంగం ప్రగతి పథంలో పయనించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘ మాజీ సభ్యుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి ఆకాంక్షించారు. సంఘ మండల శాఖ శనివారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన పాల్గొని డైరీ ఆవిష్కరించారు. తహశీల్దార్ ఎ. శేషకుమార్, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎం. డి. ఆసీఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి కామినేని నాగశ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు కె. అనిల్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ మొఖమాటం రామారావు, జిల్లా కార్యదర్శి ఈమని సాంబశివరావు, ఆర్థిక కార్యదర్శి షేక్ కరీముల్లా, కె. రోశయ్య, కె. జగన్మోహనరావు, ఎం. డి. షాజాద్, కె. కిరణ్, ఎన్. దుర్గారావు, రహంతుల్లా, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె



రేపల్లె పెద మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలు కిలో రూపాయల్లో ...టమాటా 10, వంకాయ 30, దొండ 20, బెండ 30, బీర 30, బంగాళాదుంప 25, దోస 20, చిక్కుడు 40, గోరుచిక్కుడు 20, కాకర 30, క్యాబేజీ 20, క్యారెట్ 50, పచ్చిమిర్చి 30, మునగకాయ (కిలో) 60, చామదుంప 30, అరటికాయలు (మూడు) 10, సొర 5, 10.

పండ్లు : చక్కెరకేళీ గెల 100-300, కర్పూర 150-350, అమృతపాణి 100-250, సపోట(వంద కాయలు) 100-300, మొక్కజొన్న (వంద) 200-500.

ఉపాధ్యాయునికి ఘన సత్కారం



శ్రీనివాసులు దంపతులను సత్కరించిన ఉపాధ్యాయులు

కావూరు(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడిని సహోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. వినయాశ్రమం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు నలమోతు శ్రీనివాసులు ఆదివారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పాఠశాలలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. తాడికొండ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జెమ్స్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశాన్ని నడిపించగలిగిన యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దగలిగే గొప్ప అవకాశం ఒక్క ఉపాధ్యాయునికే సొంతమన్నారు. అందుకే సమాజంలో గురువుకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాసులు, విద్యావతి దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమానికి స్థానిక ప్రిన్సిపల్ ఈకే శర్మ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత.. అందరి బాధ్యత

రేపల్లె, న్యూస్‌టుడే : సొంత గృహాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటం తమ బాధ్యతగా ప్రజలు భావించాలని పురపాలిక ప్రథమ పౌరుడు తాడివాక శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ బొమ్మ కూడలిలో ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టి ప్రోత్సహిస్తోందన్నారు. పట్టణ పారిశుద్ధ్యంలో తడి-పొడి చెత్త సేకరణపై అవగాహన, బహిరంగ మల విసర్జన వల్ల జరిగే అనర్థాలు ప్రజలందరికీ తెలిసి ఉండాలని సూచించారు. స్వచ్ఛత నిర్వహణలో మంచి ర్యాంకు సంపాదించి రాష్ట్రంలో ఉత్తమ పురపాలికగా గుర్తింపు పొందితే పట్టణాభివృద్ధికి తగిన నిధులు వస్తాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ ముమ్మనేని వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ మంచి కార్యక్రమమని పాలకులు, ప్రభుత్వోద్యోగులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పురపాలిక కార్యాలయం దగ్గర్నుంచి రింగురోడ్డు మీదుగా నెహ్రూ బొమ్మ దగ్గరికి ప్రదర్శనగా వచ్చి అక్కడ మానవహారం నిర్మించారు. అనంతరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ తహశీల్దార్ ఎస్వీ రమణకుమారి కేకు కోసి పంచి పెట్టారు. పురపాలిక కమిషనర్ ఏఎస్ఎన్వీ మారుతీదివాకర్, రోటరీక్లబ్ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్, పాతపట్టణం పురపాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.సంధ్యారాణి, ఉపాధ్యాయులు కె.రాధాకృష్ణమూర్తి, జి.నాంచారయ్య, పుల్లారావు, సత్యనారాయణ, పురపాలిక అధికారులు ఏడుకొండలు, నాగేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిదులు, పారిశుధ్యం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కేకు కోస్తున్న తహశీల్దార్ ఎస్వీ రమణకుమారి



కూడలిలో మానవహారంగా విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది

విపత్తుల వేళ అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న శివశంకర్

నిజాంపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, కేడ్మి సహకారంతో రక్షణ సంస్థ ఆధ్వర్యంలో 'విపత్తుల సమయాల్లో మహిళా సంఘాల పాత్ర' అనే అంశంపై శనివారం పడమటిపాలెం తుపాను రక్షిత భవనంలో పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శివశంకర్ మాట్లాడుతూ తీరగ్రామాల్లోని ప్రజలను తుపానుల సమయాల్లో అప్రమత్తం చేయడంతో పాటు మహిళలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఏపీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వయంసహాయక సంఘాల మహిళలు తీరగ్రామాల ప్రజలకు విపత్తులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పద్మ, సామాజిక మొబలైజర్ శ్రీదేవి, రిసోర్సు పర్సన్ ప్రేమసుధాకర్, అనిల్, సీసీలు సతీష్, శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధురాలికి దుప్పటి అందజేస్తున్న పీటా రాంబాబు, చిత్రంలో మున్నా, బెన్‌హర్ తదితరులు

గుళ్లపల్లి(చెరుకుపల్లి గ్రామీణ): గుళ్లపల్లికి చెందిన ఇమ్మానియేల్ మిషన్ చర్చి ఆధ్వర్యంలో వృద్ధులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చర్చి వ్యవస్థాపకుడు కొమరాబత్తుని పాల్ జ్ఞాపకార్థం కుమారుడు ఫాదర్ బెన్‌హర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వెల్లటూరు ఛానల్ నీటి సంఘ అధ్యక్షుడు పీటా రాంబాబు, తెదేపా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ మున్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మానవుని సేవ ద్వారా దేవుని కృప పొందగలమన్నారు. నిర్వాహకులను అభినందించారు. ఫాదర్ గాబ్రియేల్ ప్రార్థన చేసి దేవుని వాక్యం వినిపించారు. సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాన్ కిడ్స్, పొన్ని, ప్రేమ్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

జన్మభూమి షెడ్యూలు విడుదల

చెరుకుపల్లి: జన్మభూమి కార్యక్రమాల షెడ్యూలును శనివారం ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని విడుదల చేశారు. జనవరి 2న కుంచలవారిపాలెం, నడింపల్లి, 3న కావూరు, గూడవల్లి, 4న తుమ్మలపాలెం, 5న ఆరుంబాక, కనగాల, 6న రాంభొట్లపాలెం, ఆళ్లవారిపాలెం, 7న బలుసులపాలెం, 8న గుళ్లపల్లి, పొన్నపల్లి, 9న ఆరేపల్లి, తూర్పుపాలెం, 10న రాజవోలు, 11న చెరుకుపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన వివరించారు. ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

కార్యక్రమ నిర్వహణపై అధికారుల సమీక్ష...

చెరుకుపల్లి: జనవరి 2 నుంచి నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్రమంలో అనుసరించాల్సిన విధానాలపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, తెదేపా మండల నాయకుడు మొఖమాటం రాధాకృష్ణమూర్తి పాల్గొని అధికారులకు సూచనలందించారు. శాఖాపరంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా అధికారులను కోరారు. పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించొద్దు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ఆదివారం రాత్రి పట్టణంలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా తాగి వాహనాలు నడిపేవారిని పట్టుకునేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మద్యం తాగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటారు వాహనాలపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. ఆకతాయిల కదలికలు కనిపెటేందుకు పోలీసులు మఫ్టీలో తిరుగుతున్నారని.. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని యువతకు ఆయన సూచించారు.

పోటీలు సృజనాత్మకతను వెలికితీస్తాయి



విజేతలతో నిర్వాహకులు తదితరులు

నగరం, న్యూస్‌టుడే : పోటీలు విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీస్తాయని రేపల్లె మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు అన్నారు. 33 ఏళ్లుగా తన తండ్రి వేజళ్ల సుబ్బయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీలు, ఎస్వీఆర్ఎం కళాశాల పూర్వవిద్యార్థుల సహాయ నిధితో 23 ఏళ్లుగా నిర్వహిస్తున్న క్విజ్ పోటీలు శనివారం నగరం ఎస్వీఆర్ఎం కళాశాలలో నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్- ఖాజీపాలెం విద్యార్థులు జితేంద్ర శివకుమార్, సయ్యద్ ప్రథమ, ఎన్ఆర్‌కే అండ్ కేఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాల- తెనాలి విద్యార్థులు అమర్, ప్రవీణ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. వక్తృత్వ పోటీల్లో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాల - విజయవాడ విద్యార్థి రాఘవ రమేష్, ప్రథమ స్థానం, ఎన్ఆర్కే అండ్ కేఎస్ఆర్జీ డిగ్రీ కళాశాల- తెనాలి విద్యార్థి పృథ్వీరాజ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో నిర్వాహకులు వాసుదేవరావు, రంగారావు, కన్వీనర్ డాక్టర్ కె.పుష్పంమ్మ, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖాతాదారుల సమావేశం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : బ్యాంకు ఆఫ్ ఇండియా, చెరుకుపల్లి శాఖ ఖాతాదారుల సమావేశం ఆదివారం బ్యాంకు ఆవరణలో నిర్వహించనున్నట్లు శాఖ మేనేజర్ సీహెచ్ యుగంధర్ తెలిపారు. ఖాతాదారులు హాజరై సలహాలు అందించడంతోపాటు సమస్యలేవైనా ఉంటే తెలియజేయాలని ఆయన సూచించారు.

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

నిజాంపట్నం, న్యూస్‌టుడే : యూటీఎఫ్ కాలమానిని శనివారం సాయంత్రం మండల విద్యావనరుల కేంద్రంలో తహశీల్దారు అబ్దుల్ వాహెద్, ఎంపీడీవో పృథ్వీరాజు సంయుక్తంగా ఆవిష్కరించారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం సాధనకు ఉపాధ్యాయులు సమష్టి కృషి చేయాలని సూచించారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కె.వెంకయ్య, ప్రధాన కార్యదర్శి డి.హరిబాబు, ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లు సీహెచ్ బాపయ్య, గణేష్, కార్యదర్శులు రాజేష్, మాలిక, గౌరవసలహాదారు సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి

నిజాంపట్నం, న్యూస్‌టుడే : అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి రాజకీయాలకు అతీతంగా మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని మండలాధ్యక్షురాలు నర్రా నాగమణి సూచించారు. నిజాంపట్నం మండల సర్వసభ్య సాధారణ సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు మిరియాల ఏసు మాట్లాడుతూ తమ పరిధిలో మూడో విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నా నేటికి పట్టించుకోలేదన్నారు. పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి సమస్యను ప్రతి సమావేశంలో ప్రస్తావిస్తున్నా ఎందుకు పరిష్కరించలేదని ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు నర్రా సుబ్బయ్య ప్రశ్నించారు. రోజుల వ్యవధిలో సమస్య పరిష్కరిస్తానని ఏఈ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు తమకు తెలియకుండానే మంజూరు చేశారని.. అర్హుల జాబితా చూపలేదని మరో ఎంపీటీసీ సభ్యుడు నాజర్‌ఖాన్ ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలు ఆమోదించిన వారికే గృహాలు మంజూరయ్యాయని ఏఈ సత్యనారాయణ తెలిపారు. ఎజెండాలోని అంశాలను చర్చించకుండా మొక్కుబడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారని పల్లపట్ల ఎంపీటీసీ సభ్యుడు అంగిరేకుల కృష్ణమూర్తి అసహనం వ్యక్తం చేశారు. పలు శాఖల అధికారులు తమ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి వివరించారు. సమావేశానికి కొందరు హాజరుకాకపోవడం గమనార్హం. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పృథ్వీరాజు, డీటీ విశ్వేశ్వరరావు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

సినిమాలు

సురేష్- 2కంట్రీస్
అరుణ- ఒక్కక్షణం
కీర్తి- హలో
వెంకటేశ్వర- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	ఫోన్లు	డెలివరీ రన్నింగ్
హెచ్‌పీ	272191, 275191	26-12-2017
భారత్	273500, 273600	26-12-2017

వినుకొండ

క్షయ వ్యాధి చికిత్స తేలిక

శావల్యాపురం, న్యూస్‌టుడే: క్షయవ్యాధి ప్రాణాంతకమని, చికిత్స మాత్రం చాలా తేలికని వినుకొండ నియోజకవర్గ టీబీ యూనిట్ వైద్యాధికారి ఇబ్రహీం తెలిపారు. శనివారం శావల్యాపురం ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం క్షయ వ్యాధికి విలువైన మందులు గ్రామస్థాయిలోని అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు డాట్స్ చికిత్స విధానం ద్వారా అందిస్తున్నారని తెలిపారు. ఆరు నెలలు మందులు వాడిన వారికి వ్యాధి పూర్తిగా నయమవుతుందని, రెండు వారాలు మించి ఉన్న దగ్గు, జ్వరం, బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సూపర్‌వైజరు చలపతిరావు, శ్రీనివాసరావు, సుజాత, రాజకుమారి , స్టాఫ్‌నర్సు ప్రసన్న పాల్గొన్నారు.

జన్మభూమి- మాఊరు విజయవంతం చేయాలి

ప్రత్యేక అధికారి విజయ్‌చందర్



మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయ్‌చందర్

వినుకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి,మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌చందర్ కోరారు. పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో శనివారం మధ్యాహ్నం మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్ సిబ్బందితో సమావేశమయ్యారు. సభలు జనవరి 2నుంచి11 వరకు పది రోజుల పాటు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం వార్డు సభలో ప్రజల విజ్ఞప్తులు, పథకాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసి మధ్యాహ్నం 3నుంచి 3.15 గంటల వరకు ముఖ్యమంత్రి సందేశం ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలకు వినిపించాలని సూచించారు. సాయంత్రం అన్ని వార్డులలో ప్రభుత్వం ప్రకటించిన అంశాలపై చర్చలు, గోష్టులు ఆటలు, దేశభక్తిగీతాల పోటీలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 7వ తేదీన 5కేరన్ నిర్వహించాలన్నారు. చివరి రోజు 11న మెగా రుణ మంజూరు మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాల్లో ప్రజలను మమేకం చేయాలని చెప్పారు. ఆ తర్వాత స్వచ్ఛసర్వేక్షణ్‌కు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర కోరారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో సీడీపీఓ అనసూయ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి లక్ష్యాలను సమీక్షించారు. సభలో తహశీల్దార్ బుడే సాహెబ్, ఎంఈఓ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగే జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని అధికారులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ బూసిరెడ్డి కోరారు. మండలంలోని వివిధ శాఖల అధికారులతో జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై శనివారం సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామాలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలనుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు టి.ప్రశాంతి, రాపర్ల జగ్గారావు, కాటం కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనవరి 2నుంచి ...

ఈపూరు మండలంలోని వివిధ గ్రామాల్లో జనవరి 2వ తేదీనుంచి 11వరకు జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో బూసిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన షెడ్యూల్‌ను ప్రకటించారు. 2వ తేదీన బోడెపూడివారిపాలెం, కొండ్రముట్ల, 3న అగ్నిగుండాల, ఊడిజర్ల, 4న ఈపూరు, అంగలూరు, 5న భద్రుపాలెం, బొమ్మరాజుపల్లి, 6న కొచ్చెర్ల, ఉప్పరపాలెం, 8న గోపువారిపాలెం, చిట్టాపురం, 9న ఇనుమెళ్ల, ముప్పాళ్ల, 10న వనికుంట, 11న కొండాయపాలెం, బొగ్గరం గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఒక బృందం తహశీల్దారు ఆధ్వర్యంలో ఇంకొక బృందం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీడీఓ తెలిపారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ముగిసిన భజన పోటీలు



బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

శావల్యాపురం,న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి, దేవాలయం 60వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని కారుమంచి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన భజన పోటీలు ముగిశాయి. పోటీల్లో బొల్లాపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి భజన బృందం ప్రథమ స్థానంతోపాటు -75 మార్కులు, వేల్పూరు శ్రీ వీరాంజనేయ భజన సమాజం-73 మార్కులు, కారుమంచి శ్రీ కోదండ రామా భజన సమాజం-72, చిరుపోతుపాలెం శ్రీ కోదండరామా సమాజం-71 మార్కులు సాధించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం హనుమాన్‌చాలీషా పారాయణులు కబీర్‌దాసు, గ్రామపెద్దలు బాలనారాయణ, కల్లూరి రాఘవయ్య, కిలారు హనుమంతరావు, దేవాలయ అర్చకులు కృష్ణామాచార్యులు, రంగాచార్యులను సభ్యులు సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. సభ్యులు బొల్లాపేరయ్య, ఊట్ల నరసింహారావు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కోట హరిబాబు, రాజు, డీలరు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మంచినీటి పథకానికి రూ.102కోట్లు మంజూరు



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణ తాగునీటి పథకానికి రూ.102 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చెప్పారు. పట్టణంలోని హనుమాన్‌నగర్, ఓబయ్యకాలనీలలో శనివారం సాయంత్రం శివశక్తిలీలాఅంజన్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కళ్ల జోళ్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. తాగునీటి పథకానికి వచ్చే మూడునెలల్లో పునాదిరాయి వేస్తామని చెప్పారు. శివశక్తిలీలా అంజన్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా వినియోగించుకోవాలని సూచించారు. పట్టణంలోని 23,24,25 వార్డులకు చెందిన 850 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నేతలు సౌదాగర్‌జాని, దాసయ్య, షమ్మీం, ఆదిలక్ష్మి, షబనా మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పెండెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని రైతులకు చేరనీయడం లేదు

శావల్యాపురం,న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వం రుణమాఫీ అందచేస్తుంటే బ్యాంకు అధికారులు తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని మతుకుమల్లి సర్పంచి ముంద్రు హనుమంతరావు ఆరోపించారు. శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్యామావేశంలో 'ఈనాడు'లో ప్రచురితమైన 'తెలియకుండానే ఖాతలో సొమ్ము జమ' అనే కథనాన్ని ఆయన ప్రస్తావించారు. రైతులు ఆశతో ఎదురు చూస్తున్న రుణమాఫీ సొమ్మును బ్యాంకు అధికారులు రైతులకు తెలియకుండా ఎలా జమచేసుకుంటారని, ప్రస్తుతం కొంతమంది రైతుల పొలాలు ఖాళీగానే ఉన్నాయి, అలాంటి వారి సొమ్మును పంటల బీమా కింద ఎలా మినహాయించుకుంటారని, రైతులు వచ్చి తాము సాగుచేసిన పంటలకు బీమా చేయాలని కోరినప్పుడు మాత్రమే ప్రీమియం కట్టించుకోవాలి తప్ప ఇలా చేయడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో జి.చంద్రశేఖర్ ఈసమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి లీడ్ బ్యాంకర్ల సమావేశంలో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సెర్ప్ ఎస్‌పీఎం

శావల్యాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లడానికి సాధికార మిత్రలు పనిచేయాలని సెర్ప్ ఎస్‌పీఎం రామాంజనేయులు అన్నారు. వెలుగు కార్యాలయంలో శనివారం జరిగిన సాధికార మిత్ర శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పథకాలలో లోపాలు జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలాగా ఉండాలన్నారు. త్వరలో ఇందుకు సంబంధించి ట్యాబ్‌లు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రమేష్, సీసీ రమణారెడ్డి, రామారావు సిబ్బంది ఉన్నారు.

సమావేశాలకు అధికారులు హాజరవ్వాలి

శావల్యాపురం,న్యూస్‌టుడే: మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జనవరి 2నుంచి నిర్వహించే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ వై.అనంతమ్మ అన్నారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశాలకు అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కొంతమంది సమావేశాలలో లేకుండా బయట ఉంటే ప్రయోజనం ఏమిటని వైద్యశాల కమిటీ అధ్యక్షుడు గోరంట్ల హనుమంతరావు ప్రశ్నించారు. గత 11 సంవత్సరాల నుంచి అనేక సమస్యలతో ఆగిపోయి, తరువాత నిర్మాణ పనులు పూర్తయిన బొందిలిపాలెం తాగునీటి పథకం వినియోగంలోనికి రాలేదని ఏఈ సూర్యతేజ దృష్టికి తీసుకు రాగా తమ శాఖ పరంగా పనులు పూర్తి చేశామని, పథకం నిర్వహణను పంచాయతీకి అప్పగించామని, ప్రత్యేక వ్యక్తిని నియమించి నీటిని గ్రామంలోని విడుదలచేయాల్సిన పని పంచాయతీ వారిదేన్నారు. పథకం వినియోగిస్తూ ఏమైన సమస్యలు ఉంటే వాటికి నిధులు విడుదల చేయడానికి శాఖ పరంగా కృషి చేస్తామనని ఎ.ఇ. తెలిపారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో వివిధ పథకాల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండగా ఇంకాను 211 ప్రారంభించాల్సి ఉందని ఏఈ బాలాజీ నాయక్ తెలిపారు. వివిధ శాఖలకు చెందిన ప్రగతిని, జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.చంద్రశేఖర్, తహశీల్దారు వి.కోటేశ్వరరావునాయక్, సీడీపీవో అనసూయ, ఉపాధ్యక్షురాలు సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షలతో ఆత్మవిశ్వాసం



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: ప్రతిభ పరీక్షలు రాయటం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెరుగుతాయని ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ విజేతలకు శనివారం పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. సీహెచ్.రవికిరణ్, పాల వెంకిరెడ్డి, సీహెచ్‌వీ.జగదీష్, టి.మాధవి, ఎం.శివప్రసాద్‌లు మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ బహుమతులు పొందారు. పాఠశాల డైరెక్టర్ జీసీహెచ్.నాసరయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండేల శ్రీనివాసరావు, షమీంఖాన్, కౌన్సిలర్ బాలగురవయ్య, టీఎన్‌యూఎస్ జిల్లా కార్యదర్శి బి.వి.నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎల్.వెంకట్రావు, ఎస్.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ పాకెట్ డైరీ ఆవిష్కరణ

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) పాకెట్ డైరీని శనివారం విడుదల చేశారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, తహశీల్దారు షేక్ గౌస్‌బుడేసాహెబ్, ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, సీడీపీవో ఎం.అనసూయ, యూటీఎఫ్ నాయకులు ఇ.వెంకటరెడ్డి, జి.సాంబశివరావు, జి.నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నూజెండ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యాధికారి కళ్యాణ చక్రవర్తి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్పంచులు, కార్యదర్శుల సహకారంతో పారిశుద్ధ్యానికి ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. సీహెచ్‌వో మేరీరత్నం, పీహెచ్ఎన్ ఈశ్వరమ్మ, సూపర్‌వైజర్లు వరప్రసాద్, నైటింగేల్, వరలక్ష్మి సిబ్బంది ఉన్నారు.



మెరుగైన వైద్య సేవలు

ప్రభుత్వాసుపత్రికి పరుగులు తీస్తున్న రోగులు


సీమాంక్ కేంద్రం

న్యూస్‌టుడే, వినుకొండ పట్టణం

ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు మెరుగవుతుండడంతో ఈ సంవత్సరంలో అవుట్ పేషెంట్ విభాగంలో రోగుల సంఖ్య క్రమేణా పెరుగుతూ వచ్చింది. రోజుకు సుమారు 300-350 వరకు రోగులు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం(సీమాంక్)లో వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో నియోజకవర్గం నుంచే కాక, ప్రకాశం జిల్లా కురిచేడు, దొనకొండ, యర్రగొండపాలెం, త్రిపురాంతకం నుంచి మహిళలు వైద్యసేవల కోసం వస్తున్నారు. సీమాంక్ కేంద్రంలో 2017లో జరిగిన సాధారణ, సిజేరియన్ కాన్పులు క్రమేణా పెరుగుతుండటమే ఇందుకు ఉదాహరణ.

గతంలో సీమాంక్ కేంద్రంలో కాన్పులు చేసేందుకు గైనకాలజిస్ట్, అనస్థీషియన్‌గానీ లేరు. గత సంవత్సర కాలంగా గైనకాలజిస్ట్, సుమారు ఆరు నెలలుగా అనస్థీషియన్ అందుబాటులో ఉండటంతో వైద్య సేవలు నిరాటంకంగా అందుతున్నాయి. పీపీ యూనిట్‌కు చెందిన డాక్టర్ టి. సుష్మ సీమాంక్ కేంద్రంలో సేవలు అందిస్తున్నారు. సాధారణ, సిజేరియన్ కాన్పులు చేస్తుండటంతో పట్టణం నుంచే కాకుండా, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి మహిళలు వైద్య పరీక్షల కోసం వస్తున్నారు. సీమాంక్ కేంద్రంలో గర్భిణులను పరీక్షలు చేసేందుకు స్కానర్, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కరూపాయి ఖర్చు లేకుండా సేవలు అందుతుండటంతో క్రమేణా సీమాంక్ కేంద్రానికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం కొంత మేరకు మెరుగుపడింది. పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా ఆరుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించారు.

2017 జరిగిన సాధారణ, సిజేరియన్ కాన్పుల వివరాలు ఇలా ఉన్నాయి.

నెల	సాధారణ కాన్పులు	సిజేరియన్‌లు	మొత్తం
జులై	37	3	40
ఆగష్టు	37	4	41
సెప్టెంబర్	48	10	58
అక్టోబర్	40	8	48
నవంబర్	38	16	54




ప్రభుత్వాసుపత్రి భవనం

అందుబాటులోకి రానున్న ఎన్టీఆర్ వైద్య సేవలు

30 పడకల ప్రభుత్వాసుపత్రిని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు ప్రారంభించారు. ఇప్పటికే కొంతమేరకు విధివిధానాలు పూర్తయ్యాయి. పూర్తిగా వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వస్తే మరిన్ని వసతులు సమకూరతాయి. వైద్యుల సంఖ్య, పడకల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. రోగుల సదుపాయం కోసం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

24 గంటలు సేవలు



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీతోపాటు వైద్యులు కృషి చేస్తున్నారు. 24గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందుల్లో కొరత లేకుండా చూస్తున్నాం. పీడియాట్రిషియన్ ఉంటే పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. ఎన్టీఆర్ వైద్య సేవలు త్వరలో అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే మెడాల్ సంస్థ ద్వారా వివిధ రకాల రక్త పరీక్షలు, ఇతర పరీక్షలు చేస్తున్నారు.

- డాక్టర్ రాజేష్, ఆసుపత్రి ఇన్‌ఛార్జి

ఉచిత వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గోపి

వినుకొండ పట్టణం, న్యూస్‌టుడే: వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఆక్యుప్రెషర్ హెల్త్ చెకప్ నిర్వహించారు. డాక్టర్ గోపి మాట్లాడుతూ బీపీ, షుగర్, బీఎంపీఎస్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదివారం శిబిరం కొనసాగుతుందన్నారు. సంఘ అధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రాజా, వెంకట్రావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రసాయనాల వినియోగంతో భూసార సమస్య


పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు

జంగాలపల్లె(నూజెండ్ల), న్యూస్‌టుడే: రసాయన ఎరువులు ఎక్కువగా వాడటంతో భూసారం దెబ్బతింటుందని ఏడీఏ లక్ష్మి అన్నారు. జంగాలపల్లెలో శనివారం నిర్వహించిన పొలం బడి క్షేత్ర దినోత్సవంలో ఆమె మాట్లాడారు. సేంద్రియ, జీవన ఎరువులు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భూసారం మెరుగవుతుందని వివరించారు. ఆధునిక వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని సూచించారు. భూమిలోని లోపాలకు అనుగుణంగా ఎరువులు వాడినట్లైతే దిగుబడులను బాగా పెంచుకోవచ్చని తెలిపారు. తేలికపాటి నీటి యాజమాన్య పద్ధతులు చేపడ్తే తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీలత, ఏఈవోలు అప్పారావు, ఎలీషా, ఎంపీఈవోలు కోటయ్య, అశోక్, శ్రీనాథ్ రైతులు పాల్గొన్నారు.

మర్కస్ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన నేడు

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: కుమ్మరిబజారులో నూతనంగా నిర్మించనున్న మర్కస్ మసీదుకు ఆదివారం ఉదయం 9గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు మసీదు కమిటీ పెద్దలు పేర్కొన్నారు. ముస్లిం పెద్దలు, సోదరులు పాల్గొనాలన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్

ఉప్పలపాడు(నూజెండ్ల), న్యూస్‌టుడే: పౌరహక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు ఉంటాయని తహశీల్దార్ పద్మాదేవి అన్నారు. ఉప్పలపాడు ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. అంటరానితనం ఉంటే నేరంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. హోటల్స్‌లో రెండు గ్లాసుల విధానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులకు సూచించారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలను అవమాన పరిచినా, దూషించినా అధికారులకు, పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. తప్పుడు కేసులు నమోదు చేసే వారిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. సర్పంచి రొడ్డా నాగిరెడ్డి, ఏఈ పిచ్చయ్య, డీటీ నాసరయ్య, దళిత గిరిజన సేవా సంఘం అధ్యక్షులు తురిమెళ్ల బ్రహ్మయ్య, హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రావు, వీఆర్వో కరిముల్లా, కార్యదర్శి సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సాధికార మిత్ర


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీ

నూజెండ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా సాధికార మిత్ర పనిచేయాలని వినుకొండ ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఎంపిక చేసిన సాధికార మిత్రల శిక్షణా కార్యక్రమం ఆయన మాట్లాడారు. మండలంలో 999 స్వయం సహాయక సంఘాల పరిధిలో 529 మంది సాధికార మిత్రలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. పథకాలు ప్రజలకు సక్రమంగా అదేవిధంగా గ్రామాల్లో పనిచేయాలన్నారు. ప్రతి పేద కుటుంబం నెలకు కనీసం రూ.10 వేల ఆదాయం పొందే విధంగా వారిలో చైతన్యం తీసుకురావాల్సి ఉందన్నారు. సమాజం పట్ల సేవాభావంతో ఉండి 35 కుటుంబాలను దత్తత తీసుకొని ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం సత్యానందం, మండల సమాఖ్య అధ్యక్షురాలు బుజ్జి, కార్యదర్శి గాలెమ్మ, ట్రైనర్ సులోచనారాణి సుకన్య, లలితకుమారి, సీసీలు మల్లేశ్వరరావు, కొండలు, నాగుబ్బారావు, శకర్, రామాంజమ్మ తదితరులున్నారు.

కుటుంబాలకు అందుబాటులో సాధికార మిత్రలు

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: సాధికార మిత్రలు కుటుంబాలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను తెలియజేయాలని తహశీల్దారు షేక్ గౌస్‌బుడే సాహెబ్ అన్నారు. సాధికార మిత్రల శిక్షణ తరగతులను మండల సమాఖ్య కేంద్రంలో శనివారం నిర్వహించారు. ప్రతి 35కుటుంబాలకు ఒక సాధికార మిత్ర ఉంటారని, ప్రభుత్వానికి, ప్రజలకు వీరు అనుసంధానంగా ఉంటారని పేర్కొన్నారు. ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, డీఆర్‌డీఏ వెలుగు ప్రాంతీయ సమన్వయ కర్త హనుమానాయక్, ఏపీఎం పి.రమేష్‌బాబు, సీసీలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎస్.రామాంజనేయులు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలను శనివారం నిర్వహించారు. జెండా ఆవిష్కరించిన అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను ప్రతి విద్యార్థి గుర్తెరగాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎన్.శ్రావణ్ కుమార్, వి.శివాజి, పి.శివయ్య, ఎస్.వీరాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్ర

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా సదస్సును రవీంద్ర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తడి, పొడిచెత్తను వేర్వేరు డబ్బాల్లో వేయాలన్నారు. తడిచెత్తను రీసైక్లింగ్ చేయవచ్చన్నారు. ప్లాస్టిక్ క్యాన్సర్ కారకమని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మానుకోవాలని సూచించారు. విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎం.సుభాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.